


తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక




హైదరాబాద్ సంపుటి:05 సంచిక :237 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 12, వెల. 6రూ/ మంగళవారం- 03 - మార్చి - 2026

## సౌదీలోని అతిపెద్ద రిఫైనరీపై డ్రోన్ దాడి..

### చమురు ఉత్పత్తిపై ఎఫెక్ట్

- అరామ్‌కో రిఫైనరీపై దాడి: సౌదీ అరేబియాలోని అతిపెద్ద చమురు శుద్ధి కేంద్రాలలో ఒకటైన 'రాస్ తనురా'లోని అరామ్‌కో రిఫైనరీపై ఇరాన్ షాహెద్-136 డ్రోన్‌తో దాడి చేసింది.
- మంటలు మరియు మూసివేత: ఈ దాడి కారణంగా రిఫైనరీలో భారీగా మంటలు చెలరేగాయి. దీంతో ఆ కేంద్రాన్ని తాత్కాలికంగా మూసివేశారు. ప్రస్తుతం మంటలు అదుపులోకి వచ్చినట్లు సమాచారం.
- చమురు ధరల పెరుగుదల: ఇప్పటికే యుద్ధ ఉద్రిక్తతల వల్ల అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధర 10 శాతం పెరిగి, బ్యారెల్ 80 డాలర్లకు పైగా చేరుకుంది. తాజా దాడితో ధరలు మరింత పెరిగే అవకాశం ఉంది. మిగతా..2లో



## కువైట్‌లోని అమెరికా ఎంబసీపై ఇరాన్ డ్రోన్ దాడి..!





- ఇరాన్ దాడులు: తమ సుప్రీం లీడర్ ఖమేనీ హత్యకు ప్రతీకారంగా ఇరాన్ భారీ దాడులకు దిగింది.
- అమెరికా ఎంబసీపై దాడి: కువైట్‌లోని అమెరికా ఎంబసీపై ఇరాన్ డ్రోన్ దాడి చేసినట్లు సమాచారం. అక్కడ భారీగా పొగలు అలుముకోవడంతో అంబులెన్స్‌లు, అగ్నిమాపక యంత్రాలు రంగంలోకి దిగాయి.
- పలు నగరాల్లో పేలుళ్లు: దుబాయ్, దోహా, అబుదాబి, మనామా (బహ్రెయిన్) నగరాల్లో సోమవారం ఉదయం పేలుళ్ల శబ్దాలు వినిపించాయి.
- సైప్రస్‌లో ఉద్రిక్తత: సైప్రస్‌లోని బ్రిటన్ నౌకాదళ స్థావరంపై కూడా డ్రోన్ దాడి జరిగింది, అయితే దీనివల్ల స్వల్ప నష్టమే వాటిల్లిందని అక్కడి ప్రభుత్వం తెలిపింది.
- ఇరాక్ స్పందన: ఇరాక్‌లోని ఎయిర్‌పోర్టు సమీపంలోకి వచ్చిన రెండు డ్రోన్లను ఆ దేశ రక్షణ వ్యవస్థలు కూల్చివేశాయి.

## కళాశాల బస్సును ఢీ కొట్టిన బైక్.. ముగ్గురు యువకుల మృతి




ఏలూరు: ఏలూరులోని డీపాల్ కళాశాల వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. ఓ ద్విచక్ర వాహనం వేగంగా వచ్చి.. కళాశాల బస్సును ఢీ కొట్టింది. ఈ ఘటనలో ముగ్గురు యువకులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. మిగతా..2లో

## సమర్థ పాలన కోసం అన్ని శాఖల్లో



**అమరావతి, మార్చి 02 (సదా మీకోసం) :** అన్ని ప్రభుత్వ శాఖల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగించుకోవడం ద్వారా పాలనలో సమర్థత పెంచుకోవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులకు సూచించారు. ఆర్టీజీఎస్, ప్రజల సానుకూల స్పందనపై సోమవారం నిర్వహించిన సమీక్షలో డ్రోన్, సీసీ టీవీ కెమెరాలు, శాటిలైట్ సమాచారాన్ని సమీకృతం చేసే మెకానిజం తీసుకురావాలని ఆదేశించారు. ప్రజలకు ఉత్తమ సేవలు అందించేందుకు అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలని, వరుసగా జరుగుతున్న ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు. బాణసంచా తయారీ కేంద్రాల్లో పేలుళ్ల నివారించేందుకు తమిళనాడులోని శివకాశీలో రక్షణ చర్యలపై అధ్యయనం చేయాలని తెలిపారు.

- ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగం
- ఆర్టీజీఎస్, ప్రజల స్పందనపై ముఖ్యమంత్రి సమీక్ష
- డ్రోన్, సీసీ టీవీ, శాటిలైట్ డేటా సమీకృతం
- పనితీరు మెరుగుకు అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలి
- ప్రమాదాల నివారణకు ముందస్తు జాగ్రత్తలు అవసరం
- శివకాశీలో రక్షణ చర్యలపై అధ్యయనం చేయాలి
- బస్టేషన్లలో తాగునీటి సౌకర్యంపై ప్రత్యేక శ్రద్ధ

పెన్షన్ల పంపిణీలో లోటుపాట్లు ఉండకూడదు

వాట్సప్ మనమిత్ర సేవలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

పేజి 2లో ▶



## మా అబ్బాయి వివాహానికి రండి



హైదరాబాద్‌లో ఈ నెల 5న జరిగే తమ కుమారుడు సూర్య విక్రమాదిత్య వివాహానికి రావాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దంపతులను ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క దంపతులు ఆహ్వానించారు. ఆదివారం జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి వివాహ ఆహ్వాన పత్రికను అందజేశారు. మిగతా..2లో

## గల్ఫ్‌లో చిక్కుకున్న వారిని క్షేమంగా తీసుకొచ్చేందుకు చర్యలు: ఏపీ మంత్రి శ్రీనివాస్



అమరావతి: ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో గల్ఫ్ దేశాల్లో చిక్కుకున్న తెలుగువారిని క్షేమంగా రాష్ట్రానికి తీసుకొచ్చేందుకు చర్యలు చేపట్టామని ఏపీ ఎన్ఆర్ఐ వ్యవహారాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. పేజి 2లో ▶

## హైడ్రా పేరిట పేదల ఇళ్లు కూల్చేస్తున్నారు: బండి సంజయ్

కామారెడ్డి: హిందూ ధర్మ పరిరక్షణ కోసం అందరం కలిసి పోరాడాల్సిన సమయం వచ్చిందని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. ఇటీవల బాన్సువాడలో జరిగిన ఘటన దురదృష్టకరమని చెప్పారు. కామారెడ్డిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.




హైడ్రా పేరుతో పేదల ఇళ్లను ప్రభుత్వం కూల్చేస్తోందని బండి సంజయ్ ఆరోపించారు. పెద్దలతో బేరసారాలు కుదుర్చుకుని వారి జోలికి వెళ్లడం లేదన్నారు. మూసీ ఒడ్డున గాంధీ విగ్రహం పేరిట, ఖమ్మంలోని భూదాన్ భూముల్లో పేదల ఇళ్ల కూల్చివేతలు చేపట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బఫర్ జోన్‌లో ఎన్ని ఇళ్లున్నాయి? ఎన్ని కూల్చారు? అనే దానిపై చర్చకు సిద్ధమా? అని బండి సంజయ్ ప్రశ్నించారు.

## అనంతగిరి హిల్స్‌లో కాంగ్రెస్ పీఏసీ సమావేశం.. పాల్గొన్న రాహుల్‌గాంధీ



వికారాబాద్: వికారాబాద్ జిల్లా అనంతగిరి హిల్స్‌లో కాంగ్రెస్ రాజకీయ వ్యవహారాల కమిటీ (పీఏసీ) సమావేశం ప్రారంభమైంది. ఆ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ, సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, కేసీ వేణుగోపాల్, కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్, తెలంగాణ, ఏపీ పీసీసీ చీఫ్‌లు మహేశ్‌కుమార్ గౌడ్, షర్మిలతో పాటు ముఖ్యనేతలు ఈ సమావేశానికి హాజరయ్యారు.

పేజి 2లో ▶


## ఏపీ ఈఏపీసెట్ దరఖాస్తులకు గడువు పొడిగింపు





అమరావతి: ఇంజినీరింగ్, వ్యవసాయ, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే ఏపీఈఏపీసెట్ దరఖాస్తుల సమర్పణకు గడువు తేదీని పొడిగిస్తున్నట్లు కన్వీనర్ ఎన్.మోహన్‌రావు వెల్లడించారు. ఆలస్య రుసుము లేకుండా ఆన్‌లైన్‌లో మార్చి 17 వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు పేర్కొన్నారు. అపరాధ రుసుము రూ.వెయ్యితో మార్చి 21, రూ.2వేలతో మార్చి 25, రూ.4వేలతో మార్చి 30, రూ.10వేలతో ఏప్రిల్ 3 వరకు అవకాశం కల్పించారు. పేజి 2లో ▶

## సీఎం ఎక్స్ అఫీషియో ప్రత్యేక సీఎస్‌గా విజయానంద్ బాధ్యతల స్వీకరణ

- కొత్త బాధ్యతలు: ఫిబ్రవరి 28న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా రిటైర్ అయిన విజయానంద్‌ను, ప్రభుత్వం సీఎం ఎక్స్ అఫీషియో ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా నియమించింది.
- బాధ్యతల స్వీకరణ: అమరావతి సచివాలయంలోని మొదటి అంతస్తులో ఆయన ఈరోజు (మార్చి 2) బాధ్యతలు చేపట్టారు.




## ఒకే కుటుంబానికి చెందిన నలుగురు అదృశ్యం



రొళ్ల: ఒకే కుటుంబానికి చెందిన నలుగురు అదృశ్యమైన ఘటన శ్రీసత్యసాయి జిల్లాలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రొళ్ల మండలం హెచ్.టి హళ్లి వడ్రహట్టి గ్రామానికి చెందిన వీరేశ్ తాపీ మేస్త్రిగా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. తల్లి సుబ్బమ్మ, భార్య లక్ష్మి, ఇద్దరు పిల్లలు రోహిణి, రచనతో కలిసి నివాసముంటున్నాడు. మద్యానికి బానిసైన వీరేశ్.. భార్యతో తరచూ గొడవ పడుతుండేవాడు. ఈ క్రమంలో ఫిబ్రవరి 27న ఇంట్లో మరోసారి గొడవ జరిగింది. పేజి 2లో ▶

# ఇథనాల్ 20 : ప్రజల జీవితాలతో చెలగాటమాడే పథకం

నెల్లూరు జిల్లా కొడవలూరు మండలంలోని రాచర్లపాడు ఇఫ్కో కిసాన్ సెజ్‌లో రెండు ఇథనాల్ పరిశ్రమలు స్థాపించేందుకు కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ పరిశ్రమ వస్తే సదరు స్థానిక ప్రజలకు క్యాన్సర్, శ్వాసకోశ చర్మవ్యాధులు, చిన్నపిల్లలకు, గర్భిణులకు ప్రమాదకరమైన వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని భయపడుతున్నారు. కిసాన్ సెజ్‌లో ఇథనాల్ పరిశ్రమ స్థాపనకు అనుమతులు లేవని, ఈ పరిశ్రమ వలన నీరు కలుషితం అవుతుందని, పర్యావరణం పూర్తిగా దెబ్బ తింటుందని ఈ ప్రాంత ప్రజలు ఆందోళన చెందుతున్నారు. వీటికి తోడు ఆహార భద్రతకు ముప్పు వాటిల్లుతుంది. నీటి వినియోగం పెరుగుతుంది. ఈ నేపథ్యంలో డిసెంబర్ 30వ తేదీన పొల్యూషన్ కంట్రోల్ బోర్డు నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని తమ వ్యతిరేకతను వ్యక్తం చేశారు. 'మాకు పరిశ్రమలు కావాలి కానీ...కాలుష్యం వెదజల్లే పరిశ్రమలు మాత్రం వద్దు' అంటూ నినాదాలు చేశారు. ప్రజలకు మద్దతుగా నిలబడటానికి వచ్చిన వామపక్ష పార్టీల నాయకులను పోలీసులు నిర్బంధించారు. ఈ పరిశ్రమను వ్యతిరేకిస్తూ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కిసాన్ సెజ్‌లో నిర్మించే రాంఫీ బయో ప్రైవేట్ లిమిటెడ్ 370 కిలోలీటర్లు, గాయత్రీ రివ్యూస్ అండ్ అలైడ్ ఇండిస్టీస్ ప్రైవేట్ లిమిటెడ్ 200 కిలోలీటర్ల ఇథనాల్ ప్రాజెక్టులను ఏర్పాటు చేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. కిసాన్ సెజ్ పేరిట దాదాపు 27 ఏళ్ల క్రితం 2,776 ఎకరాల భూమిని సేకరించారు. ఎరువుల ఫ్యాక్టరీ, వ్యవసాయ పరిశ్రమల పేరుతో రైతుల నుంచి సేకరించి ఆ భూమిలో ఇంతకాలం ఏ పరిశ్రమ పెట్టకుండా చివరికి ప్రాణాలతో చెలగాటమాడే పరిశ్రమలు పెట్టడం పట్ల ఈ ప్రాంత ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. ఈ పరిశ్రమ వలన తమ జీవనానికి, గ్రామాలకు, భూములకు తీవ్ర నష్టం జరుగుతుందని, కాలుష్య కారక పరిశ్రమలు పెట్టవద్దని ప్రజలు గట్టిగా కోరుతున్నారు. ఈ ప్రాజెక్టు వర్గీకరణలోనే ప్రమాదకరమైన అంశాలు ఉన్నా, 'క్యాటగిరి ఏ' బదులు తక్కువ ప్రమాదాలున్న 'క్యాటగిరి బీ'గా చూపటంలోనే పాలకుల కార్పొరేట్ అనుకూల వైఖరి బట్టబయలవుతుంది. అసలు కిసాన్ సెజ్‌లో ప్రమాదకరమైన రసాయనాలను వెదజల్లే పరిశ్రమలకు అనుమతులు లేకపోయినప్పటికీ అనుమతులు ఇవ్వడం పూర్తిగా నిబంధనల ఉల్లంఘన కిందకు వస్తుంది. చట్టబద్ధంగా చెల్లని టరమ్స్ ఆఫ్ రిఫరెన్స్ ఆధారంగా తయారైన లోపభూయిష్టమైన పర్యావరణ ప్రభావ నివేదికలతో (ఇఐఏ) ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించటం ప్రజల హక్కులను హరించటం కిందకు వస్తుంది. వాయు కాలుష్యంపై సరైన అంచనాలు లేవు. ప్రధానంగా నీటిపై ఆధారపడే రెండు పెద్ద పరిశ్రమలను ఒకే ప్రాంతాల్లో నిర్మించటం ద్వారా ఏర్పడే నీటి కొరత గురించి పేర్కొనలేదు. ప్రమాదాల ప్రభావాన్ని, ఏరియా విస్తృతిని తగ్గించి చూపించారు. ఈ పరిశ్రమల వలన స్థానికులకు ఎన్ని ఉద్యోగాలు వస్తాయనే స్పష్టత కూడా లేదు. మొత్తం ప్రక్రియలో ప్రజల భద్రత, నీటి వనరుల, పర్యావరణ పరిరక్షణ కంటే కార్పొరేట్ కంపెనీల ప్రయోజనాలే ముఖ్యంగా కనిపిస్తున్నాయి. ఈ ప్రాంతంలో పరిశ్రమలు పెట్టి అభివృద్ధి చేస్తున్నామనే పేరుతో ప్రజలను మరింత సమస్యల ఊబిలోకి నెట్టటమే అవుతుంది. కృష్ణా జిల్లా బాపులపాడు మండలం ఆరుగొలను గ్రామంలో శ్రీహనుమాన్ బయో ఫ్యూయల్స్ సంస్థ పేరుతో నిర్మిస్తున్న ఇథనాల్ పరిశ్రమకు ఇచ్చిన అనుమతులను రద్దు చేయమని 2024 జులై 12న ఎ.పి కాలుష్య నియంత్రణ మండలికి ఈ ప్రాంత రైతులు తమ అభ్యంతరాలను తెలియజేసినా చెవిటివాడి ముందు శంఖం ఊదినట్లుగానే ఉంది. దీని గురించి గ్రామస్తులకు ఎటువంటి సమాచారం లేకుండా, ప్రజాభిప్రాయ సేకరణ జరపకుండా ఈ ప్లాంట్ నిర్మాణం చేపట్టటం పట్ల ఈ ప్రాంత రైతులు తీవ్ర ఆందోళనతో ఉన్నారు. ముఖ్యంగా ఈ ప్లాంట్ వలన సాగునీటికి తీవ్రమైన కొరత ఏర్పడుతుందని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా ప్రయోజనం లేకుండా ఉంది. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం 2021లో 'ఇథనాల్ 20' అనే కొత్త పథకాన్ని తీసుకువచ్చింది. ఈ విధానం ప్రకారం ఏప్రిల్ 1వ తేదీ నుంచి దేశంలో వాడుతున్న పెట్రోల్‌లో 20 శాతం ఇథనాల్ కలపాలి. ఈ నిర్ణయం రైతుల పాలిట శాపంగా పరిణమించింది. ఈ నిర్ణయాన్ని అదునుగా తీసుకొని బడా కార్పొరేట్ శక్తులు ఇథనాల్ పరిశ్రమలు పెట్టటానికి దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ప్రయత్నాలు ప్రారంభించాయి. ముందు కెసిఆర్ పాలనలో ఉన్న తెలంగాణలో 30 ప్రాంతాలలో అనుమతులు సంపాదించారు. 2024 అక్టోబర్‌లో నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్‌లో ఆ ప్రాంత రైతులు, ప్రజాస్వామ్యవాదులతో ఏర్పాటైన పోరాట కమిటీ నాయకత్వాన రోజుల తరబడి నిరవధిక నిరాహార దీక్షలు చేశారు. అంతేకాక, జాతీయ రహదారిని దిగ్బంధనం చేయడంతో చివరికి జిల్లా కలెక్టర్ వచ్చి ఫ్యాక్టరీ నిర్మాణ పనులను ఆపివేస్తున్నట్లు ప్రకటించాల్సి వచ్చింది. రాజస్థాన్‌లో కూడా ఇదే తరహా ఉద్యమాలు సాగాయి. అలానే నారాయణపేట జిల్లా చిత్తనూరు గ్రామంలో నిర్మించ తలపెట్టిన ఇథనాల్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా సాగిన పోరాటం రాష్ట్రంలో సంచలనం సృష్టించింది. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఈ ఫ్యాక్టరీని రద్దు చేస్తామని, అధికారంలోకి వచ్చిన తర్వాత ఈనాటికీ రద్దు చేయకుండా నాటకాలు ఆడుతున్నది. మన రాష్ట్రంలో చంద్రబాబు కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత ఇథనాల్ పరిశ్రమలు పెట్టటానికి కార్పొరేట్ శక్తులకు గ్రీన్ సిగల్ ఇచ్చింది. ప్రశాంతంగా ఉన్న నెల్లూరు జిల్లా రాచర్లపాడు ప్రాంతం రైతుల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తున్నారు. ఇక్కడ పెడుతున్న రెండు ప్లాంట్లకు అనుమతులు ఇవ్వవద్దని రైతాంగం చేస్తున్న ఆందోళనలను చంద్రబాబు ప్రభుత్వం పెడచెవిన పెడుతున్నది. పెరుగుతున్న ఇంధన వనరుల కొరతను దృష్టిలో పెట్టుకొని కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఒకవైపు... సోలార్ విద్యుత్తును సబ్సిడీలు ఇచ్చి ప్రోత్సహిస్తున్నది. ఇంధన పొదుపులో భాగంగా ఎప్పటి నుంచో ఎలక్ట్రిక్ రైళ్లను నడుపుతూ, ఇప్పుడు అన్ని స్థాయిలలో ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహిస్తున్నది. మరోవైపు పెట్రోలులో కలిపే ఇథనాల్ కోసం 'ఇథనాల్ 20' పేరుతో ప్లాంట్లకు పర్మిట్లు ఇవ్వటమంటే ఏమిటి? బడా కార్పొరేట్ శక్తులకు వరాలు ఇచ్చి రైతుల జీవితాలతో చెలగాటం ఆడటమే కదా! మొత్తంగా ఈ పరిశ్రమలను ప్రోత్సహించడం ద్వారా పర్యావరణ విధ్వంసంతోపాటు నీటి కొరత, ఆహార ధాన్యాల కొరతను సృష్టించడమే అవుతుంది! ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర పాలకులు కళ్ళు తెరిచి ప్రజల జీవితాలతో చెలగాటమాడే ఈ పరిశ్రమలకు స్వస్తి పలికేంత వరకు తెలంగాణ, రాజస్థాన్ రాష్ట్రాలలో సాగిన పోరాటాల స్ఫూర్తితో రైతాంగం సంఘటితంగా ముందడుగు వేయాలి.

# ఏపీ ఈఏపీసెట్ దరఖాస్తులకు గడువు పొడిగింపు

మొదటిపేజీ తరువాయి
దరఖాస్తుల తప్పుల సవరణకు ఏప్రిల్ 4-6 వరకు అవకాశం కల్పించారు.
పరీక్షల నిర్వహణ తేదీల్లో ఎలాంటి మార్పులు ఉండబోవు. ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్షలు మే 12 నుంచి 15 వరకు, 18న నిర్వహిస్తారు. వ్యవసాయ, ఫార్మసీ పరీక్షలు మే 19, 20 తేదీల్లో ఉంటాయి. ప్రాథమిక 'కీ' మే 23న విడుదల చేసి, 25 వరకు అభ్యంతరాలను స్వీకరిస్తారు. ఫలితాలు జూన్ 1న ప్రకటిస్తారు.

# సీఎం ఎక్స్ అఫీషియో ప్రత్యేక సీఎస్‌గా విజయానంద్ బాధ్యతల స్వీకరణ

మొదటిపేజీ తరువాయి
అమరావతి: సీఎం ఎక్స్ అఫీషియో ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా కె.విజయానంద్ బాధ్యతలు స్వీకరించారు. ఫిబ్రవరి 28న సీఎస్‌గా ఆయన పదవీ విరమణ చేయగా ప్రభుత్వం ఆయన్ను ముఖ్యమంత్రి ఎక్స్‌అఫీషియో ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా నియమించింది. ఈ నేపథ్యంలో సచివాలయంలోని మొదటి అంతస్తులో ఆయన పదవీ బాధ్యతలు చేపట్టారు. శ్రీదుర్గా మల్లేశ్వరస్వామి దేవస్థానం, తితిదే వేదపండితుల ప్రత్యేక పూజల అనంతరం ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పలువురు ఉన్నతాధికారులు, సచివాలయ వివిధ విభాగాల అధికారులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు ఆయనకు పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.

# ఒకే కుటుంబానికి చెందిన నలుగురు అదృశ్యం

మొదటిపేజీ తరువాయి
అదేరోజు రాత్రి ఇంటి నుంచి సుబ్బమ్మ, లక్ష్మి, రోహిణి, రచన బయటకు వెళ్లిపోయారు. అప్పటి నుంచి బంధువులు వెతుకుతున్నా వారి ఆచూకీ లభించలేదు. దీంతో మార్చి 1న పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై గౌతమి తెలిపారు. వీరేశ్ పరారీలో ఉన్నట్లు చెప్పారు.

# ఎగువ అహోబిలంలో ఘనంగా రథోత్సవం

ద



ఆళ్లగడ్డ గ్రామీణం: నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ మండలంలోని ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన ఎగువ అహోబిలంలో బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా సోమవారం రథోత్సవం నిర్వహించారు. శ్రీదేవి, భూదేవి సమేతంగా జ్వాలా నరసింహస్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించి రథంపై కొలువు తీర్చారు. అర్చకులు రథం వద్ద సంప్రదాయబద్ధంగా పూజలు చేసి శుభ ముహూర్తంలో రథాన్ని ముందుకు కదిలించారు. ఆలయ తిరువీధులో స్వామి రథంపై విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు. భక్తుల గోవింద నామ స్మరణలతో తిరువీధుల్లో మారుమోగింది. దిగువ అహోబిలంలో ప్రహ్లాద వరద స్వామి కళింగ నర్తనోత్సవ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. పీఠాధిపతి రంగనాథ యతేంద్ర మహాదేశికన్ స్వామివారిని ప్రత్యేకంగా ఆరాధించారు.

# సౌదీ, బహ్రెయిన్ దేశాధినేతలకు ప్రధాని మోదీ ఫోన్



దిల్లీ: పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న వేళ గల్ఫ్ దేశాధినేతలకు ప్రధాని మోదీ ఫోన్ చేశారు. బహ్రెయిన్ రాజు హమద్ బిన్ ఇసా అల్ ఖలీఫా, సౌదీ అరేబియా మహ్మద్ సల్మాన్‌తో ఫోన్‌లో మాట్లాడారు. ఈ సందర్భంగా రెండు దేశాలపై దాడులను ఖండించారు. ఇరు దేశాల్లో భారతీయుల క్షేమ సమాచారం గురించి ఆరా తీశారు. ఇజ్రాయెల్, అమెరికా జరిపిన సంయుక్త దాడిలో ఇరాన్ చీఫ్ ఆయతుల్లా ఖమేనీ మరణించిన సంగతి తెలిసిందే. దీంతో గల్ఫ్ దేశాల్లోని అమెరికా సైనిక స్థావరాలే లక్ష్యంగా ఇరాన్ ప్రతిదాడులకు పాల్పడుతోంది. దీంతో పశ్చిమాసియాలో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. కువైట్‌లోని అమెరికా ఎంబసీపై ఇరాన్ డ్రోన్ దాడికి పాల్పడింది. ఇరాన్ డ్రోన్ దాడులతో బహ్రెయిన్ రాజధాని మనామాతో పాటు దుబాయ్, దోహా, అబుదాబిలోని పలు ప్రాంతాల్లో పేలుళ్ల శబ్దాలు వినిపించాయి. ఇరాక్‌లోని ఎయిర్‌పోర్టు సమీపంలో రెండు డ్రోన్లను ఆ దేశ గగనతల రక్షణ వ్యవస్థలు కూల్చేశాయి.

# అనంతగిరి హిల్స్‌లో కాంగ్రెస్ పీఏసీ సమావేశం.. పాల్గొన్న రాహుల్‌గాంధీ

మొదటిపేజీ తరువాయి
క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి ప్రణాళికబద్ధంగా తీసుకోవాల్సిన చర్యలు, పార్టీ కార్యక్రమాల నిర్వహణ తదితర అంశాలపై నేతలతో రాహుల్ చర్చించారు. గత 9 రోజులుగా ఏపీ, తెలంగాణ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షుల శిక్షణ శిబిరం అక్కడ కొనసాగుతోంది. నేడు జరిగే ముగింపు సమావేశంలో రాహుల్ పాల్గొని డీసీసీ అధ్యక్షులు, నేతలకు దిశానిర్దేశం చేయనున్నారు.

# కువైట్‌లోని అమెరికా ఎంబసీపై ఇరాన్ డ్రోన్ దాడి..!

మొదటిపేజీ తరువాయి
ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికా సంయుక్త దాడులతో పశ్చిమాసియా అల్లకల్లోలంగా మారింది. తమ సుప్రీం లీడర్ ఖమేనీ హత్యకు ప్రతీకారంగా ఇరాన్ దాడులు చేపట్టింది. దీంతో పరిస్థితులు మరింత దిగజారాయి. కువైట్‌లోని అమెరికా ఎంబసీపై ఇరాన్ డ్రోన్ దాడికి పాల్పడినట్లు తెలుస్తోంది. ఈ ప్రాంతంలో పొగ దట్టంగా అలముకుంది. అంబులెన్స్‌లు, అగ్నిమాపక యంత్రాలు అక్కడికి చేరుకున్నట్లు పలు అంతర్జాతీయ కథనాలు వెల్లడించాయి.

**దుబాయ్, దోహాల్లో పేలుళ్లు..**

మరోవైపు, ఇరాన్ డ్రోన్ దాడులతో బహ్రెయిన్ రాజధాని మనామాతో పాటు దుబాయ్, దోహా, అబుదాబిలోని పలు ప్రాంతాల్లో సోమవారం ఉదయం పేలుళ్ల శబ్దాలు వినిపించాయి. ఇరాక్‌లోని ఎయిర్‌పోర్టు సమీపంలో రెండు డ్రోన్లను ఆ దేశ గగనతల రక్షణ వ్యవస్థలు కూల్చేశాయి. సైప్రస్‌లోని బ్రిటన్ నౌకాదళ స్థావరంపై డ్రోన్ దాడి జరిగింది. ఈ దాడిలో స్వల్ప నష్టమే జరిగిందని సైప్రస్ ప్రభుత్వం వెల్లడించింది. ఇక, ఇజ్రాయెల్‌లో సైరన్ల మోత మోగుతోంది. ఇరాన్ నుంచి వచ్చే క్షిపణులను తమ ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్ అడ్డుకుంటోందని ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ వెల్లడించాయి.

**అమెరికాతో చర్చల ప్రసక్తే లేదు: ఇరాన్**

ఈసందర్భంగా యుద్ధం ఆపేందుకు మధ్యవర్తులతో ఇరాన్ సంప్రదింపులు జరుపుతోందంటూ వస్తోన్న వార్తలను ఇరాన్ నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ కార్యదర్శి అలీ లరిజానీ ఖండించారు. యుద్ధం విషయంలో అమెరికా (ఖూూ)తో చర్చలు జరిపే ప్రసక్తే లేదని 'ఎక్స్' వేదికగా స్పష్టంచేశారు. "ఈ దాడులను మేం మొదలుపెట్టలేదు. ట్రంప్ తన తప్పుడు ఆకాంక్షలతో ఈ ప్రాంతాన్ని సంక్షోభంలోకి నెట్టేశారు. ఇజ్రాయెల్ అధికార కాంక్ష కోసం అమెరికా సైనికులను బలి చేస్తున్నారు" అని అలీ లరిజానీ ఆగ్రహం వ్యక్తంచేశారు.

# సౌదీలోని అతిపెద్ద రిఫైనరీపై

మొదటిపేజీ తరువాయి
ఇరాన్ ప్రతీకార దాడులతో పశ్చిమాసియా అట్టుడుకుతోంది. తాజాగా సౌదీ అరేబియాలోని అతిపెద్ద చమురు శుద్ధి కేంద్రాల్లో ఒకటైన అరామ్‌కో రిఫైనరీపై డ్రోన్ దాడి జరిగినట్లు తెలుస్తోంది. రాస్ తనురాలోని ఈ రిఫైనరీపై ఇరాన్ షాహెద్-136 డ్రోన్‌తో దాడి చేసినట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి.దాడి కారణంగా చమురుశుద్ధి కేంద్రం వద్ద భారీగా మంటలు చెలరేగాయి. ఇందుకు సంబంధించిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. ఘటన నేపథ్యంలో రిఫైనరీని తాత్కాలికంగా మూసివేసినట్లు ఆ కథనాలు పేర్కొన్నాయి. అయితే, ప్రస్తుతం మంటలు అదుపులోకి వచ్చాయని సమాచారం. ఈ ఘటనలో ఇప్పటివరకు ఆస్తి, ప్రాణనష్టం వివరాలు తెలియరాలేదు.

ఇప్పటికే యుద్ధం కారణంగా చమురు ధరలు భగ్గుమన్నాయి. చమురు రవాణాకు కీలకమైన హార్ముజ్ జలసంధి లో నౌకల రవాణాను ఇరాన్ అడ్డుకోవడంతో ధరలు 10 శాతం మేర పెరిగాయి. ప్రస్తుతం అంతర్జాతీయ మార్కెట్‌లో బ్యారెల్ ముడి చమురు ధర 80 డాలర్లు దాటింది. ఇప్పుడు తాజా దాడులతో ఈ ధర మరింత పెరిగే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. దీంతో ప్రపంచవ్యాప్తంగా ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.మరోవైపు, పశ్చిమాసియా దేశాలపై ఇరాన్ ప్రతీకార దాడులు కొనసాగుతున్నాయి. ఈ దేశాల్లోని అమెరికా స్థావరాలే లక్ష్యంగా టెహ్రాన్ డ్రోన్ దాడులకు పాల్పడుతోంది. కువైట్‌లోని అమెరికా ఎంబసీపై డ్రోన్ దాడి జరగ్గా.. దుబాయ్, దోహా, అబుదాబి, జెరూసలెంలోనూ ఈ ఉదయం పేలుడు శబ్దాలు వినిపించాయి.

# సమర్థ పాలన కోసం అన్ని శాఖల్లో

మొదటిపేజీ తరువాయి
వేసవి దృష్ట్యా ఆర్టీసీ బస్టేషన్లలో ప్రయాణికులకు తాగునీటి ఇబ్బంది లేకుండా చూడాలని, ప్రయాణం సౌకర్యవంతంగా ఉండాలని పేర్కొన్నారు. పెన్షన్ల పంపిణీలో లోటుపాట్లు లేకుండా స్వర్ణ గ్రామాలు, స్వర్ణ వార్డులపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. అదనపు సమాచారం కోసం తప్ప, ఒకే రకమైన వివరాల కోసం ప్రజలను, సిబ్బందిని సర్వేలతో ఇబ్బంది పెట్టవద్దని ఆదేశించారు. రాష్ట్రంలో వాట్సప్ మనమిత్ర సేవలను 953కి పెంచినట్లు అధికారులు వివరించగా, వీటిపై ప్రజలకు అవగాహన కల్పించాలని ముఖ్యమంత్రి తెలిపారు.

## గల్ఫ్‌లో చిక్కుకున్న వారిని క్షేమంగా తీసుకొచ్చేందుకు చర్యలు: ఏపీ మంత్రి శ్రీనివాస్

మొదటిపేజీ తరువాయి
ఆయా దేశాల్లో ప్రస్తుతం ఉన్న పరిస్థితుల కారణంగా విమానాశ్రయాల్లో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న అంశంపై సీఎం చంద్రబాబు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ నాన్ రెసిడెంట్ తెలుగు సొసైటీ (ఏపీ ఎన్ఆర్‌టీఎస్) కో ఆర్డినేటర్ల ద్వారా తాత్కాలిక వసతి ఏర్పాట్లు చేశామని మంత్రి తెలిపారు. స్థానికంగా ఉన్న ఇండియన్ ఎంబసీ సేవలను, రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన హెల్ప్‌లైన్ నంబర్లను వినియోగించుకోవాలని సూచించారు. గల్ఫ్ దేశాల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారు తమ వివరాలను ఏపీ ఎన్ఆర్‌టీఎస్ 24/7 హెల్‌లైన్ 0863-2340678, వాట్సాప్ ౦91 85000 27678 నంబర్లకు తెలియజేయవచ్చని, ఈమెయిల్: ష్రవశ్రీజూశ్రీఱఅవఘుజూఅతీం.ఔశీఎ ద్వారా సంప్రదించి సహాయం పొందాలని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సూచించారు.

# శబరిమల అంశం: అఫిడవిట్ దాఖలు చేయనున్న ట్రావెన్‌కోర్ బోర్డు



కేరళలోని ప్రసిద్ధ శబరిమల అయ్యప్ప స్వామి ఆలయంలోకి అన్ని వయసుల మహిళలకు ప్రవేశం కల్పిస్తూ గతంలో సుప్రీంకోర్టు(రాబజూతీవఎవ జశీబతీ) తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే. అయితే ఈ తీర్పును తిరిగి సమీక్షించాలని పలు రివ్యూపిటిషన్లు దాఖలయ్యాయి. అయితే ట్రావెన్‌కోర్ దేవస్వమ్ బోర్డ్ (టీడీబీ) మాత్రం మొదటి నుంచీ మహిళల ప్రవేశాన్ని (10 నుంచి 50 ఏళ్ల మధ్య ఉన్న మహిళలు) వ్యతిరేకిస్తూ వస్తోంది. పాత సంప్రదాయాన్నే కొనసాగించాలని కోరుతూ అత్యున్నత న్యాయస్థానంలో అఫిడవిట్ దాఖలు చేస్తామని టీడీబీ(ుణదీ) అధ్యక్షుడు కె.జయకుమార్ వెల్లడించారు.దీనిపై ఆయన విలేకరులతో మాట్లాడారు. "శబరిమల ఆలయ సంప్రదాయాలు, పరిరక్షణ కోసమే ట్రావెన్‌కోర్ బోర్డు ఏర్పాటైంది. మహిళల ప్రవేశం విషయంలో ఉన్న సంప్రదాయాన్ని కొనసాగించాలని బోర్డు సమావేశంలో నిర్ణయించాం. ఇందులో ఎలాంటి భేదాభిప్రాయాలు లేవు. ఆలయ సంరక్షణే టీడీబీ లక్ష్యం. అందుకే అఫిడవిట్‌ను దాఖలు చేయాలని టీడీబీ నిర్ణయించింది" అని కె.జయకుమార్ తెలిపారు. మార్చి 14లోగా అఫిడవిట్ దాఖలు చేస్తామన్నారు. కార్నీ పర్యటన వేళ.. భారత్-కెనడా మధ్య యురేనియం డీల్‌సుప్రీంకోర్టు 2018లో శబరిమలకు అన్ని వయసుల మహిళల ప్రవేశానికి అనుమతినిచ్చింది. అప్పటి నుంచి ఈ తీర్పును సమీక్షించాలని కోరుతూ పలు పిటిషన్లు దాఖలయ్యాయి. ప్రస్తుతం ఇవన్నీ సుప్రీం కోర్టు వద్ద పెండింగ్‌లో ఉన్నాయి. ఈ వ్యవహారానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం సహా ఆయా వ్యాజ్యదారులు మార్చి 14లోగా తమ అభిప్రాయాలు తెలియజేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది.

విజేత



# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**విజేత గజ్వేల్ :** పాఠశాలను వీడిన నాటి నుండి నేటి వరకు వివిధ రంగాల్లో స్థిరపడిన విషయాలను నెమరేసుకున్న పూర్వ విద్యార్థులు. వర్గల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2005-2006 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కలుసుకున్నారు. 20 ఏళ్ల తర్వాత అప్పుడు విద్యా బోధన చేసిన ఉపాధ్యాయులు వారి వద్ద విద్యాబుద్ధులు నేర్చుకున్న విద్యార్థిని విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనంలో కలుసుకున్నారు. ఈ సందర్భంగా చిన్ననాటి తీపి గుర్తులను గుర్తు చేసుకుంటూ ఆనందంగా గడిపారు. అనంతరం ఉపాధ్యాయులతో కలిసి ఫోటోలు దిగారు. ఆట పాటలతో ఆనందంగా గడిపారు. ఈ ఆత్మీయ సమ్మేళనం ప్రతి ఒక్కరి మనసులో చిరస్థాయిగా నిలిచిపోయింది. ఈ కార్యక్రమం దిగ్విజయంగా జరగడానికి కృషిచేసిన స్నేహితులకు పూర్వ విద్యార్థుల బృందం కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీపాదరావు జయంతి వేడుకలు

## మాజీ స్పీకర్ కు నివాళి అర్పించిన: కలెక్టర్ గరిమ అగ్రవాల్



**విజేత, రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా యూత్ అండ్ స్పోర్ట్స్ శాఖ ఆద్వర్యంలో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి వేడుకలు నిర్వహించగా కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీపాదరావు చిత్ర పటానికి కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ అండ్ స్పోర్ట్స్ అధికారి రాందాస్, ఆయా శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.ం


# మిడిల్ ఈస్ట్‌లో తెలుగు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: సీఎం రేవంత్



**విజేత, హైదరాబాద్ ప్రతినిధి :** మిడిల్ ఈస్ట్‌లో తెలుగు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: సీఎం రేవంత్ మిడిల్ ఈస్ట్‌లో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో, అక్కడ నివసిస్తున్న తెలుగు ప్రజలందరూ అత్యంత అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. యుద్ధ పరిస్థితుల దృష్ట్యా భద్రతా మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని, భారత రాయబార కార్యాలయాల సూచనలను ఎప్పటికప్పుడు పాటించాలని కోరారు. అత్యవసర పరిస్థితుల్లో తెలుగు ప్రజలను సురక్షితంగా తరలించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంతో సమన్వయం చేసుకుంటుందని, ఇరాన్, గల్ఫ్ దేశాల్లోని తెలంగాణ వాసుల పరిస్థితిని నిరంతరం పరిశీలిస్తున్నామని తెలిపారు.

# ప్రజావాణి దరఖాస్తులు పెండింగ్ లో ఉంచొద్దు

## శాఖల వారీగా సమీక్షిస్తా: జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా



**విజేత, కరీంనగర్ ప్రతినిధి:** ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ వెను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. దరఖాస్తుల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు వారి స్థాయిలో ప్రతి దరఖాస్తును పరిష్కరించాలని అన్నారు. క్షేత్రస్థాయిలో ప్రతి దరఖాస్తు పై విచారించి సమస్య పరిష్కరించాలని ఆదేశించారు. శాఖల వారీగా దరఖాస్తుల స్వీకరణ, పరిష్కారం, పెండింగ్ వంటి అంశాలను సమీక్షిస్తానని తెలిపారు. దరఖాస్తులను తమ వద్ద పెండింగ్లో ఉంచవద్దని అన్నారు. ప్రజావాణి కార్యక్రమానికి సోమవారం 345 దరఖాస్తులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ కిరణ్, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, ఆర్డీఓ మహేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి కరాటే పోటీలలోం ప్రభుత్వ పాఠశాల మొదటి బహుమతి



**విజేత, ఇబ్రహీంపట్నం :-** నాగన్ పల్లి రామోజీ ఫౌండేషన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి 30 మంది విద్యార్థినులు కాటేదాన్ లో నిర్వహించిన జాతీయ స్థాయి కరాటే పోటీలలో పాల్గొని మొదటి బహుమతి సాధించారు. బాలికల ఆత్మరక్షణ కోసం ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమం కోసం కరాటే మాస్టర్ సూటో బూటో మంకాల అశోక్ చాలా శ్రద్ధగా క్రమం తప్పకుండా వచ్చి శిక్షణ ఇస్తున్నారని ఇబ్రహీంపట్నం మండలం నాగన్ పల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులురాలు నందిత మంకాల అశోక్ ని ప్రశంసిచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులుతో పాటు ఉపాధ్యాయ బృందం, విద్యార్థినులను తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులకు భయపడేది లేదు

## అర్ధరాత్రి బివిహెచ్పిఎస్ నేతలను అరెస్ట్ చేయడం సరికాదు

## భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు పోతురాజు సుధీర్




**విజేత,వికారాబాద్ ప్రతినిధి :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ వికారాబాద్ జిల్లా పర్యటన నేపథ్యంలో, రాష్ట్రవ్యాప్తంగా భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి నేతలను పోలీసులు అర్ధరాత్రి అరెస్టు చేయడాన్ని సంఘం తీవ్రంగా ఖండిస్తోందనీ భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి వికారాబాద్ జిల్లా వికలాంగుల అధ్యక్షులు పోతురాజు సుధీర్ అన్నారు . వికలాంగుల హక్కుల కోసం శాంతియుతంగా పోరాడుతున్న తమ సంఘం నేతలను ముందస్తు అరెస్టుల పేరుతో స్టేషన్లకు తరలించడం ప్రజాస్వామ్య విరుద్ధమని ప్రభుత్వం పై మండి పడ్డారు. ముఖ్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ వికారాబాద్ జిల్లా పర్యటనలో భాగంగా బంట్వారంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కావలి నర్సింహులును, దారూర్ మండలంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ హరిజన్ బాలరాజ్ ను, దోమ మండలంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎం చుక్కయ్యను, జిల్లా వర్కింగ్ కమిటీ అర్ధరాత్రి వేళ బలవంతంగా అదుపులోకి తీసుకోవడం బాధాకరమని విచారం వ్యక్తం చేశారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తామనే భయంతోనే రేవంత్ రెడ్డి సర్కార్ పోలీసులను ప్రయోగించి మమ్మల్ని నిర్బంధిస్తోందనీ స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వ అక్రమ అరెస్టులకు భయపడే ప్రసక్తే లేదనీ, ఎన్ని అడ్డంకులు సృష్టించినా వికలాంగుల హక్కుల సాధనకై మా పోరాటం ఆగదనీ అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇప్పటికైనా తన మొండి వైఖరి వీడి అసెంబ్లీ ఎన్నికల సమయంలో వికలాంగులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా వికలాంగులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించాలనీ అన్నారు. లేని పక్షంలో రాబోయే రోజుల్లో పోరాటాన్ని మరింత ఉధృతం చేసి రాబోయే రోజుల్లో రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని గద్దె దించుతామని వెల్లడించారు. శంకర్, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

# శుద్ధ జలమా...అబద్ధమే



## నాచుతో నిండి అపరిశుభ్రంగా వాటర్ క్యాన్లు

## గల్లి గల్లికో వాటర్ ప్లాంట్

## ప్రజల ప్రాణాలతో చెలగాటం

**విజేత చొప్పదండి :** మానవ మనుగడకు జీవనాధారం నీరు. ఉరుకుల పరుగుల జీవితంలో చాలామంది నీటి నాణ్యతను పట్టించుకోవడంలేదు. ప్రజల అవసరాలను ఆసరా చేసుకొని గల్లీకో శుద్ధజల ప్లాంటు వెలుస్తున్నాయి. తాము తాగుతున్నది శుద్ధ జలమో కాదో తెలియని పరిస్థితులలో ఇంటి ముందరకు వచ్చే నీటి వాటర్ క్యాన్లను కొనుక్కొని తాగుతున్నారు. వాటిపై పర్యవేక్షణ లేకపోవడం, కాసుల వర్షం కురుస్తుండటంతో పట్టణంలో వాటర్ ప్లాంట్లు యథేచ్ఛగా నడుస్తున్నాయి. వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలంటే గ్రామ పంచాయతీ లేదా పురపాలిక నుంచి నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ తీసుకొని, విద్యుత్తు శాఖ కనెక్షన్ పొందాలి. ట్రేడ్ లైసెన్స్, బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్ (బీఐఎస్), ఆహార కల్తీ నిరోధక, భూగర్భ జల, ఇతర శాఖల అనుమతులు తప్పనిసరి. అన్ని అనుమతులతో వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు చాలా పెద్ద మొత్తంలో పెట్టుబడి పెట్టాల్సి వస్తుంది కానీ నామమాత్రం పెట్టుబడితో అరాకోరా వసతులతో నెలకొల్పుతున్నారు జల నాణ్యతను పరిశీలించే పరికరాలు, రసాయనాలు, మైక్రో బయాలజిస్ట్ లేదా కెమిస్టులు ప్లాంటులో పని చేయాలి. స్టీల్ డ్రమ్ములు, అంతర్గత పైపులైన్, ఏసీలు ఉపయోగించాలి. యంత్రాల్లో వాడే ఫిల్టర్లను నెలకోసారి శుభ్రం చేయాలి. ప్రతిరోజు టీడీఎస్ పరికరం ద్వారా నీటి సాంద్రతను పరిశీలించి చేయాలి. ఇన్ని నియమాలు నిబంధనలు ఆర్థిక భారంతో కూడుకున్నవి ఇవి జరుగుతాయా , శాఖల మధ్య సమన్వయ, అధికారుల పర్యవేక్షణ లేమితో నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్నాయి కొందరు ప్లాంట్ల నిర్వాహకులు నీటి వాటర్ క్యాన్లను సరిగ్గా శుభ్రం చేయడంలేదు పైగా వాటి పై నే నిల్చొని నింపుతూ, ఏళ్లుగా పాత వాటినే వినియోగిస్తున్నారు. మూడు నెలల కంటే అధికంగా వాడితే ఆల్గలైన్ ఏర్పడి ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని వైద్యులు చెబుతున్నారు. మూడు నెలలకోసారి మార్చాలనే నిబంధన ఎక్కడా అమలు కావడం లేదు.

# "భూదాన్ భూముల్లో రికార్డుల మాయాజాలం-ఇది 'భూభారతి' పోర్టలా, 'భూభక్షక' పోర్టలా?

## భూదానం పేదల కోసం.. భూకబ్జా దారుల కోసం కాదు! అధికారులారా.మీ కళ్ళు తెరిచే వరకు ఈ పోరాటం ఆగదు!"

## బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఉప్పల వెంకటరమణ






**విజేత ఖమ్మం ప్రతినిధి :** "భూదాన్ భూముల్లో రికార్డుల మాయాజాలం స్పష్టం అవుతోందని.కలెక్టర్ ఇది 'భూభారతి' పోర్టలా లేక 'భూభక్షక' పోర్టలా? పేదల కోసమే ఆవిర్భవించిన భూదాన యజ్ఞ బోర్డ్ తాజాగా ఖమ్మం వెలుగుమట్లలో భూకబ్జా దారులకు వరంగా మారిందని, అధికారులారా ఇకనైనా, మీ కళ్ళు తెరిచే వరకు ఈ పోరాటం ఆగదు", అని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఉప్పల వెంకటరమణ హెచ్చరించారు. సోమవారం ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం, తెలంగాణ భవన్ లో వెలుగుమట్ల భూదాన్ భూముల నిమిత్తం ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఉప్పల వెంకటరమణ మాట్లాడుతూ, "వెలుగుమట్ల రెవెన్యూ పరిధిలో సాగుతున్న భూదాన్ భూముల అక్రమ దందాపై జిల్లా యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సిగ్గుచేటు. పేదవాడి సొంతింటి కల కోసం వినోభాభావే ప్రారంభించిన భూదాన్ ఉద్యమ స్ఫూర్తిని, నేడు ఖమ్మం జిల్లాలో కొందరు అధికారులు, రాజకీయ నాయకులు కలిసి సమాధి చేస్తున్నారు. రికార్డుల సాక్షిగా పచ్చి అబద్ధాలు - ఎవరిని మోసం చేస్తున్నారు? 1963లలో దానంగా వచ్చిన భూమి రికార్డులను పరిశీలిస్తే అధికారుల అసలు రంగు బయటపడుతుంది.నాడు (1963)సర్వే నంబర్ 147, 148, 149 లలో 31 ఎకరాల 20 గుంటల భూమిని కుర్రానంద, తులస్య, దేశ్య, షేక్ మజీద్ సాబ్, గలాలు సాబు, అక్బర్ సాబ్, దోమ అచ్చయ్య, రెంటు పల్లి సుబ్బయ్య, పల్నాటి చంద్రయ్య, రెడ్డబోయిన వెంకటేశ్వర్లు వంటి నిరుపేదలకు కేటాయించారు. నేడు 'భూభారతి డిజిటల్ పోర్టల్‌లో అసలైన లబ్ధిదారుల పేర్లు మాయమైపోయాయి. 148 సర్వే నంబర్‌లో ప్రైవేట్ వ్యక్తుల పేర్లు ఎలా వచ్చాయి వ్యవసాయ భూమి 'నాన్-అగ్రికల్చర్'గా ఎలా మారింది? ఆర్ డి ఓ ప్రొసీడింగ్స్ లేకుండా, భూదాన్ భూములను కమర్షియల్ లేఅవుట్లుగా మార్చడానికి మీకు అధికారం ఎవరిచ్చారు? 149 సర్వే నంబర్‌లో 14 ఎకరాల భూమిలో 'రియల్ బెనిఫిషరీస్' కనపడకుండా పోవడం వెనుక ఉన్న చీకటి ఒప్పందాలెవరివి? కలెక్టర్ వారు , మీరు చట్టానికి లోబడి పనిచేస్తున్నారా లేక రాజకీయఒత్తిళ్లకుతలొగ్గుతున్నారా?మీ ముందు మూడు సూటి ప్రశ్నలు ఉంచుతున్నాను, వెలుగుమట్ల రెవెన్యూ పరిధిలోని ప్రతి సర్వే నంబర్‌లో భూదాన్ భూమి విస్తీర్ణం ఎంతో బహిరంగంగా చెప్పగలరా 1963లో దానంగా వచ్చిన భూమికి, నేటి రికార్డులకు పొంతన ఎందుకు లేదు ఆర్డీవో ప్రొసీడింగ్స్ లేకుండా భూ బదలాయింపులు చేసిన అధికారులను సస్పెండ్ చేసే దమ్ము మీకుందా "వంద గజాల్లో ఇల్లు కట్టుకున్న పేదలను రోడ్డున పడేయడమేనా మీ ప్రతాపం? 31 ఎకరాలు స్వాధీనం చేసుకున్నామని గొప్పలు చెప్పుకుంటున్నారు.ఆ భూమిని తిరిగి పేదలకే ఇస్తారా లేక ధనవంతులకు దారాదత్తం చేస్తారా?"మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గత ప్రభుత్వంపై నెపం నెట్టి తప్పుకోవాలని చూస్తున్నారు. 2023లో బి ఆర్ ఎస్ ప్రభుత్వం అడ్డుకున్నది ప్రైవేట్ వ్యక్తుల భూముల్లోకి అధికారుల అక్రమ చొరబాటును మాత్రమే. ఇక తుమ్మల నాగేశ్వరరావు మీ 'షాడో మంత్రుల' పెత్తనాన్ని సహించేది లేదు. అధికారులు చట్టానికి లోబడి పని చేయాలి తప్ప, రాజకీయ నేతల కళ్లెదుట మోకరిల్లకూడదు. వెలుగుమట్ల భూదాన్ భూములపై తక్షణమే శ్వేతపత్రం (వైట్ పేపర్ ) విడుదల చేయాలి.- నిబంధనలు ఉల్లంఘించిన అధికారులను వెంటనే సస్పెండ్ చేసి ఇంటికి పంపాలని డిమాండ్ చేస్తూ, పేదల ఇళ్లను ముట్టుకుంటే ఖమ్మం గడ్డపై పెను విప్లవం తప్పదని హెచ్చరించారు. ఈ మీడియా సమావేశంలో ఖమ్మం రూరల్ మండల్ పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, భాషబోయిన వీరన్న, ఉద్యమకారులు పగడాల నరేందర్, లింగబోయిన సతీష్, నాయకులు బలుసు మురళి కృష్ణ, మరియు తదితరులు పాల్గొన్నారు.

# వెలుగుమట్ల బాధితులకు న్యాయం చేయాలి

## మాజీ ఎమ్మెల్యే, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు గుమ్మడి నరసయ్య, గుండా సత్యనారాయణ రెడ్డి డిమాండ్.





**విజేత ఖమ్మం ప్రతినిధి :** ఖమ్మం అర్బన్ మండల పరిధిలోని వెలుగుమట్లలో 31 ఎకరాల భూదాన భూమిలో600నుండి 700మంది పేదలు ఇండ్లు వేసుకుని ఎనిమిది సంవత్సరాల నుండి నివాసం ఉంటున్న వారిని రాష్ట్ర ప్రభుత్వము కలెక్టర్, ముగ్గురు మంత్రులు కలిసి, పోలీసులనుఉపయోగించి,ధ్వంసం చేయడాన్ని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు, ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య, వెలుగుమట్ల ఇండ్ల నిర్మాణ నాయకులు గుండా సత్యనారాయణ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఇండ్లు కోల్పోయి, రోడ్డున పడ్డ బాధితులకు తక్షణమే వెలుగుమట్లలోనే వారు నివాసం ఉంటున్న స్థలాలలోనే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి, నిర్మించి న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. పేదలు కష్టపడి కూడా పెట్టుకున్న డబ్బుతో పాటుగా వారి కుటుంబాలు అనే స్త్రీల మెడలపై ఉన్న బంగారు ఆభరణాలను అమ్ముకొని, కుదవ పెట్టుకొని లేదా వడ్డీలకు అప్పులు చేసుకుని, అవసరమైన డబ్బు సమకూర్చుకొని తమ ఇండ్లను నిర్మించుకున్నారని, వాటిని ప్రభుత్వం, పోలీసులు కలిసి కూలగొట్టి, వారిని రోడ్డున పడేసి, అనాధలను చేయటం దుర్మార్గమని వారు విమర్శించారు. భూదాన భూములు పేద ప్రజలకు చెందుతాయని, భూస్వాములకు జాగేదారులకు రియల్ ఎస్టేట్ వ్యాపారులకు చందవని, భూదాన భూములలో అరవై ఎకరాలలో, 31 ఎకరాలు మాయం చేశారని, భూ కబ్జాదారుల మీద చర్యలు తీసుకోకుండా, పేద ప్రజల మీద కక్షగట్టి, తప్పుడు విధానాలకు ప్రజా వ్యతిరేక విధానాలకు నిదర్శనమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రెవెన్యూ మంత్రి శ్రీనివాస్ రెడ్డి ఫిబ్రవరి 15వ తేదీ లోపు బాధితులకు ఇండ్ల స్థలాలు ఇస్తామని ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇస్తామని, న్యాయం చేస్తామని, ప్రజల్ని నమ్మించినారని, కనుక, ఆ నమ్మకాన్ని వమ్ము చేయకుండా పేద ప్రజలకు న్యాయం చేయాలని వెలుగుమట్లలోనే వారికి ఇల్లులు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. 2018 సంవత్సరం నుండి 8 సంవత్సరాలుగా వెలుగు మట్లలో పేదలు ఇండ్లు నిర్మాణం చేసుకొని ఉంటుంటే, ప్రభుత్వం ఏం చేసిందని, వారికి ఎందుకు న్యాయం చేయలేదని, నేడు ఫిబ్రవరి 24,25 తేదీల్లో కూలకొట్టటం దేనికి నిదర్శనమని, దానికి సమాధానం కలెక్టర్, మంత్రులు, రేవంత్రెడ్డి ప్రభుత్వం సమాధానంచెప్పాలని వారు డిమాండ్ చేశారు. నివాసముంటున్న వారు పేద ప్రజలనీ,ఆ భూమి కూడా ప్రభుత్వ భూమి అయినందున దానిలో నివాసము ఉండటానికి పేద ప్రజలకు సహజంగానే అర్హత ఉంటుందని వారు తెలిపారు. మోసాలకు గురైన అమాయక ప్రజలను నకిలీ పట్టాల పేరుతో శిక్షించడం సరైన కాదని వారు విమర్శించారు. భూదాన భూములలో ఇండ్లను కూల్చివేసిన వారందరికీ వెంటనే ఆ భూముల్లోనే ఇళ్ల స్థలాలను కేటాయించాలని, అర్హత కల వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇంటి స్థలాలు, ఇండ్లు కేటాయించేటప్పుడు ప్రభుత్వం సాధారణంగా అమలు జరిపే నిబంధన లను కొంత సడలించి ఇండ్లు మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు. వినతి పత్రం ఇచ్చిన ప్రతినిధి బృందంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు ఆవుల వెంకటేశ్వర్లు, సి వై పుల్లయ్య, జీరామయ్య, ఆవుల అశోక్, సిహెచ్ శిరోమణి,టి ఝాన్సీ, పి శోభ,ఆవుల మంగతాయి, కె శ్రీనివాస్,మలీదు నాగేశ్వరరావు, కమ్మ కోమటి నాగేశ్వరరావు, వరగాని కోటేశ్వరరావు, నిర్వాసితులు ఎస్ కళ్యాణి, ఎం అనిత, ఎన్ కవిత, చేరిన ప్రశాంతి లక్ష్మి వెంకటేశ్వర్లు కోటేశ్వరరావు సతీష్ జంగం రామచంద్రయ్య చెరుకుపల్లి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదల సొంతింటి కల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంతో సహకారం

## కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకులు మాజీ సర్పంచ్ తిర్మల్ రెడ్డి



**విజేత గజ్వేల్:** పేదోళ్ల కళ్ళల్లో ఆనందం చూడడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం గ్రామాల అభివృద్ధి కేవలం ప్రజా ప్రభుత్వం ద్వారానే సాధ్యమవుతుందని కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకులు మాజీ సర్పంచ్ తిర్మల్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాండ కనకయ్య గౌడ్ అన్నారు.సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం పాములపర్తి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణలు కొనసాగుతున్నాయి. సోమవారం ఇందిరమ్మ ఇళ్ళు లబ్ధిదారుడు దేగల నవీన్ ఇళ్ళు నిర్మాణానికి కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకులు మాజీ సర్పంచ్ తిర్మల్ రెడ్డి కొబ్బరి కాయ కొట్టి ముగ్గు పోసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామల అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతామని కాంగ్రెస్ పార్టీ ద్వారానే అభివృద్ధి సాధ్యమని నిరుపేదల సొంతింటి కల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంతో సహకారం అవుతుందని అన్నారు. నిరుపేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు కాంగ్రెస్ ప్రభుత్వం అందజేయడం జరుగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమం లో దేగల నర్సింలు ఇంద్రమ్మ కమిటీ మెంబర్స్ లక్ష్మణ్ దేగల స్వామి లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# బఫర్ జోన్, ఎఫ్ టీఎల్ పేరుతో ఇకపై పేదల ఇండ్లు మీరు కూలిస్తే అదే ప్రాంతంలోని పెద్దల ఇండ్లను బుల్డోజర్లతో కూల్చి వేస్తాం.?



కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్



**విజేత, కామారెడ్డి ప్రతినిధి :** కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ శాంతి భద్రతల సమస్య ఉత్పన్నమైతే కాంగ్రెస్ ప్రభుత్వమే బాధ్యత వహించాలి. ఒవైసీ అక్రమంగా నిర్మించిన ఫాతిమా కాలేజీ కూల్చడానికి పరీక్షలు అడ్డ వస్తే, ఖమ్మంలో ఇంటర్ పరీక్షలు రాస్తున్న విద్యార్థుల భవిష్యత్తు గుర్తుకురాలేదా పేదలకు ఒక న్యాయం ఒవైసీ కాలేజీకి మరో న్యాయమా ఒవైసీ కళ్లల్లో ఆనందం కోసమే బాన్సువాడలో హిందువులను జైల్లో వేస్తారా, హిందూ దేవాలయాలపై దాడులు చేస్తూ అమాయకులను వేధిస్తున్నారా, హిందువులారా ఇంకెన్నాళ్లు కాంగ్రెస్, మజ్లిస్ అరాచకాలను భరిద్దాం హిందువులంతా ఏకమై కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం చెబుదాం రండి. బీజేపీ కార్యకర్తల ఓపికను చేతగానితనంగా భావిస్తే గుణపాఠం తప్పదు రాహుల్ గాంధీ శిక్షణా తరగతులకు కాదు,బాధిత ప్రాంతాల్లో పర్యటించండి. రాహుల్ గాంధీ రాష్ట్రానికి వచ్చేది మూటల కోసమే మూసీ పరిధిలో పేదల ఇండ్లను కూల్చి పెద్దలతో బేరాలాడుతున్నారు. గాంధీ విగ్రహం పేరుతో పేదల ఇండ్లను కూల్చడం దుర్మార్గం గాంధీ ఆత్మ క్షోభిస్తోంది. గుజరాత్ లో సర్దార్ పటేల్ విగ్రహం నిర్మించి మోదీ ప్రభుత్వం ప్రజల మనసులను దోచుకుంది. రాష్ట్రంలో గాంధీ విగ్రహం పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ఉసురు తీస్తోంది అమెరికాతో ట్రేడ్ డీల్ వల్ల ఏ దేశంతో యుద్ధం వస్తుందో రాహుల్ సమాధానం చెప్పాలి. కాంగ్రెస్ లోనే అంతర్యుద్ధం మొదలైన సంగతి రాహుల్ గుర్తుంచుకోవాలి. కాంగ్రెస్ తో జరిగిన యుద్ధంలో ప్రజలు దేశవ్యాప్తంగా ఆ పార్టీని బొంద పెట్టారు మూడు రాష్ట్రాలకే కాంగ్రెస్ ను పరిమితం చేశారు. బీజేపీ కార్యకర్తలు తలుచుకుంటే కాంగ్రెస్ నేతలు బయట కూడా తిరగలేరు. కామారెడ్డిలో కాంగ్రెస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్. బాన్సువాడ బాధిత కుటుంబాలను పరామర్శించిన బండి సంజయ్. పార్టీ జిల్లా కార్యాలయానికి వెళ్లి బాన్సువాడ బాధిత కుటుంబాలను పరామర్శించి వారు గోడును విన్నారు. వారికి బీజేపీ అండగా ఉంటుందని, అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తుందని భరోసా ఇచ్చారు.

అనంతరం మీడియాతో మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. హిందూ సమాజానికి విజ్ఞప్తి చేస్తున్నా. మీరంతా జాగ్రుతం కావాల్సిన సమయం ఆసన్నమైంది. హిందువులంతా రోడ్లపైకి వచ్చి కాంగ్రెస్, ఎంఐఎంలకు బుద్ది చెబుదామా? లేక వాళ్ల ముందు బిచ్చపు బతుకులు బతుకుదామా ఆలోచించండి. బొట్టు పెట్టుకుని దేవుడిని మొక్కేవాడు మాత్రమే హిందువు కాదు. ఏ దేవుడి కరుణా కటాక్షాలతో బతుకుతున్నామో..అదే దేవుడి ఆలయాలపై, విగ్రహాలపై దాడులు చేస్తున్నా స్పందించక పోవడం, అడ్డుకోని వాళు హిందువులు ఎట్లా అవుతారు పెద్దమ్మ గుడిపై దాడులు చేస్తే అడ్డుకుంటే లాఠీఛార్జ్ చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం. బాన్సువాడలో అమాయకులను అరెస్ట్ చేసి జైల్లో వేసింది కాంగ్రెస్ ప్రభుత్వం. కాంగ్రెస్ రెండేళ్ల పాలనలో అనేక దేవాలయాలను ధ్వంసం చేశారు. ఇంత ఘోరమా? ఇంత అరాచకమా,అయినా ఇంకెంత కాలం భరిద్దాం? నేను ఇతర మతాల జోలికి వెళ్లను. హిందువుగా మాట్లాడుతున్నా. హిందువులపైన, హిందూ దేవాలయాలపై జరుగుతున్న దాడుల గురించి మాట్లాడుతున్నా. నేను హోంశాఖ సహాయ మంత్రినైనా సరే..హిందువుగానే మాట్లాడుతున్నా. కాంగ్రెస్ ప్రభుత్వ హిందూ వ్యతిరేక విధానాలపై పోరాడాల్సిన సమయం ఆసన్నమైంది. రాజకీయాలకు అతీతంగా కాషాయ జెండాను పట్టుకుని ఐక్యంగా హిందూ వ్యతిరేక విధానాలపై పోరాడదాం రండి. లేనిపక్షంలో చరిత్ర హీనులుగా మిగిలిపోతాం.కాంగ్రెస్ ప్రభుత్వం పేదలపట్ల దారుణంగా వ్యవహరిస్తోంది. నరేంద్రమోదీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా పేదలందరికీ 4 కోట్ల ఇండ్లు కట్టి పోటీపడుతుంటే..రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాత్రం పేదల ఇండ్లను కూల్చడంలో పోటీ పడుతోంది. బఫర్ జోన్లు, ఎఫ్ టీఎల్ పేరుతో పేదల ఇండ్లను కూలుస్తూ..పెద్దల ఇండ్లు కట్టినా వాళ్లతో బేరసారాలకు దిగుతోంది. కాంగ్రెస్ ప్రభుత్వానికి సవాల్ చేస్తున్నా. బఫర్ జోన్లో, ఎఫ్ టీఎల్ పరిధిలో ఉన్న ఎంత మంది పేదల ఇండ్లు కూల్చారు? ఎంత మంది పెద్దల, రాజకీయ పార్టీ నేతల ఇండ్లను కూల్చారో చెప్పండి. మూసీ పరిధిలో రూ.5 వేల కోట్లతో గాంధీ విగ్రహం పెడతామని చెబుతూ. పేదల ఇండ్లను కూలుస్తుంటే ఆ మహాత్మాగాంధీ ఆత్మ ఘోషిస్తోంది. మోదీ ప్రభుత్వం గుజరాత్ లో అతి భారీస్థాయిలో సర్దార్ పటేల్ విగ్రహాన్ని కట్టి ప్రపంచ ప్రజల మనసును దోచుకుంటే, రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాత్రం గాంధీ విగ్రహం పేరుతో పేదల ఉసురు తీసుకుంటోంది. ఖమ్మంలో పేదలు నిర్మించుకున్న వందల కుటుంబాలను అన్యాయంగా కూల్చేశారు. ఆ ఇండ్లలో టెన్త్, ఇంటర్ పరీక్షలకు ప్రిపేరవుతున్న విద్యార్థులపై కూడా కనికరం చూపకుండా దుర్మార్గంగా ఇండ్లను కూల్చివేసిన కాంగ్రెస్ ప్రభుత్వం..హైదరాబాద్ లోని ఒవైసీ అక్రమంగా నిర్మించిన ఫాతిమా కాలేజీని కూల్చేయాలని మేం డిమాండ్ చేస్తే, ఆ విద్యార్థులకు పరీక్షలున్నాయి. వాళ్ల భవిష్యత్తు దెబ్బతింటుందని సాకులు చెప్పి ఆపారు. అంటే కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టిలో ఫాతిమా కాలేజీ విద్యార్థులకు మాత్రమే భవిష్యత్తు ఉందా ఖమ్మంతోపాటు ఇతర ప్రాంతాల్లోని పేద పిల్లలకు భవిష్యత్తు లేదా ఇష్టానుసారం కూల్చేస్తారా? పేదల ఇండ్లను కూలుస్తూ పెద్దలిచ్చే పైసలతో జల్సాలు చేయడమే కాంగ్రెస్ నేతల పనా? రాష్ట్రంలో ఎమర్జెన్సీ పాలన నడుస్తుందా? పేదలు రాత్రి పూట పడుకుంటే బుల్డోజర్లు కన్పిస్తున్నాయి. ఎప్పుడు ఇల్లు కూలుస్తారోననే భయంతో బిక్కుబిక్కుమంటున్నారు. నేను ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నా, మీరు బఫర్ జోన్లు, ఎఫ్ టీఎల్ పేరుతో ఇకపై పేదల ఇండ్లను కూల్చాలనుకుంటే... అదే ప్లేస్ లో కట్టిన పెద్దల ఇండ్లను, కాంగ్రెస్ నేతల ఇండ్లను కూల్చేసేందుకు బుల్డోజర్లతో వస్తాం. తాడోపేడో తేల్చుకుంటాం. శాంతిభద్రతల సమస్య ఉత్పన్నమైతే అందుకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలి. రాష్ట్ర ప్రజలంతా ఎన్నికల్లో ఇచ్చిన హామీల గురించి మాట్లాడుతుంటే..ఆ హామీలను గాలికొదిలేసి ఏఐసీసీ పెద్దలకు మూటలు అప్పగించడంపైనే రేవంత్ రెడ్డి ప్రభుత్వం దృష్టి పెట్టింది. ప్రజల దృష్టిని దారి మళ్లించేందుకు కేసీఆర్ కుటుంబంపై విచారణ, పేదల ఇండ్ల కూల్చివేత పేరుతో డ్రామాలాడుతున్నారు. 6 గ్యారంటీలపై బీజేపీ నిలదీస్తుంటే... కామారెడ్డి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ పై దాడుల పేరుతో భయభ్రాంతులకు గురి చేయాలనుకుంటోంది. బీజేపీ కార్యకర్తల ఓపికను చేతగాని తనంగా భావిస్తే కాంగ్రెస్ కే నష్టం. కామారెడ్డిలో బీజేపీ కార్యకర్తలు ఏ విధంగా గుణపాఠం చెప్పారో రాష్ట్ర ప్రభుత్వానికి అంతకు మించి బుద్ది చెప్పేందుకు సిద్ధంగా ఉన్నాం. కేంద్రంతోపాటు 20 రాష్ట్రాల్లో మేం అధికారంలో ఉన్నాం. మేం తలుచుకుంటే కాంగ్రెస్ నేతలు ఇండ్ల నుండి బయటకు కూడా రాలేరనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. కాంగ్రెస్ అరాచకాలను ఎదుర్కొని ఎందాకైనా పోరాడేందుకు బీజేపీ నేతలు సిద్ధంగా ఉన్నారు. అమెరికాతో ట్రేడ్ డీల్ చేసుకుంటే ఏ దేశంతో యుద్ధం భారత్ కు యుద్ధం వస్తుందో రాహుల్ గాంధీ సమాధానం చెప్పాలి. పిచ్చి కూతలు కూస్తున్న రాహుల్ గాంధీ. కాంగ్రెస్ తోనే ప్రజలు యుద్ధం చేస్తున్న విషయాన్ని మర్చిపోయారు. ప్రజలు కాంగ్రెస్ ను దేశవ్యాప్తంగా బొంద పెట్టారు. మూడు రాష్ట్రాలకే పరిమితం చేశారనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. కరీంనగర్ లోనూ కాంగ్రెస్ ను ఖతం చేసి మేయర్ సీటును బీజేపీ కైవసం చేసుకుందని తెలుసుకుని మాట్లాడాలి.


# ఇరాన్- ఇజ్రాయెల్ యుద్ధం తో భారత్ ఎగుమతులపై ప్రభావం

(సి.హెచ్.ప్రతాప్)

పశ్చిమ ఆసియా ప్రాంతం మరోమారు భీకరమైన యుద్ధ జ్వాలలతో అట్టుడుకుతోంది. అమెరికా, ఇజ్రాయెల్ దేశాల సంయుక్త సైనిక చర్యల ఫలితంగా ఇరాన్ అగ్ర నాయకత్వమే లక్ష్యంగా దాడులు జరగడం, దానికి ప్రతిగా ఇరాన్ ప్రతీకార దాడులకు దిగడం వంటి పరిణామాలు అంతర్జాతీయంగా తీవ్ర ఉద్రిక్తతలకు దారితీశాయి. ప్రపంచీకరణ నేపథ్యంలో ఒక ప్రాంతంలో తలెత్తే రాజకీయ అస్థిరత ఇతర దేశాల ఆర్థిక వ్యవస్థలపై అత్యంత తీవ్రమైన ప్రభావాన్ని చూపుతుంది. ఈ క్రమంలోనే పశ్చిమ ఆసియాలో రేగిన ఈ యుద్ధం భారత ఆర్థిక గమనాన్ని కూడా తీవ్రంగా కలవరపెడుతోంది. భారతదేశం తన ముడి చమురు అవసరాలలో సుమారు సగభాగాన్ని పశ్చిమ ఆసియా దేశాల నుంచే దిగుమతి చేసుకుంటోంది. ముఖ్యంగా ప్రపంచ చమురు రవాణాలో అత్యంత కీలకమైన హోర్ముజ్ జలసంధి గుండానే అధిక శాతం సరఫరా నిరంతరం జరుగుతుంది. ప్రపంచ చమురు సరఫరాలో దాదాపు నాలుగో వంతు వాటా కలిగిన ఈ సముద్ర మార్గం యుద్ధం కారణంగా మూతపడితే, భారత్‌కు ప్రతిరోజూ అందే లక్షలాది బ్యారెళ్ల ముడి చమురు నిలిచిపోయే ప్రమాదం ఉంది. గల్ఫ్ దేశాల నుండి చమురు కేవలం కొద్ది రోజుల్లోనే భారతీయ ఓడరేవులకు చేరుతుంది. అయితే ప్రత్యామ్నాయంగా అమెరికా లేదా లాటిన్ అమెరికా దేశాల నుండి చమురును దిగుమతి చేసుకోవాలంటే కనీసం ఒక నెలకు పైగా సమయం పడుతుంది. ఈ భారీ కాలయాపన వల్ల రవాణా ఖర్చులు విపరీతంగా పెరిగి, దేశీయంగా పెట్రోలు, డీజిల్ ధరలు ఆకాశాన్ని తాకుతాయి. ఇంధన ధరల పెరుగుదల రవాణా రంగాన్ని కుదిపేయడమే కాకుండా, నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరగడానికి, ద్రవ్యోల్బణానికి దారితీస్తుంది. ఇది సామాన్య ప్రజల బడ్జెట్‌ను అతలాకుతలం చేస్తుంది. కేవలం చమురు రంగమే కాకుండా, వ్యవసాయ ఎగుమతులపై కూడా ఈ యుద్ధ ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. భారతీయ బాస్మతి బియ్యానికి ఇరాన్ ఒక అతిపెద్ద కొనుగోలుదారుగా ఉంది. మొత్తం బాస్మతి బియ్యం ఎగుమతుల్లో సుమారు నాలుగో వంతు ఇరాన్‌కు, ఐదో వంతు ఇరాక్‌కు వెళ్తాయి. ప్రస్తుత యుద్ధ వాతావరణం వల్ల ఎగుమతులు నిలిచిపోవడమే కాకుండా, పాత బకాయిల చెల్లింపులపై తీవ్ర అనిశ్చితి నెలకొంది. సముద్ర మార్గంలో ఉన్న సరుకు సురక్షితంగా గమ్యస్థానానికి చేరుతుందా లేదా అనే ఆందోళన ఎగుమతిదారులలో వ్యక్తమవుతోంది. అదేవిధంగా తేయాకు రంగంపై కూడా దీని ప్రభావం పడుతోంది. గత ఆర్థిక సంవత్సరంలో వందల కోట్ల విలువైన తేయాకు ఇరాన్‌కు ఎగుమతి అయ్యింది. ఇప్పుడు చెల్లింపుల వ్యవస్థలో అంతరాయం కలిగితే రైతులతో పాటు ఎగుమతిదారులు కూడా భారీగా ఆర్థిక నష్టాలను ఎదుర్కోవాల్సి వస్తుంది. గల్ఫ్ దేశాలలో నివసిస్తున్న లక్షలాది మంది భారతీయ కార్మికులు పంపే విదేశీ మారక ద్రవ్యంపై కూడా ఈ ఉద్రిక్తతలు ప్రతికూల ప్రభావం చూపుతాయి. అక్కడ యుద్ధం తీవ్రమైతే వారి ఉపాధి దెబ్బతినడంతో పాటు, వారిని స్వదేశానికి తరలించడం ప్రభుత్వానికి ఒక పెద్ద సవాలుగా మారుతుంది. ఇది దేశ విదేశీ మారక నిల్వలపై కూడా ఒత్తిడిని పెంచుతుంది. ఈ క్లిష్ట పరిస్థితులు దేశ ఆర్థిక భద్రతకు సంబంధించి ఒక కీలక పాఠాన్ని నేర్పుతున్నాయి. దిగుమతుల కోసం కేవలం ఒకే ప్రాంతంపై లేదా కొన్ని దేశాలపై అధికంగా ఆధారపడటం ప్రమాదకరమని స్పష్టమవుతోంది. భారతదేశం తన పునరుత్పాదక ఇంధన వనరులను మరింత వేగంగా అభివృద్ధి చేసుకోవడంతో పాటు, విశాఖపట్నం, మంగళూరు, పడూర్ వంటి ప్రాంతాలలో ఉన్న వ్యూహాత్మక చమురు నిల్వ సామర్థ్యాన్ని పెంచుకోవాలి. ఇటువంటి అత్యవసర సమయాల్లో ఆ నిల్వలు దేశ అవసరాలను తీర్చడానికి ఉపయోగపడతాయి. అలాగే ఎగుమతుల విషయంలో కూడా కేవలం పశ్చిమ ఆసియాపైనే కాకుండా, ఆఫ్రికా, యూరప్ వంటి కొత్త అంతర్జాతీయ మార్కెట్లను అన్వేషించడం ద్వారా ఆర్థిక స్థిరత్వాన్ని కాపాడుకోవాలి. అంతర్జాతీయ సరిహద్దులలో యుద్ధం వల్ల షిప్పింగ్ ఛార్జీలు, బీమా ప్రీమియంలు పెరగడం వల్ల భారతీయ ఉత్పత్తుల ధరలు అంతర్జాతీయంగా పెరిగి పోటీ తత్వం తగ్గే ప్రమాదం ఉంది. పశ్చిమ ఆసియాలో శాంతి నెలకొనడం ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు అత్యవసరం. యుద్ధ మేఘాలు ఎంత త్వరగా విడిపోతే అంత త్వరగా సామాన్య ప్రజలపై పడే ఆర్థిక భారం తగ్గుతుంది. దీర్ఘకాలిక ప్రయోజనాల దృష్ట్యా భారత్ తన ఇంధన భద్రతను, ఆర్థిక వ్యూహాలను మరింత పటిష్టం చేసుకోవాల్సిన సమయం ఆసన్నమైంది. ఆర్థిక వ్యవస్థలో స్థిరత్వం కోసం లోతైన సంస్కరణలు చేపట్టడం ద్వారా బాహ్య ఒత్తిళ్లను తట్టుకునే శక్తిని పెంపొందించుకోవాలి. ఈ యుద్ధ ప్రభావం స్టాక్ మార్కెట్లపై కూడా పడి పెట్టుబడిదారుల సంపద ఆవిరయ్యే అవకాశం ఉన్నందున, ఆర్థిక క్రమశిక్షణ పాటించడం చాలా అవసరం. దేశీయ ఉత్పత్తులను ప్రోత్సహించడం ద్వారా దిగుమతుల భారాన్ని తగ్గించుకోవచ్చు. పశ్చిమ ఆసియా సంక్షోభం భారత దేశానికి ఒక హెచ్చరికగా నిలుస్తోంది. ఇంధన రంగంలో స్వయం సమృద్ధి సాధించడం, ఎగుమతి మార్కెట్లను వైవిధ్యీకరించడం వంటి చర్యలు భవిష్యత్తులో ఇటువంటి సంక్షోభాలను ఎదుర్కోవడానికి సహాయపడతాయి. (సి. హెచ్.ప్రతాప్)

# తల్లి లేని బిడ్డ పెళ్లి చేయడం సంతోషం









అలమారితో పాటు 50 జతల బట్టలు

3 తులాల బంగారం గొలుసు, 15 తులాల వెండి పట్టీలు

సుమారు 30 వేల ఫ్రిజ్, డ్రెస్సింగ్ టేబుల్ అందజేత

కరీంపూర్ గ్రామ ప్రజలు నా కుటుంబ సభ్యులతో సమానం

కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు అయుబ్ అన్సారి

**విజేత,వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ జిల్లా కోట్ పల్లి మండల పరిధిలోని కరీంపూర్ గ్రామానికి చెందిన తల్లి లేని బిడ్డ ఇర్ఫానబేగం పెళ్లి సుమారు 12 లక్షలతో చేయడం సంతోషంగా ఉందని కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు అయుబ్ అన్సారి అన్నారు. సోమవారం కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు ఆయుబ్ అన్సారి విజేత ప్రతినిధితో మాట్లాడారు, సర్పంచ్ ఎన్నికల్లో వాగ్దానం చేసిన ప్రకారం కరీంపూర్ గ్రామంలో పెళ్లి చేసుకున్న వారికి ఆర్థిక సహాయం అందజేస్తున్నానని తెలిపారు. కరీంపూర్ గ్రామానికి చెందిన పహిల్మానోళ్ళ జహంగీర్ కూతురు వివాహానికి సుమారు 12 లక్షల వరకు వెచ్చించి చేశానని అన్నారు. తల్లి లేని బిడ్డ వివాహానికి ఆర్థిక సహాయం అందించడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఇర్ఫాన బేగం వివాహానికి అలమారితోపాటు 50 జతల బట్టలు అందజేశామని అన్నారు. మెడలో వేసుకోవడానికి మూడు తులాల బంగారం గొలుసుతోపాటు, కాళ్లకు వేసుకోవడానికి పది తులాల వెండి పట్టీలు అందజేశామని పేర్కొన్నారు. సుమారు 30 వేల రూపాయల ఫ్రిజ్ తో పాటు డ్రెస్సింగ్ టేబుల్ అందజేశామని అన్నారు. వివాహానికి వచ్చిన బంధువులు, స్నేహితులు తినడానికి మంచి వంటలు చేసి వడ్డించామని అన్నారు. కరీంపూర్ గ్రామంలో ఉన్న పేద ప్రజలకు ఆర్థిక సహాయం అందజేయడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. భవిష్యత్తులో గ్రామంలో ఎవరి వివాహం జరిగిన గతంలో చెప్పిన విధంగా ఆదుకుంటామని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కరీంపూర్ గ్రామ ప్రజలు నా కుటుంబ సభ్యులతో సమానమని, ఊపిరి ఉన్నంతవరకు వారితో సత్సంబంధాలతో ఉంటానని అన్నారు. ఇర్ఫానా బేగం వివాహానికి కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు ఆయుబ్ అన్సారి హాజరై ఆశీర్వదించారు.

## బూర నర్సయ్య గౌడ్ పుట్టినరోజు సందర్బంగా మాత పితృ సేవాసదన్ లో అన్నదానం



**విజేత, ఇబ్రహీంపట్నం :-** రంగారెడ్డి జిల్లా భువనగిరి మాజీ పార్లమెంట్ సభ్యులు, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ పుట్టినరోజు సందర్భంగా సోమవారం ఇబ్రహీంపట్నం మాత పితృ సేవాసదన్ వృద్ధాశ్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు నాయిని సత్యనారాయణ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇబ్రహీంపట్నం అధ్యక్షులు ముత్యాల మహేందర్, మాజీ కౌన్సిలర్ టేకుల రాంరెడ్డి, రాఘవేందర్, చెరుకూరి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్





**విజేత,బాల్కొండ :** బాల్కొండ మండలం ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశానికి బాల్కొండ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ ఇత్వార్ పెట్ గ్రామంలో మిరియాల రాజు-శ్రీను మరియు సారవ్వ నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశ కార్యక్రమంలో బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముత్యాల సునీల్ కుమార్ ఇరు కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటాన్ని బహూకరించారు.ప్రజా పాలనలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేదల సొంతింటి కల నెరవేరుతుందని వారి కళ్లలో ఆనందం కనిపిస్తుందని అన్నారు.నియోజకవర్గంలో ఇప్పటికీ 3500 ఇండ్లను నిర్మిస్తున్నామని ఇంకా అర్హత కలిగిన పేద వారికి ఎన్నైనా ఇండ్లు మంజూరు చేస్తామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు,కార్యకర్తలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## క్షత్రియ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ట్రాఫిక్ నియమాలపై అవగాహన సదస్సు





**విజేత, ఆర్మూర్ :** క్షత్రియ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ చేపూర్ విద్యార్థిని, విద్యార్థులకు ట్రాఫిక్ నియమాలపై అవగాహన సదస్సును ఆర్మూర్ ట్రాఫిక్ పోలీస్ ఆధ్వర్యంలో క్షత్రియ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ సెమినార్ హాల్‌లో విద్యార్థుల కోసం ట్రాఫిక్ నియమాలపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్సై రఘుపతి మాట్లాడుతూ రోడ్డు భద్రత ప్రతి పౌరుడి బాధ్యత అని తెలిపారు. హెల్మెట్ ధరించడం,సీట్‌బెల్ట్ వినియోగం,ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించడం,మద్యం సేవించి వాహనం నడపకూడదని విద్యార్థులకు సూచించారు. యువత ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించడం ద్వారా ప్రమాదాలను తగ్గించవచ్చని ఆయన వివరించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు తమ భవిష్యత్తు కోసం మాత్రమే కాకుండా సమాజ భద్రత కోసం కూడా ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని సూచించారు.ఇలాంటి అవగాహన కార్యక్రమాలు విద్యార్థుల్లో బాధ్యతా భావాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షా కేంద్రాలు తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్





**విజేత,కరీంనగర్ ప్రతినిధి :** జిల్లాలో కేంద్రంలోని ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా సోమవారం తనిఖీ చేశారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సైన్స్ వింగ్ కళాశాల, భగత్ నగర్ లోని అల్ఫోర్స్ కళాశాలలో ఏర్పాటుచేసిన ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు. పరీక్ష కేంద్రాల్లో ఏర్పాటు చేసిన సౌకర్యాలను, సీసీ కెమెరా వ్యవస్థను పరిశీలించారు. విద్యార్థుల హాజరు శాతం,హాల్ టికెట్ల తనిఖీ, బందోబస్తు ఏర్పాట్లు తదితర విషయాలపై ఆరా తీశారు. మాల్ ప్రాక్టీస్ కి ఆస్కారం లేకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులూ తలెత్తకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్ష రాసేలా చూడాలని అధికారులను ఆదేశించారు.

## వివాహ ఆహ్వాన పత్రిక అందజేత

ఎమ్మెల్సీ యాదవ రెడ్డి,మాజీ ఎఫ్డిసి చైర్మన్ ప్రతాప్ రెడ్డికి ఆహ్వానం





**విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం పాములపర్తి గ్రామానికి చెందిన తాడూరి స్వామి గౌడ్ ఈనెల 5వ తేదిన తన కూతురు దివ్య వివాహానికి హాజరై ఆశీర్వదించాల్సిందిగా ఎమ్మెల్సీ డా.యాదవరెడ్డి మాజీ ఎఫ్డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి,డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి లను సోమవారం వేరువేరుగా కలిసి వివాహ ఆహ్వాన పత్రికను మాజీ ఎంపీపీ పాండు గౌడ్ తో కలిసి అందజేశారు.

## ఘనంగా మాజీ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాదరావు 87వ జయంతి వేడుకలు....!

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ





**విజేత, జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా: మాజీ స్పీకర్ స్వర్గీయ దుద్దిల్ల శ్రీపాద రావు 87వ జయంతి సందర్భంగా సోమవారం కలెక్టరేట్ లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ మాజీ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాద రావు ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడి నిష్పక్షపాతంగా వ్యవహరించిన గొప్ప ప్రజానాయకుడని తెలిపారు. స్పీకర్ హోదాలో ఆయన చూపిన క్రమశిక్షణ, పారదర్శకత మరియు నైతిక విలువలు ప్రతి ఒక్కరికి ఆదర్శమని పేర్కొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేసిన నాయకుడిగా ఆయన చిరస్మరణీయులని అన్నారు. ఈతరం యువత ఆయన సేవాభావం, నాయకత్వ లక్షణాలు, ప్రజాసేవ పట్ల ఉన్న నిబద్ధతను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం ఎంతో ప్రధానమని ఆయన తెలిపారు. మాజీ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాద రావు ఆశయాలను ఆచరణలో పెట్టడం ద్వారా ఆయనకు నిజమైన నివాళి అని జిల్లా కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఆర్డీఓ హరికృష్ణ, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి...!

### జిల్లాకలెక్టర్ రాహుల్ శర్మ





**విజేత ,జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్ని శాఖల అధికారులనుఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుండి మొత్తం 65 దరఖాస్తులు స్వీకరించి తక్షణ చర్యలకు సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్మెంట్ చేసినట్లు తెలిపారు. ఆయా దరఖాస్తులను అధికారులు జాప్యం చేయక తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజావాణిలో వచ్చిన అన్ని దరఖాస్తులు వచ్చే సోమవారం నిర్వహించనున్న ప్రజావాణి నాటికి పూర్తిగా పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. సమస్యల పరిష్కారం కోసం ప్రజలు సుదూర ప్రాంతాల నుంచి కార్యాలయానికి వచ్చి దరఖాస్తులు ఇస్తున్నారని, అందువల్ల అధికారులు మరింత బాధ్యతాయుతంగా పనిచేయాలని తెలిపారు. దరఖాస్తుల పరిష్కారంలో పర్యవేక్షణ లోపిస్తే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఆర్డీఓ హరికృష్ణ, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నిఘా నీడలో నరసన్నపేట గ్రామం





**విజేత గజ్వేల్ :** సిద్దిపేట కమిషనర్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న సిద్దిపేట సురక్ష నేత్ర ప్రోగ్రాం లో భాగంగా 13 సీసీ కెమెరాలను మర్కూక్ మండలం లోని నరసన్నపేట గ్రామంలో సోమవారం ఏర్పాటు చేశారు. ఈ సీసీ కెమెరాలు శ్రీరామాంజనేయ రైస్ మిల్ యజమాని రిటైర్డ్ ఉపాధ్యాయుడు బాల్ నారాయణ నరసన్నపేట గ్రామానికి అందజేశారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మర్కుక్ ఎస్సై దామోదర్ బాల్ నారాయణ,మాజీ జెడ్పిటిసి మంగమ్మ రామచంద్రం,గ్రామ సర్పంచ్ గిల్క బాల్ నర్సయ్య,ఉపసర్పంచ్ రాం రెడ్డి,మాజీ సర్పంచ్ మాధవి రాజిరెడ్డి గ్రామస్తులతో కలిసి సీసీ కెమెరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ఐ దామోదర్ మాట్లాడుతూ ఇకనుండి నిఘా నీడలో నరసన్నపేట గ్రామం ఉంటుందని,సీసీ కెమెరాలకు సహకరించిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు బాల్ నారాయణకు నరసన్నపేట గ్రామ సర్పంచ్,ఉప సర్పంచ్ లకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు,గ్రామస్తులు నరసింహారెడ్డి,మైపాల్ రెడ్డి, గ్రామ యువకులు గ్రామ మహిళలు పాల్గొన్నారు.

## పాఠశాల విద్యార్థుల దాహం తీర్చిన 1995 పూర్వ విద్యార్థులు

### పాఠశాలకు వాటర్ ప్యూరిఫైర్ అందజేత

### ప్రారంభించిన మండల ఎస్ ఐ దామోదర్



**విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా మర్కూక్ మండల పరిధిలోని చేబర్తి గ్రామానికి చెందిన పూర్వ విద్యార్థులు 1995 లో 5 వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల దాహం తీర్చేందుకు 1995 పూర్వ విద్యార్థులు వి.ఆంజనేయులు,కె.జగన్,ఈ.బాల్ నర్సయ్య, ఎస్. వెంకటేష్ ,కె.లాలయ్య ,కె.కృష్ణ, బి.బ్రహ్మచారి లు తమ సొంత డబ్బులతో వాటర్ ప్యూరిఫైర్ ని అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మర్కుక్ మండల ఎస్సై దామోదర్,పూర్వ ఉపాధ్యాయులు రాజిరెడ్డి హాజరయ్యినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మధ్యాహ్న భోజన సమయంలో విద్యార్థుల నీటి కొరత సమస్యను గూర్చి తెలుసుకుని నేడు విద్యార్థుల దాహార్తిని తీర్చేందుకు గాను స్థానిక ప్రభుత్వ పాఠశాలలో మినరల్ వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేసిన పూర్వ విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ర్యకం యాదగిరి,గ్రామ పంచాయతీ కార్యదర్శి సిద్దేశ్వర్, వార్డు సభ్యులు పోయిల లావణ్య ఆంజనేయులు,శ్యామ్ సుందర్, కనకయ్య, శేఖర్, విజయ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శంకర్ రెడ్డి,ఉపాధ్యాయులు రవీందర్ రెడ్డి,విశ్వేశ్వర్ రెడ్డి, వెంకట్, రాజయ్య, కృష్ణ, గౌతమి తదితరులు ఉన్నారు.

## ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చాలి

### బీసీ కమిషన్ మాజీ సభ్యులు శుభప్రత్ పటేల్





**విజేత,వికారాబాద్ ప్రతినిధి :** ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని మాజీ బీసీ కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్ డిమాండ్ చేశారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరులైన మహేందర్ రెడ్డి 10వ వర్ధంతి సందర్భంగా వారికి మాజీ బీసీ కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్ హాజరై విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తమ మేనిఫెస్టోలో చెప్పిన విధంగా ఉద్యమకారులందరికీ 250గజాల ఇంటి స్థలం,ఉద్యమకారులను స్వతంత్ర సమయోధులుగా గుర్తించాలన్నారు. అదేవిదంగా ఉద్యమకారులను పరిగణలోకి తీసుకొని వారికి కూడా అన్ని సంక్షేమ పథకాలు అందించాలని డిమాండ్ చేశారు. అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో ఉద్యమకారులకు 20 శాతం వాటా అమలు చేయాలని అన్నారు. ఉద్యమకారులను గుర్తించి నెలనెలా గౌరవవేతనం ఇవ్వాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులను విస్మరించకుండా ఉద్యమాన్ని ఎంతో శ్రమకోర్చి కష్టనష్టాలు భరించి, తెలంగాణ సాధనలో భాగస్వామ్యమైన ప్రతి ఒక్కరినీ గుర్తించాలని కోరారు. ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు కందడ నాగిరెడ్డి ,బిఆర్ స్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గణపురం శాంతి కుమార్ ,ప్రధాన కార్యదర్శి మహేశ్వర్ రెడ్డి, సర్పంచ్ మల్లేశం, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నరసింహారెడ్డి, ఉద్యమకారులు , ప్రభాకర్ రెడ్డి , కావలి శేఖర్, అశోక్ ముదిరాజ్ , సిద్దికి ,కేదార్ నాథ్, రఘుపతి రెడ్డి ,సికిందర్ రెడ్డి, కెసిఆర్ సేవాదళ్ మండల అధ్యక్షుడు మాణిక్య రెడ్డి , మహేందర్ రెడ్డి తల్లిదండ్రులు, అన్న సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రేపే చంద్రగ్రహణం..

### ఈ జాగ్రత్తలు తప్పనిసరి..

**విజేత రాజేంద్రనగర్ :** ఈ ఏడాది మొదటి చంద్రగ్రహణం మార్చి మొదటి వారంలోనే రానుంది. జ్యోతిష్య పండితులు తెలుపుతున్న ప్రకారం మార్చి మూడవ తేదీ మంగళవారం రోజున కేతు గ్రహ పాక్షిక చంద్రగ్రహణం ఏర్పడినది. దృక్ సిద్ధాంత పంచాంగం ప్రకారం చంద్రగ్రహణం పాల్గుణ శుద్ధ పౌర్ణమి రోజున సింహరాశిలో పుబ్బ నక్షత్రంలో వస్తుందట. విశ్వావసు నామ సంవత్సరంలో చివరిదైన ఈ గ్రహణం ఇండియాలో కూడా కనపడనుంది. ఈ సందర్భంగా గ్రహణ సమయాలు, పాటించాల్సిన నియమాలు వంటి వాటి గురించి పండితులు సైతం తెలియజేస్తున్నారు. పండితులు తెలుపుతున్న ప్రకారం.. పాక్షిక చంద్రగ్రహణం అయినప్పటికీ గ్రహణ సమయంలో సాధారణ నియమాలను పాటించాలని, మనదేశంలో గ్రహణం ప్రారంభమయ్యే సమయానికి చంద్రోదయం ఉండదని కానీ గ్రహణం ముగిసే సమయానికి మాత్రం చంద్రోదయం జరుగుతుందని తెలియజేస్తున్నారు. చంద్రగ్రహణం ప్రారంభం : మధ్యాహ్నం 3:21 నిమిషాలకు ప్రారంభమై సాయంత్రం 6:48 నిమిషాలకు ముగుస్తుంది. మొత్తం మీద 3 గంటల 27 నిమిషాల వరకు ఉంటుంది. ఈ సమయంలో తెలుగు రాష్ట్రాలలో ఆలయాలను ఉదయం 9 గంటల నుంచి రాత్రి 7:30 నిమిషాల వరకు మూసి వేయబోతున్నట్లు ప్రకటించారు. గ్రహణం అనంతరం శుద్ధి కార్యక్రమాలను పూర్తి చేసి మరి తిరిగి ఆలయాలను తెరుస్తారు.



**ఈ గ్రహణ సమయంలో పాటించాల్సిన నియమాలు:**

ముఖ్యంగా గ్రహణ సమయంలో ఆహారం తీసుకోకపోవడమే మంచిది.

ఎవరైనా సరే మధ్యాహ్నం 12 గంటల లోపు భోజనం పూర్తి చేయాలి.

ఇంట్లో ఉండే ఊరగాయలు, పచ్చళ్ల పైన మూతలు మూసి ఉంచాలి.

గర్భిణీ స్త్రీలు రేపు బయటికి రాకూడదని పండితుల సైతం హెచ్చరిస్తున్నారు. అలాగే గ్రహణం మోక్షకాలం తర్వాత స్నానమాచరించి దీపారాధన చేయాలని తెలియజేస్తున్నారు. రాత్రి 7:30 నిమిషాల తర్వాత స్నానం చేసి దైవారాధన చేసిన తర్వాత భోజనం చేయవచ్చు. ముఖ్యంగా స్నానం సముద్రం లేదా నది దగ్గర స్నానం చేయడం చాలా మంచిదని పండితులు తెలియజేస్తున్నారు. ఈ గ్రహ ప్రభావం ఎక్కువగా మకర, సింహ, కుంభ, కర్కటక రాశుల వారి పైన ఉంటుందట.

## ఇప్పటిదాకా ఒక లెక్క-ఇకపై మరో లెక్క!

### ఇళ్ల నిర్మాణాలకు డబ్బులు అడగొద్దు బాధితులను ఇబ్బంది పెట్టొద్దు?

### కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్





**విజేత,కరీంనగర్ ప్రతినిధి :** కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ బ్రోకర్లు ఏజెన్సీల ద్వారా లంచాలు తీసుకుంటే ఇబ్బందులు తప్పవు. అక్రమ నిర్మాణాలను ప్రోత్సహించే వారిపై క్రిమినల్ చర్యలు తప్పవు తప్పు చేస్తే మిమ్ముల్ని భగవంతుడు కూడా కాపాడలేరు. మీరు నిజాయితీగా ఉంటే కంటికి రెప్పలా కాపాడుకునే బాధ్యత నేను తీసుకుంటా అవినీతికి అర్రులు చాచే వాళ్లకు ఇక్కడ తావు లేదు బదిలీపై వెళ్లొచ్చు.. మీపై రాజకీయ ఒత్తిళ్లు ఉండవు బీజేపీ కార్పొరేటర్లు అవినీతికి చోటివ్వరు ఇతరులతో అంటకాగి తప్పు చేస్తే మీకే ముప్పు. కరీంనగర్ లో ఇంటి నిర్మాణానికి ఈజీగా పర్మిషన్లు వస్తాయనే నమ్మకం కలిగించండి రాష్ట్రమంతా టౌన్ ప్లానింగ్ విభాగంలో మార్పులకు కరీంనగర్ స్ఫూర్తిగా నిలిచేలా పనిచేయండి. టౌన్ ప్లానింగ్, శానిటేషన్, రెవిన్యూ శాఖలపై తక్షణమే కార్పొరేటర్లకు అవగాహన సదస్సు నిర్వహించండి టౌన్ ప్లానింగ్ అధికారులకు కేంద్ర మంత్రి బండి సంజయ్ దిశా నిర్దేశం. కరీంనగర్ మేయర్, డిప్యూటీ మేయర్లతో కలిసి టౌన్ ప్లానింగ్ అధికారులతో సమీక్ష. కరీంనగర్ కు ఐకానిక్ గా నిలిచే ప్రాజెక్టులపై ప్రతిపాదనలు రూపొందించాలని సూచన. కరీంనగర్ కార్పొరేషన్ లో మార్పుకు శ్రీకారం చుట్టిన బండి సంజయ్. ఒక్క ఛాన్స్ ఇవ్వండి కరీంనగర్ కార్పొరేషన్ మేయర్ పీఠాన్ని బీజేపీకి అప్పగించండి. మార్పు చూపిస్తా. అవినీతికి తావు లేకుండా కరీంనగర్ ను అభివృద్ధి చేస్తా. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో ఇదే ప్రధాన అస్త్రంగా చేసుకుంటూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చేసిన ప్రచారమిది. బండి సంజయ్ విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన కరీంనగర్ ప్రజలు చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా బీజేపీకి అత్యధిక స్థానాలను అప్పగించి మేయర్ పీఠాన్ని కట్టబెట్టారు. ఈ నేపథ్యంలో బండి సంజయ్ ఇచ్చిన మాటకు కట్టుబడి కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ లో ప్రక్షాళనకు నడుం బిగించారు. అందులో భాగంగా కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావులతో కలిసి కరీంనగర్ ఎంపీ కార్యాలయంలో టౌన్ ప్లానింగ్ అధికారులతో సమావేశమయ్యారు. టౌన్ ప్లానింగ్ విభాగం డీసీపీ, ఏసీపీలుసహా సిబ్బంది అంతా హాజరైన ఈ సమావేశంలో, మిమ్ముల్ని బెదిరించడానికో భయపెట్టడానికో పిలవలేదు. పూర్తి పారదర్శకతతో పనిచేయాలి. మీరు నిజాయితీగా, నిబంధనల ప్రకారం పనిచేస్తూ ఇంటి పర్మిషన్ల కోసం మీ వద్దకు వచ్చే ప్రజలకు సులువుగా అనుమతి ఇచ్చే విషయంలో మీకు పూర్తిగా స్వేచ్ఛనిస్తున్నా. మీరు తప్పు చేస్తే భగవంతుడు కూడా మిమ్ముల్ని కాపాడలేరు. మీపై రాజకీయ ఒత్తిళ్లు వచ్చినా పట్టించుకోవద్దు. మా బీజేపీ కార్పొరేటర్ల నుండి ఒత్తిళ్లు రాకుండా నేను చూసుకుంటా. మీరు మాత్రం నిజాయితీగా ఉంటూ నిబంధనల ప్రకారం పనిచేయాల్సిందే. అట్లా చేస్తే మీపై ఈగను కూడా వాలనివ్వను. మిమ్ముల్ని కంటికి రెప్పలా కాపాడుకునే బాధ్యతను పూర్తిగా నేనే తీసుకుంటా. టౌన్ ప్లానింగ్ అంటేనే కరప్షన్ అనే భావన ప్రజల్లో పేరుకుపోయింది. ఇప్పటిదాకా ఒక లెక్క. ఇకపై మరో లెక్క. టౌన్ ప్లానింగ్ లో కరప్షన్ పై మీడియాలో వార్తలు వస్తే వెంటనే స్పందించాలి. తగిన చర్యలు తీసుకోవాలి. ఇంటి నిర్మాణం కోసం దరఖాస్తు చేసుకుంటే సులువుగా అనుమతి ఇవ్వాలే తప్ప రూల్స్ పేరుతో రకరకాల కొర్రీలు పెట్టి ప్రజలను ఆఫీసుల చుట్టూ కాళ్లరిగేలా తిప్పించుకోవచ్చు. బ్రోకర్లతో, ఏజెన్సీలతో పని లేకుండా వాళ్లకు పైసలిచ్చుకునే పని లేకుండా ఈజీగా ఇంటి నిర్మాణం కోసం అనుమతి ఇవ్వాలి. అందుకోసం మున్సిపల్ ఆఫీసుకు వచ్చే ప్రజల కోసం "హెల్ప్ డెస్క్" తరహా టౌన్ ప్లానింగ్ అధికారులు ప్రత్యేక పేరుతో డెస్క్ ను ఏర్పాటు చేయాలి. కరీంనగర్ మున్సిపల్ పాలక వర్గం మారింది. నెలరోజుల్లో కచ్చితంగా మార్పు కన్పించాలి. కొత్త పాలకవర్గం మార్క్ చూపాల్సిందే. కొంత మంది అధికారులు సొంతంగా బ్రోకర్లను, ఏజెన్సీలను ఏర్పాటు చేసుకుని వాళ్ల ద్వారా పనులు చేయిస్తూ పైసలు దండుకుంటున్నారు. ఇకపై అట్లా ఉండటానికి వీల్లేదు. అవినీతితో సంపాదించిన పాపపు సొమ్ము ఎక్కువ కాలం ఉండదు. మీ కుటుంబానికి ఆ సొమ్ము మంచిది కూడా కాదనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. ఎవరైనా ఇంకా అవినీతిని కొనసాగిస్తామనుకుంటే మాత్రం కరీంనగర్ లో ఉండటానికి వీల్లేదు. బదిలీపై వెళ్లొచ్చు. వాళ్లకు నేను సహకరించి బదిలీ చేయిస్తా. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ లో ఏ విభాగంలో ఏ అధికారి ఏ విధంగా పనిచేస్తున్నారు? అవినీతికి పాల్పడుతున్నారా? అధికార పార్టీతో అంటకాగుతున్నారా? అనే విషయాలన్నీ నాకు తెలుసు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా ఉన్న నాకు ప్రత్యేకంగా ఇంటెలిజెన్స్ వ్యవస్థ ఉంటుంది. మున్సిపల్ అధికారులపై నిఘా ఉంటుంది. మీరేం చేస్తున్నారో పక్కా సమాచారం వస్తుంది. గతంలో మీరు ఏం చేశారో నాకు అనవసరం. ఇకపై మాత్రం అవినీతికి దూరంగా ఉండాలి. పనుల కోసం వచ్చే సామాన్య ప్రజలకు ఇబ్బంది లేకుండా అనుమతి ఇవ్వాలి. సహకరించాలి. అనుమతి లేకుండా అనధికారికంగా ఇండ్లు, కమర్షియల్ భవనాలు నిర్మిస్తుంటే... ఆరంభంలోనే వాటిని ఆపాలి. నోటీసులివ్వాలి. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రస్తుతం ఎన్ని నిర్మాణాలు అక్రమంగా, అనధికారికంగా కొనసాగుతున్నాయో గుర్తించి వాటన్నింటినీ వారం రోజుల్లోపు నోటీసులివ్వండి. నోటీసులకు సమాధానం ఇవ్వకపోయినా, అక్రమ నిర్మాణాలను కొనసాగించినా కొరడా ఝుళిపించండి. డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్స్ సహాయం వాటిని కూల్చివేయండి. ప్రభుత్వ స్థలాలను పూర్తిగా కాపాడాలి. గతంలో కరీంనగర్ లో ఇంటి ముందు ఇసుక, కంకర కన్పిస్తే ఒకవైపు కార్పొరేటర్లు, ఇంకోవైపు టౌన్ ప్లానింగ్ అధికారులు వాలిపోయి బెదిరించి వసూళ్లు చేసే వాళ్లు. అలాంటి కార్పొరేటర్లను ప్రజలు తిరస్కరించారు. మున్సిపల్ ఎన్నికల్లో గెలిచిన వాళ్లలో 46 మంది కొత్తగా ఎన్నికైన కార్పొరేటర్లే ఉన్నారు. ముఖ్యంగా బీజేపీ కార్పొరేటర్లు అలాంటి వాటి జోలికి పోరు. ఇతర పార్టీల కార్పొరేటర్లు ఎవరైనా వాటికి అలవాటు పడితే రూల్స్ ప్రకారం వ్యవహరించండి. ఇకపై అలాంటి వాటికి తావు లేకుండా ఉండటం కోసం మూడు రోజుల్లోగా కార్పొరేటర్లు, టౌన్ ప్లానింగ్, రెవిన్యూ, శానిటేషన్ విభాగాల అధికారులతో "అవగాహన సదస్సు"ను ఏర్పాటు చేయండి. మళ్లీ చెబుతున్నా. మా నుండి మీపై ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లు ఉండవు. స్వేచ్ఛగా పనిచేసుకోవచ్చు. నెలరోజుల్లో మున్సిపల్ ఆఫీసులో మార్పు రావాలి. కరీంనగర్ లో ప్రజలు ఇల్లు కట్టుకోవాలంటే చాలా సులువుగా అనుమతి వస్తుందనే నమ్మకం ప్రజలకు రావాలి. ఆచరణలో చూపాలి. కరీంనగర్ స్ఫూర్తితో రాష్ట్రమంతటా టౌన్ ప్లానింగ్ విభాగంలో మార్పులకు నాంది పలకాలి. ఆ విధంగా మీరు పనిచేసి చూపండి. కరీంనగర్ కు ఐకానిక్ గా ఉండే ప్రాజెక్టులు ఏమైనా ఉంటే చెప్పండి. వాటి అమలు కోసం, నిధుల కోసం నేను ప్రయత్నిస్తా. పెద్ద ఎత్తున సీఎస్సార్ ఫండ్స్ తీసుకొస్తా. అతి త్వరలోనే "అటల్ క్యాంటీన్" లను ఏర్పాటు చేసి ఆసుపత్రులు, మార్కెట్ కూడళ్లలో పేదలకు పౌష్టికాహారంతో కూడిన భోజనాన్ని కడుపు నిండా పెట్టేలా చర్యలు తీసుకుంటా.

## ఆర్థిక వ్యవస్థ డీలా.?

### జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ డాక్టర్. వడ్డేపల్లి హనుమంతు



**విజేత,హైదరాబాద్ ప్రతినిధి:** జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ డాక్టర్. వడ్డేపల్లి హనుమంతు మాట్లాడుతూ క్యూ3లో జిడిపి 7.8 శాతం

**నూతన సిరీస్ 2022-23 ప్రారంభం:**

భారత జిడిపిలో తగ్గుదల చోటు చేసుకుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2025-26 డిసెంబర్‌తో ముగిసిన మూడో త్రైమాసికం క్యూ3 లో జిడిపి 7.8 శాతానికి మందగించింది. ఇంతక్రితం సెప్టెంబర్ త్రైమాసికంలో 8.4 శాతం వృద్ధి చోటు చేసుకుంది. దీంతో పోల్చితే భారీ తగ్గుదల నమోదైంది. శుక్రవారం కేంద్ర గణాంకాల శాఖ వెల్లడించిన సమాచారం ప్రకారం..నూతన సిరీస్ 2022-23 స్థిర ధరల వద్ద ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2025-26 లో జిడిపి 7.6 శాతంగా ఉండొచ్చని తెలిపింది. దీన్ని ఇంత క్రితం జనవరిలో ప్రకటించిన పాత సిరీస్‌లో 7.4 శాతంగా అంచనా వేసింది. ప్రభుత్వం ప్రకటించిన కొత్త జిడిపి గణాంకాల్లో వృద్ధి రేటు పెరిగిందని సంబరపడుతున్నప్పటికీ, లోతుగా పరిశీలిస్తే 2025-26లో ఆర్థిక వ్యవస్థ పరిమాణం రూ.345.47 లక్షల కోట్లుగా ఉంటుందని అంచనా. ఇది పాత సిరీస్ అంచనాల కంటే 3.3 శాతం తక్కువ కావడం గమనార్హం. కేంద్ర గణాంక శాఖ కార్యదర్శి సౌరభ్ గార్గ్, ప్రధాన ఆర్థిక సలహాదారు వి. అనంత నాగేశ్వరన్ విడుదల చేసిన ఈ కొత్త సిరీస్ వివరాలు:పాత ఆధారిత సంవత్సరాన్ని 2011-12 నుండి 2022-23కు మార్చారు. ఈ కొత్త సిరీస్ ప్రకారం.. 2023-24 వృద్ధి రేటును పాత సిరీస్‌లోని 9.2 శాతం నుండి 7.2 శాతానికి తగ్గించగా, 2024-25లోని జిడిపిని 6.5 శాతం నుండి 7.1 శాతానికి పెంచారు. ప్రస్తుత 2025-26లో తయారీ రంగం గత ఏడాదిలోని 8.3 శాతం నుండి 12.5 శాతానికి చేరొచ్చు. నిర్మాణ రంగం 7.1 శాతం నుండి 6.9 శాతానికి తగ్గొచ్చని అంచనా. వ్యవసాయ రంగం వృద్ధి 4.3 శాతం నుండి 2.5 శాతానికి, మైనింగ్ రంగం 11.2 శాతం నుండి 5 శాతానికి పరిమితం కావొచ్చు. మరోవైపు సేవా రంగం 8.3 శాతం నుండి 8.9 శాతానికి చేరొచ్చు. నూతన సిరీస్ ప్రకారం..వచ్చే 2026-27 ఆర్థిక సంవత్సరానికి అప్పు- జిడిపి నిష్పత్తి బడ్జెట్ లక్ష్యం 55.6 శాతం కంటే ఎక్కువగా 57.5 శాతంగా ఉండనుందని ఆర్థిక నిపుణులు ఆదితి నాయర్ పేర్కొన్నారు. దీనివల్ల 2031 నాటికి కేంద్ర ప్రభుత్వ అప్పును జిడిపిలో 50 శాతానికి తగ్గించాలనే లక్ష్యాన్ని చేరుకోవడం మరింత సవాలుతో కూడుకున్నద న్నారు. వచ్చే 2026-27లో జిడిపి 7-7.4 శాతంగా ఉండొచ్చని నాగేశ్వరన్ అంచనా వేశారు. అదే సమయంలో సునాయాసంగా 4 ట్రిలియన్ డాలర్ల మార్క్‌ను అధిగమిస్తుందన్నారు. జిడిపి కొత్త సిరీస్ పెట్టుబడిదారుల్లో నమ్మకాన్ని పెంచుతుందన్నారు..జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ డాక్టర్. వడ్డేపల్లి హనుమంతు తెలిపారు.

## కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ 2.లక్షల ఎంపీ నిధుల నుండి వేయించిన

### బోర్ కు మోటార్ పైపులు పిటింగ్ చేయించి ప్రారంభించిన: సర్పంచ్ మ్యాకాల స్వర్ణలత-సురేందర్ రెడ్డి





**విజేత, కోహెడ :** సిద్దిపేట జిల్లా కోహెడ మండలం తీగలకుంటపల్లి గ్రామంలో కురుమ సంఘం ఆరాధ్య దైవం బిరప్ప దేవాలయం వద్ద. సర్పంచ్ గెలవగానే బోర్ మోటార్ కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ నిధులతో వేయిస్తానని మాట ఇచ్చిన నేపథ్యంలో కేంద్రమంత్రి ఎంపీ నిధుల నుండి బోర్ వేయించి. మోటార్ పైపులు పంపించడంతో, తీగలకుంట పల్లి గ్రామ కురుమ సంఘం నాయకులు గ్రామ పంచాయతీ పాలకవర్గం తో కలిసి ప్రారంభించిన సర్పంచ్ మ్యాకాల స్వర్ణలత-సురేందర్ రెడ్డి..కేంద్రమంత్రి బండి సంజయన్న కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ రాగుల మహేష్, వార్డు సభ్యులు జాలిగం మనిషాసంపత్,తాడిచెట్టు అపర్ణరాజు,దయ్యాల స్వప్న మహేందర్,పెరుగు సంజీవరెడ్డి,రేవోజు శంకర్,యాటల మహేందర్, నక్క పరమేశ్వర్ రెడ్డి, కార్యదర్శి గౌతమ్, మాజీ సర్పంచ్ మ్యాకల చంద్రశేఖర్ రెడ్డి, పొన్నాల శంకర్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# హిందూ పండగలలో అత్యంత విశిష్టమైన పండగ హోలీ పండగ

**చిన్న పెద్ద అనే తేడా లేకుండా సంతోషంగా నిర్వహించే ఒకే ఒక్క పండగ హోళి పండగ..**

**పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కామ దహన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ**

**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** హిందూ పండగలు ఎన్ని ఉన్నప్పటికీ దేని విశిష్టత దానికే ఉంటుందని అందులో ముఖ్యంగా హోలీ పండగ కు ప్రత్యేక స్థానం ఉందని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ పేర్కొన్నారు. ఆదివారం రాత్రి నిజామాబాద్ పట్టణ ఆర్యవైశ్య సంఘం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన కామ దహన కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కామదేవునికి ప్రత్యేక పూజలు నిర్వహించి నగర ప్రజలు సుఖ సంతోషాలతో, సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని ఆయన కోరారు. మంగళవారం రోజున చంద్రగ్రహణం ఉండటం వల్ల కామ దహన కార్యక్రమాన్ని ప్రజలు సోమవారం రోజునే నిర్వహించుకుంటున్నారని కానీ పట్టణ ఆర్యవైశ్య సంఘం వారు ఒక రోజు ముందుగానే నిర్వహిస్తారని ఆయన తెలిపారు.





హోలీ పండగకు ప్రత్యేక స్థానం ఉందని, చిన్న పెద్ద అనే తారతమ్యం లేకుండా ప్రతి ఒక్కరు కలిసిమెలిసి ఐక్యంగా ఈ పండగను ఘనంగా జరుపుకుంటారని పేర్కొన్నారు. ముఖ్యంగా చిన్నారులకు హోలీ పండగ అంటే ఎంతో ఇష్టమని ఆయనన్నారు. రంగులు ఆడేటప్పుడు చిన్నారులు జాగ్రత్త వహించాలని వారి తల్లిదండ్రులు దగ్గరుండి పిల్లలను గమనించాలని కోరారు. ఈ హోలీ పండగను ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో ఆనందోత్సవాల మధ్య జరుపుకుంటారని ఎమ్మెల్యే తెలిపారు. అదేవిధంగా నిజామాబాద్ పట్టణ ఆర్యవైశ్య సంఘం వారు ప్రతీ సంవత్సరం కామ దహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తూ ఉంటారని ఇందులో తాను కూడా హాజరవుతానని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇందూరు ప్రజలకు హోలీ పండగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ ముక్కా దేవేందర్ గుప్తా, పాల్దే లక్ష్మీకాంతం, ఆర్య వైశ్య సంఘం పట్టణ అధ్యక్షులు ధన్ పాల్ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఇల్లెందుల ప్రభాకర్, కమిటీ సభ్యులు, మహిళా సంఘం కమిటీ సభ్యులు, వివిధ అనుబంధ సంస్థల, గల్లీ సంఘాల అధ్యక, కార్యదర్శులు, పట్టణ ఆర్యవైశ్య సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.

# టీడబ్ల్యూజేఎఫ్ నాయకుడి(జర్నలిస్ట్)పై దాడిని జర్నలిస్టులు, ప్రజా సంఘాలు ఖండించాలి

**టీడబ్ల్యూజేఎఫ్ రాజేంద్రనగర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి ఇలిటం బుచ్చన్న**



**విజేత, చేవెళ్ల :** చేవెళ్ల నియోజకవర్గం నేటి ధాత్రి దినపత్రిక జర్నలిస్ట్, టీడబ్ల్యూజేఎఫ్ చేవెళ్ల డివిజన్ ప్రచార కార్యదర్శి శివగల్ల శేఖర్ తో పాటు మరో విలేకరి నారాయణను నకిలీ విలేకరులు అంటు షాబాద్ మండల పరిధిలోని మిద్దేంగూడ మాజీ సర్పంచ్ భర్తతో పాటు ఆయన అనుచరులు అకారణంగా ఫిబ్రవరి 25వ తేదీన జరిగిన దాడిని టీడబ్ల్యూజేఎఫ్ రాజేంద్రనగర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి ఇలిటం బుచ్చన్న తీవ్రంగా ఖండించారు. జర్నలిస్టులపై దాడి జరిగిన సమాచారం అందుకున్న ఆయన ఆదివారం చేవెళ్లలో శేఖర్ నివాసంలో ఆయనను కలిసి పరామర్శించి దాడికి సంబంధించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈసందర్భంగా ఇలిటం బుచ్చన్న మాట్లాడుతూ.... జర్నలిస్టులపై ఇలాంటి దాడులు జరిగినప్పుడు ప్రజా సంఘాలు,జర్నలిస్టులంతా సమైక్యంగా ఖండించాలన్నారు. ఈ రాష్ట్రంలో జర్నలిస్టులకు రక్షణ కరువైందన్నారు.జర్నలిస్టుల రక్షణకై ప్రభుత్వం చట్టం తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు.సమాజంలో జరుగుతున్న అవినీతి అక్రమాలను వెలికి తీస్తూ నిజాలు రాస్తు ఎప్పటికప్పుడు ప్రజా సమస్యల పరిష్కరంకై వార్తలు రాస్తు ప్రజలకు అండగా నిలుస్తున్న విలేఖరులపై దాడులకు పాల్పడటం ఏమిటని ఆయన ప్రశ్నించారు.తమ అక్రమాలు ఎక్కడ బయటపడతాయోనని నకిలి విలేఖరులంటూ, డబ్బులు డిమాండ్ చేశారంటూ ఒక పథకం ప్రకారం షాబాద్ మండల్ మిద్దెంగూడ గ్రామ మాజీ సర్పంచ్ భర్త సుదర్శన్,ఆంధ్రప్రభ షాబాద్ విలేఖరి రమేష్, సుదర్శన్ అనుచరులు 10 మంది మట్టి మాఫియా మూకుమ్మడిగా విలేఖర్లపై దాడి చేయటం అమానుషమని ఆయన ఆందోళన వెలిబుచ్చారు. పత్రికలకు,పత్రికల్లో పని చేస్తున్న విలేకర్లకు ప్రతిష్టకు భంగం కల్గించే విధంగా నకిలీ విలేఖరులు అంటూ జరిగిన దాడులను తీవ్రంగా ఖండిస్తు, దాడి చేసిన నిందితులపై ఎస్సీ, ఎస్టీ అట్రాక్టీసీటీ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని ఆయన షాబాద్ పోలీసులను డిమాండ్ చేశారు.వాస్తవాలు తెలుసుకోకుండా కొంతమంది పనిగట్టుకొని తప్పుడు ప్రచారం చేస్తూ నకిలీ జర్నలిస్టులు అంటు సోషల్ మిడియాలో పోస్టులు పెట్టిన వారిపై, వార్త పత్రికలో తప్పుడు వార్త రాసిన విలేకరిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.జర్నలిస్టులపై జరిగిన దాడులను జర్నలిస్టులు,జర్నలిస్టు సంఘాలు,ప్రజాసంఘాలు ఖండించాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు. తనపై వాస్తవాలు తెలుసుకోకుండా సోషల్ మీడియాలో, వార్తపత్రికల్లో తప్పుడు ప్రచారం చేసిన వారిపై శేఖర్ పరువునష్టం దావా వేయనున్నట్లు తెలిపారు. మిద్దం గూడా గ్రామంలో కొన్నేలుగా జరుగుతున్న అక్రమ మైనింగ్ లో ప్రస్తుత సర్పంచ్ నర్సింలుకు వాటా ఉందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ కారణంతోనే శేఖర్, నారాయణకు పదేపదే ఫోన్ చేసి రాజీకి రావాలని, లేదంటే నేను పెట్టె కేసులు మీరు తట్టుకోలేరని బెదిరిస్తున్నట్టు ఆయన తెలిపారు. మిద్దెం గూడా సర్పంచ్ పై వెంటనే పోలీసులు చట్టపరమైన చర్యలు తీసుకొని ఆయనను పదవి నుండి తప్పించాలని బుచ్చన్న డిమాండ్ చేశారు. సర్పంచ్ నరసిములుపై జర్నలిస్టు సంఘాలతో కలిసి కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని ఆయన తెలిపారు.

# బీసీలకు ఎస్సీ ఎస్టీలగా ప్రత్యేక అట్రాసిటీ చట్టం అమలు చేయాలి

**టిఆర్ పి భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు రవి పటేల్**

**విజేత.జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి:** తెలంగాణ రాజ్యాధికార పార్టీ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ జిల్లా పార్టీ నాయకులతో కలిసి సోమవారం హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన మహా ధర్నాకు హాజరయ్యారు.బీసీలకు ఎస్సీ, ఎస్టీల మాదిరిగానే ప్రత్యేక అట్రాసిటీ చట్టం అమలు చేయాలని ఈ మహా ధర్నా పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ కార్యక్రమం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నఅధ్యక్షతన వేలాదిమంది సమక్షంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ ప్రొఫెసర్లు, మేధావులు మాట్లాడుతూ బీసీలపై జరుగుతున్న దాడులు, అన్యాయాలు, వివక్షపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రత్యేక చట్టం తీసుకురాకపోతే నిరంతర పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు.ఇటీవల కుమ్మరిలో జరిగిన దాడిని తీవ్రంగా ఖండించారు. బీసీల పట్ల ప్రభుత్వ వైఖరి, విపక్ష పార్టీల నిర్లక్ష్య ధోరణిపై ప్రశ్నించారు.బీసీలను కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే చూస్తున్న అగ్రకుల పార్టీల వైఖరిని తీవ్రంగా విమర్శించారు. మీడియా మాధ్యమాలతో మాట్లాడిన రవి పటేల్ భవిష్యత్తులో బీసీలు రాష్ట్ర పరిపాలనలో కీలక పాత్ర పోషిస్తారని, దానికి నాందిగా భూపాలపల్లి జిల్లా ముందుంటుందని అన్నారు. ప్రజాక్షేత్రంలో ప్రజలకు జరుగుతున్న అన్యాయాలను, రాజకీయ నాయకుల మోసపూరిత వాగ్దానాల వైఖరిని బహిర్గతంచేస్తామనితెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పిట్టల వెంకటేష్, జిల్లా ఉపాధ్యక్షుడు ఇనుగాల ప్రణయ్ రాజ్, జిల్లా నాయకులు మడతపల్లి టిఆర్పి పార్టీ వార్డు మెంబర్ గంధం సతీష్, మొగుళ్లపల్లి మండలం ఇంచార్జ్ భువనగిరి రాజేష్, మల్హార్ రావు మండల ఇంచార్జ్ మేడం సంతోష్ తదితరులు పాల్గొన్నారు.





# మల్లన్న, బీరప్ప గుడి అభివృద్ధికి విరాళాలు



**విజేత, చేవెళ్ల :** చేవెళ్ల మండలంలోని నాంచేరి గ్రామంలో మల్లన్న, బీరప్ప గుడి అభివృద్ధి కోసం స్థానిక ప్రజాప్రతినిధులు, దాతలు ముందుకు వచ్చారు. చేవెళ్ల మున్సిపల్ బీజేపీ అధ్యక్షుడు, 12వ వార్డు కౌన్సిలర్ అత్తెల్లి మనిషా అనంతరెడ్డి రూ.51 వేల విరాళాన్ని ఆలయ అభివృద్ధి నిధికి అందజేశారు. అలాగే చేవెళ్ల మాజీ ఎంపీపీ మల్ గారి విజయలక్ష్మి రమణారెడ్డి, డా. వైభవ్ రెడ్డి రూ.51 వేల విరాళాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధికి సహకరించిన దాతలను గ్రామస్తులు ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, దాతలు ఇదే విధంగా సహకరించాలని గ్రామ పెద్దలు ఆకాంక్షించారు.

# నిరుద్యోగులకు ఉపాధి కల్పనే ధ్యేయంగా జాబ్ మేళా

**సర్పంచ్**



**విజేత,రాయికోడ్ :** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం సింగీతం గ్రామ పంచాయతీ కార్యాలయంలో సోమవారం సర్పంచ్ కె.శ్రావణి నిరంజన్ ఆధ్వర్యంలో మండలంలోని నిరుద్యోగులకు ఉపాధి కల్పనే ధ్యేయంగా జాబ్ మేళాను నిర్వహించారు,ప్రముఖ సంస్థ పుస్కాల్ అగ్రిటెక్ లిమిటెడ్ కంపెనీలో అగ్రి రిటైల్ సేల్స్ ఆఫీసర్స్ మరియు ఇతర పోస్టులకు ఇంటర్,డిగ్రీ విద్యార్హతలు కలిగిన అభ్యర్థులకు కంపెనీ ప్రతినిధులు ఇంటర్వ్యూలు నిర్వహించారు.ఈ ఇంటర్వ్యూలో ఎంపికైన వారికి మా సంస్థ స్టోర్ లలో ఉద్యోగం కల్పిస్తామని ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ కె.శ్రావణి నిరంజన్ మాట్లాడుతూ ఈరోజు నిర్వహించిన జాబ్ మేళాకు అనూహ్య స్పందన వచ్చిందని సుమారు 30 నుండి 40 మంది గ్రామ మరియు పరిసర ప్రాంతాల యువత పాల్గొన్నారని అలాగే మున్ముందు కూడా నిరుద్యోగులకు ఉపాధి కల్పనే ధ్యేయంగా మరిన్ని ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు,కంపెనీల సహకారంతో జాబ్ మేళా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ నిరంజన్, ఉపసర్పంచ్ పీజీ మహేష్,వార్డ్ సభ్యులు ప్రభాకర్, యాదమ్మ,మొగులయ్య,ప్రశాంత్,టి.మొగులయ్య, యువకులు,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# హోలీ శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపీ నామ

**చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక హోలీ – మాజీ ఎంపీ నామ.**



**విజేత ఖమ్మం ప్రతినిధి :** రంగుల పండుగ హోలీ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్షనేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు హృదయపూర్వక శు భాకాంక్షలు తెలిపారు. హోలీ పండుగ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక అని తెలిపారు. పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని రసాయనాలతో తయారైన హానికర రంగులను ఉపయోగించకుండా సహజసిద్ధమైన రంగులతో హోలీ జరుపుకోవాలని ప్రజలకు సూచించారు. సమాజంలో ఐక్యత, స్నేహభావం, పరస్పర గౌరవాన్ని పెంపొందించే ఉత్సవంగా హోలీ నిలవాలని ఆయన ఆకాంక్షించారు. గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణాల వరకు ప్రతి ఇంటిలో ఆనందం వెల్లివిరియాలని కోరుకున్నారు. మన సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని గుర్తు చేస్తూ, వాటి విలువలను భావి తరాలకు అందించేలా పిల్లల్లో అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందని తెలిపారు. హోలీ పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో సంతోషాలు, సంబరాలు నింపాలని నామ కోరుకున్నారు.

# పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు అందజేత

**అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు శనిగరపు రాజేందర్**





**విజేత ,గణపురం :** గణపురం మండల కేంద్రంలోని అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు శనిగరపు రాజేందర్ ఆధ్వర్యంలో జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేసు సతీష్ ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్, అప్పయ్య పల్లి సర్పంచ్ ఎలుక పెల్లి రమేష్ పాల్గొని 10వ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష ప్యాడ్, పరీక్ష సామాగ్రి అందించడం జరిగింది. గత ఐదు సంవత్సరాలుగా ప్యాడ్ లు అందిస్తున్న మండల అధ్యక్షులు శనిగరపు రాజేందర్ నుఉపాధ్యాయ బృందం నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు తిక్క సంపత్, ఉపసర్పంచ్ ఓరుగంటి కృష్ణ ,అంబేద్కర్ సంఘ వ్యవస్థాపక సభ్యులు కట్ల శంకరయ్య, ఉపఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు ఆరు ముళ్ళ ఎల్ల స్వామి, దూడపాక దుర్గయ్య, డీలర్ దూడపాక శ్రీనివాస్ , సిలువేరు ఉదయాకర్, ఉపాధ్యాయులు సరిత,రమేష్, రాంబాబు,రమేష్ , అంబేద్కర్ యువజన సంఘం నాయకులు కొంపెల్లి సాంబయ్య, పెండేలా తిరుపతి, శివ పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన గ్రామ సర్పంచ్

**బాదావత్ నీలా సైదులు**



**విజేత మరిపెడ :** మరిపెడ మండలం, గిరిపురం గ్రామం లోని అంగనవాడి -2 కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ బాదావత్ నీలా సైదులు, సూపర్వైజర్ రాణి మరియు కార్యదర్శి లావణ్య గార్లు కలిసి తనిఖీ చేసి పిల్లలకు అందిస్తున్న పౌష్టికాహారం, హాజరు నమోదు, పరిశుభ్రత, మౌలిక సదుపాయాలు విద్యా కార్యక్రమాలు వంటి అంశాలను సమీక్షించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం గర్భిణీ స్త్రీలకు అందుతుందనే అంశాన్ని పరిశీలించారు.మరింత మెరుగుదలకు అవసరమైన సూచనలు చేశారు. పిల్లల ఆరోగ్యం మరియు అభివృద్ధి విషయంలో ఎలాంటి లోపాలు ఉండకూడదని సంబంధిత సిబ్బందికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ పట్ల రాధ, సిబ్బంది ఉమా,మాజీ ఉపసర్పంచ్ సుమలత,గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నారులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయశీలో ఆధునిక పద్ధతులపై రైతులు శిక్షణా కార్యక్రమాలు జయప్రదం చేయాలి

**నల్లు సుధాకర్ రెడ్డి ఆత్మ కమిటీ చైర్మన్**



**విజేత మరిపెడ :** వ్యవసాయ రంగంలో ఆధునిక పద్ధతులు అవలంబించే శిక్షణా కార్యక్రమాలను రైతులు ఉపయోగించుకోవాలని ఆత్మ కమిటీ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారు మరిపెడ డివిజన్ వ్యవసాయ కార్యాలయంలో అదనపు వ్యవసాయ సంచాలకులు విజయచంద్ర అధ్యక్షతన జరిగిన ఆత్మ కమిటీ సమావేశంలో సుధాకర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ కమిటీ ఆత్మ కమిటీ ఆధ్వర్యంలో 5,6, 7 తేదీలలో ఆయా మండలాలలో రైతులకు రెండు రోజులపాటు వ్యవసాయ రంగంలో ఆధునిక పద్ధతులు అవలంబించే విధానాలపై వ్యవసాయాన్ని నిపుణులచే శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నందున రైతాంగం ఉపయోగించుకోవాలని, రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం వినూత్నమైన కార్యక్రమాలను చాపడుతూ దళారీ వ్యవస్థ లేని మార్కెటింగ్ విధానాన్ని కూడా సమర్ధవంతంగా నిర్వహిస్తూ, రైతాంగానికి వ్యవసాయం లాభసాటిగా మార్చే విధంగా చర్యలు చేపడుతుందని సూచించారు. ఈ సమావేశంలో వ్యవసాయ అధికారులు వీరాసింగ్, నరసింహారావు, వాహిని, చాయరాజ్, వినయ్ కుమార్ ,భాస్కర్, డైరెక్టర్స్ బొడ్డుపల్లి వెంకన్న కాలం శ్రీనివాస్ రెడ్డి చందులాల్, వెంకట్ రెడ్డి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# సబ్సిడీ పై డ్రోన్స్ దరఖాస్తులకు ఆహ్వానం

**విజేత, పెద్ద శంకరంపేట్:** పెద్ద శంకరంపేట్ లో స్వయం సహాయక సంఘాలకు ఎస్ హెచ్ జి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు పి ఏ సి ఎస్ రైతు ఉత్పత్తి సంఘాలకు ఎఫ్ పి ఓ రాయితీపై 4 లక్షల వరకు డ్రోన్స్ సరఫరా చేయబడును. ఆసక్తి గల సంఘాలు నగదు డి డి ని తీసి దరఖాస్తు చేసుకోగలరు... వివరాలకు వ్యవసాయ శాఖా శంకరంపేట్ సంప్రదించగలరు.

# రామకోటి ఆధ్వర్యంలో గోటి తలంబ్రాల కార్యక్రమం

**పుల్లూరు త్రికుటేశ్వరాలయం నుండి భద్రాచలానికి తలంబ్రాలు**

**గోటి తలంబ్రాలను కలశాలతో బజనలతో ఊరేగింపు**

**రామయ్య కళ్యానానికి తలంబ్రాలు వెళ్లడం అదృష్టమన్న భక్తులు**



**విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా పుల్లూరు గ్రామంలోని త్రికుటేశ్వరాలయంలో భద్రాచల రాములోరి కళ్యానానికి అందించే గోటి తలంబ్రాల కార్యక్రమం కోటి తలంబ్రాల దీక్ష సోమవారం ఘనంగా నిర్వహించారు. శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు భద్రాచలం నుండి తీసుకొచ్చిన గోటి తలంబ్రాలు కలశాలలో నింపి రామనామ స్మరణ చేసుకుంటూ పురవీధుల గుండా కాషాయ జెండాలు కలశాలతో భారీ ర్యాలీతో దేవాలయానికి చేరుకొని వడ్లను ఓలిచే కార్యక్రమాన్ని ప్రారంభించారు.రామకోటి రామరాజు భక్తులచే 3గంటల పాటు రామనామ స్మరణ చేయిస్తూ గోటితో వడ్లను ఓలిచి తలంబ్రాలుగా మార్చారు.భక్తులు అక్కడే రామకోటి రామరాజుకు అందజేశారు. 4సారి కళ్యానానికి 3క్వింటాల గోటి తలంబ్రాలు తెలంగాణ రాష్ట్రం నుండి అందిస్తూన్నామని రామకోటి రామరాజు తెలిపారు.మేము భద్రాచలం వెళ్లలేక పోయిన కూడా, మేము ఓలిచే తలంబ్రాలు భద్రాచల కళ్యానానికి వెళ్లడం ఎన్నో జన్మల పుణ్యఫలం అన్నారు. ఇంతటి అదృష్టాన్ని కలగజేసిన రామకోటి రామరాజు ఆలయ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో దేవాలయం నిర్వాహలు బాలకిషన్,భక్త బృందం సభ్యులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రజలకు హోళీ శుభాకాంక్షలు

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**



**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** హోలీ పండుగను పురస్కరించుకుని కలెక్టర్ ఇలా త్రిపాఠి జిల్లా ప్రజలకు హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. రాగద్వేషాలకు అతీతంగా అందరినీ ఒక్కచోట చేర్చే ఈ హోలీ పండుగ ప్రజలందరి జీవితాలలో సంతోషపు వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. జిల్లా ప్రజలు ఆనందోత్సాహాలతో హోలీ పండుగ జరుపుకోవాలని అభిలాషించారు. సహజ రంగులను వినియోగిస్తూ సంప్రదాయబద్ధంగా హోలీ నిర్వహించుకోవాలని హితవు పలికారు.

# హోళి పండుగకు మద్యం షాప్ లు బంద్

**నిజామాబాద్ పోలీస్ కమీషనర్ పి.సాయి చైతన్య**



**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** హోలీ పండుగ నేపథ్యంలో శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకొని పండుగ రోజు వైన్స్ షాపులు మూసి ఉంచాలని నిజామాబాద్ పోలీస్ కమీషనర్ పి. సాయి చైతన్య ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ పరిధిలో గల అన్ని గ్రామాలలో సెక్షన్ 20(1) తెలంగాణ ఎక్సైజ్ యాక్ట్ 1968 ప్రకారంగా కామ దహనము, హోలీ పండుగ నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా శాంతిభద్రతలను దృష్టిలో ఉంచుకొని ముందస్తు చర్యలలో భాగంగా జిల్లాలో గల కళ్ళు దుకాణాలు, కల్లు డిపోలు, ఐ.ఎమ్.ఎల్ (ఎ4) షాప్స్, 2-బి బార్స్, క్లబ్బులు, టిడి-1, సిఎస్ - 2 మొదలగునవి ఈ నెల 3 వ తేదీ సాయంత్రం 6 గంటల నుంచి ఈ నెల 5వ తేదీ ఉదయం 6 గంటల వరకు మూసి ఉంటాయని ప్రజలకు తెలియజేశారు.

# జేసీబీతో ఇంటిని కూల్చివేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

బాధితులు రిటైర్డ్ టీచర్ తీగల నర్సింలు



**విజేత,పాపన్నపేట :** పాపన్నపేట మండల పరిధిలోని యూసుఫ్ పేట గ్రామంలో తన నివాసయోగ్యమైన ఇంటిని జేసీబీతో కూల్చిన వారిపై చర్యలు తీసుకోవాలని బాధితులు తీగల నర్సింలు జిల్లా పోలీసు సూపరింటెండెంట్, జిల్లా పంచాయతీ అధికారి, పాపన్నపేట పోలీసు స్టేషన్ లో పిర్యాదు చేసినట్లు తెలిపారు. సోమవారం ఉదయం 2 గంటల ప్రాంతంలో జేసీబీ తో అక్రమంగాఇంటిని కూల్చారని సీసీ ఫుటేజ్ లను పరిశీలించి, నిందితులను పట్టుకొని చట్టపరమైన చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని నర్సింలు విజ్ఞప్తి చేశారు.

# భద్రాచల సీతారాముల కల్యాణ కోటిగోటి తలంబ్రాలు

జిల్లా కలెక్టర్ ఎస్పీ ని ఆహ్వానించిన రామదాసు భక్తి మండలి





**విజేత, గణపురం :** గణపురం మండలం చెల్పూర్ గ్రామం లో గత తొమ్మిది సంవత్సరాలుగా అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న భద్రాచల సీతారాముల కళ్యాణ కోటిగోటి తలంబ్రాల కార్యక్రమం ఈ పది వసంతాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా భూపాలపల్లి పట్టణం సుభాష్ కాలనీ రామాలయంలో విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ భూపాలపల్లి వారితో సంయుక్తంగా శ్రీరామదాసు భక్తమండలి చెల్పూర్ భూపాలపల్లి వారు ఈ శుక్రవారం సాయంత్రం సామూహిక వడ్లవలుపు రాముని పిలుపు కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఐఏఎస్ , జిల్లా ఎస్పీ శ్రీ ఎస్ సంకీర్త్, డీఎస్పీ సంపత్ రావు, టౌన్ సిఐ నరేష్, ఎస్ఐ ఎం సాంబమూర్తి, ఎమ్మార్వో శ్రీనివాస్ ,సింగరేణి జిఎం ను మర్యాదపూర్వకంగా కలిసి కార్యక్రమానికి ఆహ్వానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో రామదాసు భక్త మండలి వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ రామదాసు తిరుపతి, బజరంగ్దళ్ జిల్లా అధ్యక్షులు శ్యామ్ లాల్, జెన్కో హెచ్ఆర్ మధుసూదన్ రెడ్డి, సభ్యులు కేతం నరేష్ కిరణ్ రెడ్డి పాల్గొనడం జరిగింది.

# దుద్దిల్ల శ్రీపాదరావు 89వ జయంతి వేడుకలు



**విజేత ,జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** భూపాలపల్లి మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపాలిటీ చైర్మన్ బుర్ర కొమురయ్య గౌడ్,వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్ ఆధ్వర్యంలోదుద్దిల్ల శ్రీపాదరావు 89వ జయంతి వేడుకలను మున్సిపాలిటీ కార్యాలయంలో జరపడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కౌన్సిలర్స్ఆఫీసర్లు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఒక లక్ష్యంతో చదవాలి

జీవితంలో స్థిరపడడానికి నిరంతరం కృషి చేయాలి

మోటివేషనల్ స్పీకర్ శ్రీపాద రామ్ మదునూరి



**విజేత గజ్వేల్ :** మర్కుక్ మండలం పాములపర్తి పిఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం రోజు జాతీయ,అంతర్జాతీయ ప్రముఖ నిపుణులచే ఉపన్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ శ్రీపాద రామ్ మదునూరి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్,కె లతి సైదా అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పిఆర్ టియు సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ఆదరాసుపల్లి శశిధర్ శర్మ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీపాదరావు మాట్లాడుతూ విద్యార్థులు ఒక లక్ష్యంతో చదవాలని,జీవితంలో స్థిరపడడానికి నిరంతరం కృషి చేయాలని,ప్రతి విద్యార్థి సోమరితనాన్ని వీడి పట్టుదలతో కృషి చేస్తే ఉన్నత శిఖరాలకు చేరవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని,ఉపాధ్యా యులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి గుమ్మడి మధుసూదన్ రాజు ముదిరాజ్



**అక్షర విజేత, కుత్బుల్లాపూర్ :-** కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన, జీడిమెట్ల 132వ డివిజన్ తెలంగాణ ఉద్యమ నాయకుడు మరియు బీఆర్ఎస్ పార్టీకి గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శిగా సేవలందించిన గుమ్మడి మధుసూదన్ రాజు ముదిరాజ్ అధికారికంగా కాంగ్రెస్ పార్టీలో చేరారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి సమక్షంలో, కాంగ్రెస్ ప్రజాపాలన కార్యక్రమాలపై ఆకర్షితులై ఆయన బీఆర్ఎస్ పార్టీని వీడారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు కొలను హనుమంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకుని, పార్టీ కాండువా కప్పుకున్నారు. అనంతరం, మల్కాజ్గిరి ఇంచార్జ్ మైనంపల్లి హనుమంతరావుని మర్యాదపూర్వకంగా కలిసారు. పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని గుమ్మడి మధుసూదన్ రాజు స్పష్టం చేశారు. తెలంగాణ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే తన లక్ష్యమని తెలిపారు. ఈ పరిణామం మల్కాజ్గిరి మరియు కుత్బుల్లాపూర్ ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీకి మరింత బలం చేకూర్చుతుందని స్థానిక నాయకులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు.

# 6నెలలకు ఒకసారి రక్తదానం చేయడం వల్ల మనిషి ఆరోగ్యంగా ఉంటాడు








అదనపు జిల్లా జడ్జి ప్రవీణ్ కుమార్.

ఇబ్రహీంపట్నం కోర్టులో రక్తదాన శిబిరం.

**విజేత, ఇబ్రహీంపట్నం :-** ఇబ్రహీంపట్నం కోర్టులో బార్ అసోసియేషన్, ఇబ్రహీంపట్నం మండల లీగల్ సర్వీస్ కమిటీ సంయుక్తంగా నిర్వహించిన రక్తదాన శిబిరంలో అదనపు జిల్లా జడ్జి ప్రవీణ్ కుమార్ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తలసీమి అనే జెనెటిక్ డిసార్డర్ తో బాధపడుతున్న చిన్నారులకు కొన్ని రోజులు జీవితాన్ని ప్రసాదించడం, ప్రతి ఒక్కరూ ఆరు నెలలకు ఒకసారి రక్తదానం చేయడం వల్ల కొత్త రక్తం ఏర్పడి మనిషి ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. బార్ అసోసియేషన్ ఇబ్రహీంపట్నం అధ్యక్షులు ముద్దం వెంకటేశం మాట్లాడుతూ మనం ఇచ్చే ప్రతి రక్తం బొట్టు ఒకరి జీవితం నిలబెడుతుందని, మనం ఇచ్చే ఈ రక్తం సక్రమంగా ఉపయోగపడే విధంగా ఈ సిక్లే సెల్ సొసైటీ కృషి చేస్తుందని, వీలైనంత ఎక్కువ మంది రక్తం దానం చేసి తలసేమియా అనే జెనెటిక్ డిసార్డర్ బాధపడుతున్న చిన్నారులకు బాసటగా ఉందామని వాళ్ళ జీవన ప్రమాణ స్థాయిని పెంచేందుకు కృషి చేద్దామని, అదేవిధంగా మొత్తం 44 మంది రక్తదానం చేశారని, ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. సిక్లే సెల్ సొసైటీ ప్రతినిధి దుర్గ మాట్లాడుతూ మాసంస్థ ద్వారా 4750 మంది చిన్నారులకు ఉచితంగా మేము సేకరించిన రక్తాన్ని అందించి వారి జీవన ప్రమాణ స్థాయిని పెంచేందుకు కృషి చేస్తున్నామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఏసిపి రాజు, ఇబ్రహీంపట్నం సీఐ మహేందర్ రెడ్డి, యాచారం సీఐ నందీశ్వర్ రెడ్డి పాల్గొని రక్తాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో అదనపు సీనియర్ సివిల్ రీటా లాల్ చందు, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అరిగె శ్రీనివాస్ కుమార్, ఉపాధ్యక్షులు వై భాస్కర్, లైబ్రరీ సెక్రెటరీ నిట్టు పాండు, ఎగ్జిక్యూటివ్ మెంబర్ రామకృష్ణ, న్యాయవాదులు రఘునందన్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, అంజన్ రెడ్డి, అశోక్, జేపీ మహేందర్, రవీందర్ రెడ్డి, సుభాష్ చంద్ర రెడ్డి, శ్రీనాథ్ రెడ్డి, బిక్షపతి, గణేష్, నారాయణరెడ్డి, శ్రీశైలం, ఇతర న్యాయవాదులు, శ్రీఇందు కాలేజి ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ తదితరులు పాల్గొన్నారు.

# వెలుగుమట్ల లో అర్హులైన పేదలకు ఇళ్లు ఇస్తాం

అభివృద్ధి కి మారుపేరు తుమ్మల

ప్రతిపక్షాలు తుమ్మల పై బురద చల్లే ప్రయత్నం చేయడం తగదు

ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టినా ప్రతిపక్షాల తీరు మారలేదు

విలేకరుల సమావేశంలో మాజీ కార్పొరేటర్ నరసింహారావు,

మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రాధా కిషోర్ ,జిల్లా కాంగ్రెస్

నాయకులు సాదు రమేష్ రెడ్డి





**విజేత ఖమ్మం ప్రతినిధి :-** జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్. వెలుగుమట్లలోని భూదాన్ భూములలో ఇల్లు కోల్పోయిన అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందని రాష్ట్ర ఓ బి సి సెల్ ఉపాధ్యక్షులు మాజీ కార్పొరేటర్ వడ్డెబోయిన నరసింహారావు ,ఖమ్మం అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మానుకొండ రాధా కిషోర్ జిల్లా కాంగ్రెస్ నాయకులు సాదు రమేష్ రెడ్డి పేర్కొన్నారు సోమవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, అభివృద్ధి ప్రథాత అయిన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పై ప్రతిపక్షాలు బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని అభివృద్ధి అంటేనే తుమ్మలన్నీ గుర్తు చేశారు. మచ్చలేని నాయకుడుగా తుమ్మల ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని ప్రతిపక్షాలు ఆవాకుల చావాకుల పేలితే సహించేది లేదన్నారు. వెలుగుమట్లలోని భూదాన్ భూములలో అక్రమార్కులు దళారులు పేదవారి దగ్గర డబ్బులు తీసుకొని అక్రమంగా ప్లాట్లు కట్టబెట్టారని దళారులు సొమ్ము చేసుకున్నారని అన్నారు. అర్హులైన పేదలకు న్యాయం చేకూర్చాలని ప్రభుత్వం భావిస్తుందన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు 1983 నుంచి రాజకీయాలలో మచ్చలేని నాయకునిగా ఎదిగారని ఈ రాజకీయ పార్టీలో ఉన్న నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చారని గుర్తు చేశారు. నాడు కేటీఆర్ , అజయ్ కుమార్ లు మంత్రులుగా ఉండి భూదాన్ భూముల్లో నిరుపేదలకు పట్టాలు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. ప్రభుత్వ ఆస్తులు ప్రజల ఆస్తులు కాపాడడం ప్రభుత్వ ధ్యేయమన్నారు. కేటీఆర్ ఖమ్మం వచ్చి రోడ్ షో చేసి వెళ్లారని విమర్శించారు. రెవెన్యూ అధికారుల ద్వారా సర్వే చేయించి అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు మాజీ కౌన్సిలర్ బెదడ సత్యనారాయణ, దొడ్డా అశోక్,తాళ్లూరి హనుమంతరావు, జిల్లా మైనారిటీ అధ్యక్షులు సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సయ్యద్ గౌస్ లు పాల్గొన్నారు.

# ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా 10వ తరగతి పరీక్షలకు హాజరు కావాలి







జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

విద్యార్థులు సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

గత సంవత్సరాల ప్రశ్నా పత్రాలతో టెస్ట్ లు రాసి విద్యార్థులు ప్రాక్టీస్ చేయాలి.

పదవ తరగతి విద్యార్థులకు భక్త రాందాస్ కళాక్షేత్రంలో నిర్వహించిన మోటివేషన్ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్.

**విజేత ఖమ్మం ప్రతినిధి :** ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా 10వ తరగతి పరీక్షలకు హాజరు కావాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. పదవ తరగతి చదివే ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల కోసం స్థానిక శ్రీ భక్త రామదాసు కళాక్షేత్రంలో ఏర్పాటు చేసిన మోటివేషన్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొని కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.

**ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ** జీవితంలో పదవ తరగతికి చాలా ప్రాముఖ్యత ఉందని, విద్యార్థులు ఎటువంటి ఒత్తిడి లేకుండా పరీక్షలకు హాజరు కావాలని, మనం భయపడితే చదివింది కూడా మర్చిపోతామని, పరీక్షలకు మరో 2 వారాల గడువు ఉందని, ఉన్న సమయాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. భయపడితే మనకు ఉన్న సమయాన్ని సరిగ్గా వాడుకోలేమన్నారు. మనం నమ్మకంగా ఉంటూ పరీక్షలకు హాజరైతే మంచి ఫలితాలు వస్తాయని అన్నారు. నెల రోజుల పాటు పదవ తరగతి పరీక్షలు ఉంటాయని, విద్యార్థులు ఫోకస్ తో ప్రిపేర్ ఐతే మెరుగైన ఫలితాలు సాధించవచ్చని కలెక్టర్ తెలిపారు. విద్యార్థులు వీలైనంత వరకు గత సంవత్సరాలలో వచ్చిన ప్రశ్న పత్రాలకు సొంతంగా పరీక్ష రాసి పరీక్షించుకోవాలని అన్నారు. విద్యార్థులు ఎన్ని ప్రాక్టీస్ టెస్ట్ లు రాస్తే అంత మెరుగ్గా ఫైనల్ ఎగ్జామ్ లో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధిస్తారని అన్నారు. ఒలంపిక్ క్రీడాకారులు ఎలాగైతే ప్రతి రోజూ ప్రాక్టీస్ చేస్తారో, అదే విధంగా మనం పాఠ్యాంశాల పునశ్చరణతో పాటు ప్రాక్టీస్ పరీక్షలు అధికంగా రాయాలన్నారు. విద్యార్థులు తాము ఏ సబ్జెక్టులో వీక్ ఉన్నామో తెలుసుకొని అధిగమించేందుకు కొంత అధిక సమయం కేటాయించాలని కలెక్టర్ తెలిపారు. పరీక్షల సమయంలో విద్యార్థులు నిద్రలేకుండా ఎట్టి పరిస్థితుల్లో ఉండవద్దని, ప్రతి రోజు కనీసం 6 నుంచి 7 గంటల పాటు మంచి నిద్ర ఉండాలని కలెక్టర్ తెలిపారు. ఎండలు పెరుగుతున్న నేపథ్యంలో బయట ఆహారం తీసుకోవద్దని, బయట ఎక్కువ తిరగవద్దని, మంచినీరు తగినంత త్రాగాలని కలెక్టర్ సూచించారు. అనంతరం మిత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి చదివే విద్యార్థిని, విద్యార్థులకు ఎగ్జామ్ కిట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారిణి చైతన్య జైని, మోటివేషన్ స్పీకర్ గంపా నాగేశ్వర రావు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య బలోపేతంలో యువతే కీలకం








ఘనంగా ఖమ్మం జిల్లా స్థాయి 'యువ మాక్ పార్లమెంట్' ఉత్సాహం

మహిళలలు అన్నిరంగంలో రాణించాలి జిల్లా మహిళా ప్రాంగణ సంక్షేమ అధికారి వేల్పుల విజేత పిలుపు.

**విజేత ఖమ్మం ప్రతినిధి :** దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని, అపారమైన మేధోసంపత్తి కలిగిన యువత చదువు, ఉద్యోగాల తో పాటు రాజకీయాల వైపు, నాయకత్వం వైపు అడుగులు వేయాలని వక్తలు పిలుపునిచ్చారు. ఖమ్మం నగరంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల వేదికగా జరిగిన జిల్లా స్థాయి యువ పార్లమెంట్ (డిస్ట్రిక్ట్ యూత్ పార్లమెంట్ ) పోటీలు అత్యంత ఉత్సాహభరితంగా సాగాయి. పార్లమెంటరీ విధానాలపై అవగాహన ఈ కార్యక్రమంలో విద్యార్థులు పార్లమెంట్ సభ్యులుగా మారి, సభా మర్యాదలను పాటిస్తూ దేశం ఎదుర్కొంటున్న ప్రస్తుత సమస్యలపై చర్చించారు. ప్రశ్నలు అడగడం, సమాధానాలు చెప్పడం, బిల్లులపై చర్చ వంటి అంశాల్లో తమ ప్రతిభను చాటారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో పార్లమెంట్ పనితీరు, చట్టాల తయారీ ప్రక్రియపై యువతకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యం. దేశ అభివృద్ధిలో యువత పాత్ర కీలకమైనదాని కార్యక్రమ ముఖ్య అతిథి పాల్గొన్న జిల్లా మహిళా ప్రాంగణ సంక్షేమ అధికారినీ వేల్పుల విజేత అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కేవలం ఓటు వారు వేయడమే కాకుండా, దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. సమస్యలను ప్రశ్నించే తత్వం, విశ్లేషణాత్మక ఆలోచనలు యువతను ఉత్తమ నాయకులుగా తీర్చిదిద్దుతాయనీ కొనియాడారు ప్రజాస్వామ్య రక్షణ కోసం రాజ్యాంగ విలువలపై అవగాహన పెంచుకోవడం ద్వారానే పటిష్టమైన ప్రజాస్వామ్యాన్ని నిర్మించగలం. రాష్ట్ర, జాతీయ స్థాయికి ఎంపిక ఈ జిల్లా స్థాయి పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 5 గురినీ ప్రథమ స్థానం ఎం అఖిల, ద్వితీయ స్థానం లావణ్య, తృతీయ స్థానం ఎం డి నదియా హసీన్, 4వ స్థానం పి హనుమంత్, 5వ స్థానం ఎస్ కె హుస్సేన్ బీ విజేతలను రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేశారు. మరో 5 గురు ప్రతిభ సర్టిఫికేట్ అందజేశారు. మరో ముఖ్యఅతిథి 36 వ డివిజన్ కార్పొరేటర్ పసుమర్తి రామ్మోహన్ రావు మాట్లాడుతూ రాజకీయాల్లోకి రావడం ద్వారానే నిజాయితీ గల నాయకుడు తయారు అవుతారని అన్నారు. ఖమ్మం రాష్ట్ర స్థాయిలో గెలుపొందిన వారిని జాతీయ స్థాయి యువ మాక్ పార్లమెంట్ (నేషనల్ యూత్ పార్లమెంట్ ) కు ఎంపిక చేస్తారనీ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బానోత్ రెడ్డి తెలిపారు. ప్రతినిధులు దేశ రాజధాని ఢిల్లీలో తమ గళాన్ని వినిపించే అవకాశం లభిస్తుంది. వికాసిత్ భారత్ ప్రోగ్రామ్ ఆఫీసర్ భాను చందర్ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బానోత్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ ఏ జె రామారావు, ఐ క్యూ ఎ సి కో ఆర్డినేటర్ అసోసియట్ ప్రొఫెసర్ ప్రవీణ్, జ్యూరీ సభ్యులు రాజనీతి శాస్త్ర అధ్యాపకులు బి వెంకటేశ్వర రెడ్డి, ఎస్ ఆర్ అండ్ బిజీ ఎన్ ఆర్ అధ్యాపకులు డాక్టర్ డి ధనమూర్తి, రాజనీతి శాస్త్ర అధ్యాపకులు రవి వర్ధన్, జ్యూరీ సభ్యులు తెలుగు అధ్యాపకులు వెంకటరమణ, మోటివేషనల్ స్పీకర్ తాటిపల్లి సుధీర్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ శ్యామల దేవి, రాంకుమార స్వామి, కళాశాల అధ్యాపకులు చేకూరి రమేష్ అసోసియేట్ ప్రొఫెసర్ బొంద్యాల నాయక్ రాజనీతి శాస్త్ర అధ్యాపకులురాలు డాక్టర్ ఎ చరిత్ర అద్దేపల్లి, అధ్యాపకులు పగిడిపల్లి వెంకటేశ్వర్లు, రవిశంకర్ , విద్యార్థినులు మరియు జిల్లా యువజన అధికారులు పాల్గొన్నారు. విజేతలను అభినందిస్తూ, వారు జాతీయ స్థాయిలో కూడా రాణించాలని వారు ఆకాంక్షించారు.

# పార్టీలకు అతీతంగా తాండూరును అభివృద్ధి చేసుకుందాం







తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి
నూతన తాండూర్ మున్సిపల్ చైర్మన్ నీరజ బాల్ రెడ్డి,
చైర్మన్ వైస్ చైర్మన్ అబ్దుల్ రజాక్
శుభాకాంక్షలు వెల్లువ

**విజేత తాండూరు :** తాండూర్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో నూతన మున్సిపల్ చైర్‌పర్సన్ బాధ్యతల స్వీకరణ కార్యక్రమంలో పాల్గొని, మున్సిపల్ చైర్‌పర్సన్ పట్లోళ్ల నీరజ బాల్ రెడ్డి , వైస్ చైర్మన్ అబ్దుల్ రజాక్, కౌన్సిలర్ లకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి

**ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ...**

ప్రజలు విశ్వాసంతో తాండూరు పట్టణంలో కాంగ్రెస్ పార్టీకి మెజార్టీ స్థానాలు ఇచ్చారు. గత రెండేళ్లుగా ఎమ్మెల్యేగా చేసిన పనితీరును చూసి ఓటు వేయాలని కోరగా ప్రజలు పూర్తిగా మాకు మద్దతుగా నిలిచారు. ఎన్నో కుట్రలు జరిగినప్పటికీ కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆశీర్వదించారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా చైర్‌పర్సన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు కృషి చేస్తారని నాకు పూర్తి విశ్వాసం ఉంది. ఎన్నికల వరకు మాత్రమే రాజకీయాలు, అనంతరం తాండూర్ అభివృద్ధే మా ఎజెండా.

**తాండూర్ అభివృద్ధిపై కీలక వ్యాఖ్యలు:**

ఎన్నికల సమయంలో ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని, వాటి పరిష్కారానికి సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేశాం. త్రాగునీటి సమస్యపై ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లడంతో కాగ్న వాటర్ సరఫరా, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థపై ముఖ్యమంత్రి గారే పరిగి సభలో మాటిచ్చారు. తాండూర్ ఎమ్మెల్యేగా నేను మాట్లాడిన దానికంటే చేసిన అభివృద్ధి ప్రజల ముందే కనిపిస్తుంది. మాజీ ఎమ్మెల్యే సొంత మండలంలోనే అభివృద్ధి స్పష్టంగా కనిపిస్తోంది, విమర్శలు చేసే వారు వాస్తవాలను గుర్తించాలి.

**రాజకీయ ప్రత్యర్థులపై స్పందన:**

గత ఎమ్మెల్యే కరోనా పేరుతో అభివృద్ధి జరగలేదని చెప్పడం సరికాదని అప్పుడు మీ సొంత అభివృద్ధి ఎలా జరిగిందో ప్రజలకు వివరించాలి. ప్రజలు ఇచ్చిన ఐదేళ్ల అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటామని, అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తామని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల ఫలితాలతో మాజీ ఎమ్మెల్యే టీజర్, సినిమాతో పాటు ఆయన సినిమా టాకీస్ కూడ బంద్ అయ్యింది. చివరిగా గ్రామ పంచాయతీ మరియు మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది. ఇప్పుడు రాజకీయాలు చేసే సమయం కాదు అభివృద్ధిపై పూర్తి స్థాయిలో దృష్టి పెట్టే సమయమని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి స్పష్టం చేశారు. అనంతరం మున్సిపల్ కార్మికులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ మధుసుదన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ విశ్వనాథ్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, సీనియర్ నాయకులు అబ్దుల్ రాహుఫ్, పట్లోళ్ళ నర్సింలు, నయీం అప్పు, మహిళ నాయకురాలు మమత, మాధవి, ప్రభావతి తో పాటు తాజామాజీ పలువురు కౌన్సిలర్ లు, నాయకులు పాల్గొన్నారు.

# కుత్బుల్లాపూర్ తహసీల్ కార్యాలయంలో ఏసీబీ వల
# రూ.20 వేలు లంచం డిమాండ్ చేసిన వీఆర్వో అరెస్ట్



**అక్షర విజేత, కుత్బుల్లాపూర్ :-** కుత్బుల్లాపూర్ తహసీల్ కార్యాలయంలో పనిచేస్తున్న జూనియర్ అసిస్టెంట్, ఇన్‌చార్జ్ గ్రామ పాలన అధికారి వీఆర్వో గా ఉన్న జి. గణేష్‌ను లంచం కేసులో ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.ఏసీబీ వర్గాల వివరాల ప్రకారం, కుటుంబ సభ్యుల సర్టిఫికేట్ జారీ చేయడానికి బాధితుడి నుంచి మొత్తం రూ.20,000/- లంచం డిమాండ్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. మొదటగా రూ.5,000/- నగదు తీసుకున్న అనంతరం, మిగతా రూ.15,000/- తీసుకుంటుండగా ఏసీబీ సిటీ రేంజ్--× బృందం వల వేయడంతో ఆయన అదుపులోకి తీసుకున్నారు. అభియోగితుడి వద్ద నుండి రూ.15,000/- లంచం నగదు స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. విధి నిర్వహణలో అవకతవకలకు పాల్పడి అనుచిత లాభం పొందినట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలిందని పేర్కొన్నారు.అనంతరం నిందితుడిని అరెస్ట్ చేసి నాంపల్లి ప్రత్యేక ఏసీబీ కోర్టులో హాజరుపరచనున్నట్లు వెల్లడించారు. కేసు దర్యాప్తు కొనసాగుతోందని, ఫిర్యాదుదారుడి వివరాలను భద్రతా కారణాల దృష్ట్యా గోప్యంగా ఉంచుతున్నట్లు తెలిపారు.లంచం డిమాండ్ చేసిన ఏ ప్రభుత్వ ఉద్యోగి గురించిన సమాచారాన్నైనా ప్రజలు ఏసీబీ టోల్ ఫ్రీ నంబర్ 1064కు తెలియజేయాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. అలాగే వాట్సాప్ (9440446106), ఫేస్‌బుక్ మరియు ఎక్స్ (ట్విట్టర్) వేదికల ద్వారా కూడా ఏసీబీ ను సంప్రదించవచ్చని సూచించారు.

# పెద్ద రాజమూరు పాఠశాలలో ముందస్తు హోళీ పండుగ వేడుకలు




**విజేత దేవరకద్ర :** దేవరకద్ర మండల పరిధిలోని పెద్దరాజమూరు గ్రామంలో ప్రాథమిక ఉన్నతపాఠశాలలో ముందస్తు హోలీ పండుగ వేడుకలు జరుపుకోవడం జరిగిందని ఉపాధ్యాయుడు కే శంకర్ తెలియజేశారు. అదేవిధంగా విద్యార్థులందరూ ఈ హోలీ పండుగ వేడుకలను ఆనందంగా, ఉత్సాహంగా, సంతోషంగా జరుపుకున్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు అందరూ కలిసి రకరకాల రంగులతో ఒకరి మీద ఇంకొకరు రంగులను పూస్తూ హోలీ జరుపుకున్నారు .ఈకార్యక్రమంలో విద్యార్థులందరూ ఆటల, పాటలతో ఆనందంగా రంగుల పండుగ వేడుకలు జరుపుకోవడం జరిగిందని ఆయన తెలియజేశారు. అనంతరం హోలీ పండుగా యొక్క ప్రాముఖ్యతను విలువలను గురించిఉపాధ్యాయులు విద్యార్థులకుతెలియజేశారు .ఈ పండుగను ప్రేమ ,ఐక్యత మరియు సంతోషాల సంకేతంగా జరుపుకుంటారు ఈ పండుగ రెండు రోజుల పండుగ మొదటి రోజు రాత్రి సమయంలో హోళికా దహనం , రెండో రోజు రంగుల హోలీ జరుపుకుంటారు. ఈ పండుగను మనలో చిన్న, పెద్ద, కుల,మత బేధాలు లేకుండా అందరూ జరుపుకునే రంగుల పండుగ .ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కే శంకర్, కే వెంకటేశ్వర్లు, అంగన్వాడీ టీచర్ అంజమ్మ , సంతోషమ్మ, స్వప్న మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# నూతన మున్సిపల్ నూతన కార్యాలయాన్ని పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ సీమ షెట్కార్

అందరం కలిసికట్టుగా పనిచేసి మున్సిపల్ అభివృద్ధికి కృషి చేద్దాం చైర్మన్



**విజేత బిచ్కుంద :** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మున్సిపల్ నూతన కార్యాలయాన్ని మున్సిపల్ చైర్మన్ సీమ షెట్కార్ పరిశీలించారు. మున్సిపల్ పాత కార్యాలయం నుండి ప్రభుత్వ పాఠశాలలో గల నూతన కార్యాలయంలోకి సామాగ్రిని తీసుకువెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మున్సిపల్ సిబ్బంది తగు జాగ్రత్తలు తీసుకోవాలని, రికార్డులను సరిచూసుకోవాలని తెలిపారు. నూతన కార్యాలయంలో సిబ్బంది ప్రతిరోజు నిర్వహించే పనులను యధావిధిగా కొనసాగించాలన్నారు. మున్సిపల్ లో ఎలాంటి ఇబ్బందులు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. అందరం కలిసికట్టుగా పనిచేసి మున్సిపల్ అభివృద్ధికి కృషి చేద్దామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ హయ్యూమ్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హోలీ కి సహజరంగులు వాడాలి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి!!



**విజేత,శివంపేట :** హోలీ పండుగ సమయంలో మోదుగ చెట్లని పూలతో నిండుగా కనిపిస్తాయి. వాటిని గతంలో మోదిగ పువ్వును దంచి వచ్చిన రసంతో హోలీ రంగులు తయారు చేసుకుని రంగులు చల్లుకోవాలని పెద్దలు చెప్తుండేవారు. ఇప్పుడు కూడా సహజరంగులు వినియోగించాలని వైద్యులు చెప్తుంటారు. కానీ కెమికల్స్ తో కూడిన రంగులు చల్లుకోవడం వల్ల కంటి సమస్యలు మరియు చర్మ వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది.

# ప్రజావాణిలో 34 ఫిర్యాదులను స్వీకరించిన పోలీస్ కమిషనర్




**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ప్రజావాణిలో భాగంగా 34 ఫిర్యాదులను స్వీకరించినట్టు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య తెలిపారు. నిజామాబాదు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత పోలీస్ స్టేషన్ ల యొక్క ఎస్.ఐ, సి.ఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని తెలుసుకుని పరిష్కారానికి తగిన సూచనలు అందజేశారు. ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకునేలా, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని ఆయన పేర్కొన్నారు. ప్రజా సమస్యలు పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కరిస్తున్నామని తెలియజేశారు.

# ఆక్స్ఫర్డ్ పాఠశాలలో ముందస్తు హోలీ సంబరాలు



**విజేత :చిగురుమామిడి :** చిగురుమామిడి మండలంలోని ఇందుర్తి గ్రామంలో ఆక్స్ఫర్డ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ముందస్తు హోలీ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లలు ఒకరిపై ఒకరు రంగులు చల్లుకొని హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ అప్పాల సమ్మయ్య మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన విజయానికి చిహ్నంగా. వసంత రుతువును ఆహ్వానిస్తూ ప్రతి సంవత్సరం హోలీ పండుగను భారతదేశం అంతట చాలా ఘనంగా జరుపుకుంటారు.ఇది రంగుల పండుగ దీని ముఖ్య ఉద్దేశం మానవుని జీవితంలో కష్టసుఖాలు ఉంటాయి.కష్టాలన్నీ తొలగి మానవుని జీవితం సుఖ సంతోషాలతో రంగుల మయం కావాలని కోరుకున్నారు. పిల్లలందరూ ప్రకృతిలో దొరికే సహజమైన రంగులనే వాడాలని ఆరోగ్యానికి హానికరమైనటువంటి కందెనలు. కెమికల్స్ వాడకూడదన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఎనిమిదో వార్డులో నీటి సమస్యతో ఇబ్బంది పడుతున్న ప్రజలు

కాలనీలో మరమ్మత్తులకు నోచుకొని మూడు మోటార్ బోర్లు



**విజేత బిచ్కుంద :** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మున్సిపల్ లోని ఎనిమిదో వార్డులో నీటి సమస్యతో కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారు. గత నెల రోజులుగా మోటార్ బోర్లు పాడైపోయిన ఎవరూ పట్టించుకోవడం లేదన్నారు. పలుమార్లు అధికారులకు, ప్రజా ప్రతినిధులకు సమాచారం ఇచ్చిన ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. వార్డులోని మూడు మోటార్ బోర్లు పాడైపోయినాయని, ఇప్పటివరకు వాటిని మరమ్మతులు చేయించలేదన్నారు. వార్డులోని బసవన్న గుడి దగ్గర, మరో రెండు చోట్ల మోటార్ బోర్లు పాడైపోయినయన్నారు. దీనికి తోడు మిషన్ భగీరథ నీళ్లు కూడా రావడం లేదన్నారు. దీంతో నీళ్లు లేక చాలా ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. పక్క కాలనీ నుండి నీళ్లు తెచ్చుకునే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇప్పటికైనా మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ కౌన్సిలర్ చర్యలు తీసుకొని మోటార్ బోర్లను మరమ్మత్తులు చేయించి, నీళ్లు వచ్చేలా చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు కోరుతున్నారు.

# ఏడుపాయలలో వైభవంగా వనదుర్గాభవానీ పల్లఖీ సేవ



**విజేత,పాపన్నపేట :** తెలంగాణ రాష్ట్రంలో అత్యంత ప్రసిద్ధి చెందిన శ్రీ ఏడుపాయల వనదుర్గాదేవి సన్నిధిలో పవిత్ర పౌర్ణమి సందర్భంగా సోమవారం రాత్రి వనదుర్గాభవాని మాత అమ్మవారి పల్లఖీ సేవ అంగరంగవైభవంగా జరిగింది. ఆలయ గర్భాలయంలో వనదుర్గాదేవి, ఉత్సవమూర్తి అమ్మవారలకు ఆలయ అర్చకులు విశేష పూజలు, కుంకుమార్చన, విశేషాలంకరణ పౌర్ణమి పూజలు నిర్వహించారు. అనంతరం ఉత్సవమూర్తి అమ్మవారికి పట్టువస్త్రాలు ను సమర్పించి, అర్చకులు అమ్మవారి ని అత్యంత సుందరంగా అలంకరించి మెడలో హారాలను వేసి పల్లకిలో ప్రతిష్టించారు. అనంతరం అమ్మ వారికి పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పల్లఖీని వివిధ రకాల పూలతో అత్యంత సుందరంగా అలంకరించారు. భక్తుల జయ జయధ్వానాలు, వేద బ్రాహ్మణ మంత్రోచ్చారణల మధ్య అమ్మ వారి పల్లఖీ సేవ ప్రారంభం కాగా ఆలయ సిబ్బంది, భక్తులు పల్లఖీ ని మోస్తూ, సేవలో పాల్గొంటూ వన దుర్గాదేవి ఉత్సవమూర్తి అమ్మవారిని మాడవీధులలో దివిటీల మధ్య భారీ ఊరేగింపు నిర్వహించారు. ప్రధాన ఆలయం నుండి రాజగోపురం మీదుగా అమ్మ వారిని మాడ వీధుల్లో పల్లఖీ సేవను భక్తుల జయ జయ ద్వానాల మధ్య వన దుర్గమ్మకు జై.. జై..అంటూ భక్తులు పిక్కటిల్లేలా భక్తి తన్మయంతో నినదించారు. పల్లఖీ సేవలో భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది సూర్య శ్రీనివాస్, మధుసూదన్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, శ్రీనివాస్ శర్మ, రవికుమార్,బ్రహ్మాచారి, ఆలయ అర్చకులు ఆర్ శంకర్ శర్మ, పార్థీవ శర్మ, మురళీధర్ చారీ, రాజశేఖర్, రామారావు,పవన్, శర్మ ఆలయ సిబ్బంది భక్తులు పెద్ద ఎత్తున హాజరై పల్లకీసేవలో పాల్గొన్నారు.

# ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య యుద్ధ వాతావరణం కారణంగా అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి విదేశాలకు వెళ్లాల్సిన అనేక విమానాలు రద్ధ






**విజేత రాజేంద్రనగర్ :** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి విదేశాలకు వెళ్లాల్సిన అనేక విమానాలు రద్దయ్యాయి. ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య యుద్ధ వాతావరణం కారణంగా విమానాయన సంస్థలు ఈ మేరకు నిర్ణయం తీసుకున్నాయి.శంషాబాద్ విమానాశ్రయం నుంచి దోహా, అబుదాబి, జెడ్డా, సౌదీ అరేబియా వెళ్లాల్సిన విమానాలు రద్దయ్యాయి. అలాగే కువైట్, దుబాయ్, మస్కట్, మదీనా వెళ్లే సర్వీసులు కూడా తాత్కాలికంగా నిలిపివేయబడ్డాయి.శంషాబాద్ నుంచి వెళ్లాల్సిన సుమారు 22 విమానాలు రద్దు కాగా, వివిధ దేశాల నుంచి రావాల్సిన మరో 22 విమానాలు కూడా రద్దయ్యాయి. పశ్చిమాసియాలో నెలకొన్న యుద్ధ వాతావరణం దృష్ట్యా ఎయిర్ ఇండియా, ఇండిగో, ఎమిరేట్స్, ఖతార్ ఎయిర్‌వేస్ వంటి విమానయాన సంస్థలు విమానాలను రద్దు చేశాయి. విమానాల రద్దుతో శంషాబాద్ విమానాశ్రయం పరిసరాలు ప్రయాణికులు లేక వెలవెలబోతున్నాయి. ప్రయాణికులకు డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (ఴ+జూా) కీలక సూచన జారీ చేసింది. మిడిల్ ఈస్ట్ దేశాలకు ప్రయాణాలను రద్దు చేసుకోవాలని... ఫ్లైట్ స్టేటస్‌ను ఎయిర్‌లైన్ వెబ్‌సైట్‌లు, ఎయిర్‌పోర్ట్ అధికారుల ద్వారా తెలుసుకోవాలని డీజీసీఏ సూచించింది.

# వాణినికేతన్ హైస్కూల్ లో ముందస్తు హోలీ సంబరాలు



**విజేత ఇల్లంతకుంట :** మండల కేంద్రంలోని వాణినికేతన్ హైస్కూల్లో ముందస్తు హోలీ సంబరాలు ఘనంగా జరిగాయి. పాఠశాల ఆవరణలో సోమవారం ఒకరికొకరు రంగులు పులుముకుని అభినందనలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ తూముకుంట శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ హోలీ పర్వదినం ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆనందం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. విద్యార్థులు సమయాన్ని సద్వినియోగం చేసుకుంటే వారి జీవితాలు సప్తవర్ణ శోభితాలు అవుతాయన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీనిధి, ఉపాధ్యాయులు శ్రీనివాస్, రాజు, సంతోష్, తిరుపతి, రమేష్, రాజు, సుమంగళి, శోభ, రేఖ, మహాలక్ష్మి, లావణ్య, సునంద, మౌనిక, కళ్యాణి, స్వాతి, రేణుక, జలజ, శాంత, పద్మ, రేణుక, సునీత, షమీమా లతో పాటు విద్యార్థులు, పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దడమే నా లక్ష్యం

ముదిమాణిక్యంలో గౌడన్నలకు మట్టి కుండల పంపిణీ
ప్లాస్టిక్ వినియోగిస్తే 5000 వేల జరిమాన
సర్పంచ్ బోయిన రమేష్





**విజేత : చిగురుమామిడి :** ముదిమాణిక్యం గ్రామాన్ని ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని గ్రామ సర్పంచ్ బోయిని రమేష్ అన్నారు.చిగురుమామిడి మండలంలోని ముదిమాణిక్యం గ్రామంలో లో గ్రామ సర్పంచ్ బోయిని రమేష్ ప్లాస్టిక్ నివారణ కొరకు వినూత్న ఆలోచనకు శ్రీకారం చుట్టారు.మొదటగా గౌడన్నలను తాటి చెట్టు పైన ప్లాస్టిక్ బాటిల్స్ కట్టొద్దని దానివల్ల ప్లాస్టిక్ బాటిల్ సూర్యరష్మికి వేడై మైక్రో ప్లాస్టిక్ కళ్ళు లో కలసి క్యాన్సర్ బారిన పడే అవకాశం ఉందన్నారు గ్రామంలో అందరు ఆరోగ్యంగా ఉండాలని గ్రామ సర్పంచ్ ఆలోచించి తన సొంత ఖర్చులతో 22 మంది గౌడ్ అన్నలకు ఒక మనిషికి ఐదు మట్టితో తయారుచేసిన లోట్లను ఉచితంగా పంపిణీ చేసి వారికి అవగాహన కల్పించారు ఒకవేళ ప్లాస్టిక్ బాటిల్ చెట్టుకు కనబడితే ఐదువేల రూపాయల జరిమానా విధించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా గ్రామస్తులు కూడా ప్లాస్టిక్ వాడటం తగ్గించాలని కోరారు.ఈ సందర్భంగా సర్పంచ్ రమేష్ ను గౌడ కులస్తులు అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పూదరి పర్శరాములు గౌడ్, గౌడసంఘం అధ్యక్షులు ముంజ వెంకటయ్య, ప్రధాన కార్యదర్శి మధుసూదన్,పచ్చిమట్ల లింగయ్య,వీరస్వామి,పూదరి వెంకన్న,రమేష్, ఇల్లందుల లచ్చయ్య,పులి చంద్రయ్య, ముంజ ఎల్లయ్య, బొంగోని మహేందర్ పచ్చిమట్ల మహేందర్, అజయ్,తదితరులు పాల్గొన్నారు

# శివంపేటలో ఘనంగా పీఎంజి యువసేన సభ్యుల ఆధ్వర్యంలో హోలీ సంబరాలు!

### సర్పంచ్ రాజిపేట వెంకటేశ్వర్ ముదిరాజ్!!





**విజేత,శివంపేట :** శివంపేట మండల కేంద్రంలో పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా హోలీ సంబరాలు జరుపుకున్నారు. చిన్న పెద్ద అనే తేడా లేకుండా హోలీ పండుగను అందరూ కలిసిమెలిసి జరుపుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక గ్రామ సర్పంచ్ రాజిపేట వెంకటేశ్వర్ మాట్లాడుతూ హిందూ పండుగలలో అత్యంత విశిష్టమైన పండుగ హోలీ అని చిన్న పెద్ద అనే తేడా లేకుండా, కులాలకు అతీతంగా జరుపుకునే పండుగనే హోలీ పండుగ అని అన్నారు. ఈ కార్యక్రమంలో శివంపేట గ్రామ సర్పంచ్ రాజిపేట వెంకటేశ్వర్, ఉప సర్పంచ్ గారి మల్లేశం, తాజా మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ బాసంపల్లి రామా గౌడ్, గ్రామ తెరాస అధ్యక్షులు ముద్దాగళ్ల లక్ష్మీ నరసయ్య, శివంపేట గ్రామపంచాయతీ పాలకవర్గం సభ్యులు మరియు పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యులు అందరూ కలిసి హోలీ పండుగ సంబరాలు జరుపుకున్నారు.

# ప్రజాసేవకు ప్రతీక దుద్దిళ్ళ శ్రీపాద రావు జయంతి ఘనంగా



**విజేత బెల్లంపల్లి :** మాజీ ఎమ్మెల్యే, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్‌గా విశిష్ట సేవలందించిన దుద్దిళ్ళ శ్రీపాద రావు 89వ జయంతి సందర్భంగా మందమర్రి జీఎం కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. జీఎం ఎన్. రాధాకృష్ణ పాల్గొని శ్రీపాద రావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. గుర్తింపు సంఘం ఏఐటియూసి బ్రాంచ్ సెక్రటరీ దాగం మల్లేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జీఎం జి.ఎల్. ప్రసాద్, డీజీఎం పర్సనల్ అశోక్, జీఎం స్ట్రక్చర్ కమిటీ సభ్యుడు ఎస్.వి. రమణ, జీఎం పిట్ కార్యదర్శి సుజనా గీతికతో పాటు అధికారులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా శ్రీపాద రావు ప్రజాసేవా దృక్పథం, శాసనసభ స్పీకర్‌గా చూపిన నిష్పక్షపాత వైఖరి, ప్రజల కోసం చేసిన అభివృద్ధి కార్యక్రమాలను వక్తలు స్మరించుకున్నారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ఆయన చూపిన కట్టుబాటు నేటి తరానికి ఆదర్శమని కొనియాడారు.

# ప్రాణాలతో చెలగాటమా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ప్రజలు



**విజేత కృష్ణ :** మక్తల్ మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డు మినీ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్‌పై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఒక కార్యక్రమం కోసం తాత్కాలికంగా ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్ కార్యక్రమం ముగిసి వారం రోజులు దాటినా ఇప్పటికీ అక్కడే ఎలాంటి భద్రతా ఏర్పాట్లు లేకుండా ఉండటం ఆశ్చర్యానికి గురిచేస్తోంది. అది అక్కడే శాశ్వతంగా ఉంచాలనుకుంటే చుట్టూ కంచె వేయాలి, హెచ్చరిక బోర్డులు పెట్టాలి, రక్షణ చర్యలు తీసుకోవాలి. తొలగించాల్సినదైతే వెంటనే తీసేయాలి. కానీ ఈ రెండింటిలో ఏదీ చేయకపోవడం అధికారుల నిర్లక్ష్యాన్ని బహిర్గతం చేస్తోంది. ఈ మినీ గ్రౌండ్‌లో పిల్లలు ప్రతిరోజూ క్రికెట్ ఆడుతున్నారు. పక్కనే మూగజీవులు, మేకలు సంచరిస్తుంటాయి. అనుకోకుండా ఏదైనా ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరు వహిస్తారు అప్పుడే చర్యలు తీసుకుంటారా ప్రజల ప్రాణాలు పోయిన తర్వాత స్పందించడమేనా అధికారుల విధానం అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు ప్రజల భద్రత కంటే నిర్లక్ష్యమే ముఖ్యమా అంటూ ప్రజలు నిలదీస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు తక్షణ చర్యలు తీసుకుని ట్రాన్స్‌ఫార్మర్‌ను తొలగించాలా, లేక భద్రతా ప్రమాణాలు పాటిస్తూ రక్షణ ఏర్పాటు చేయాలా అన్నదానిపై స్పష్టత ఇవ్వాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఈ నిర్లక్ష్యానికి బాధ్యులైన అధికారులపై ఎలాంటి చర్యలు తీసుకుంటారో ప్రకటించాలని తెలిపారు

# బస్టాండ్ దుస్థితిపై ఎమ్మెల్యే ఆగ్రహం, అధికారులకు ఆదేశాలు





**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి :** కొమరంభీం జిల్లా, సిర్పూర్ ఎమ్మెల్యే డా. పాల్వాయి హరీష్ బాబు, ఆర్టీసీ మేనేజర్ రాజశేఖర్తో కలిసి కాగజ్ నగర్ బస్టాండ్ను పరిశీలించారు. బస్టాండ్లో కనీస సౌకర్యాలు లేకపోవడం, దుర్గంధం, టాయిలెట్లు లేకపోవడం వంటి సమస్యలపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. పారిశుధ్యం మెరుగుపరచాలని అధికారులను ఆదేశించిన ఆయన, అభివృద్ధి ప్రతిపాదనలు అందిస్తే నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ పరిశీలన మార్చి 2, 2026న జరిగింది.

# ఆరేపల్లి లో మహిళా సమాఖ్య భవన నిర్మాణ భూమిపూజ



**విజేత, మామడ :** మండలంలోని ఆరేపల్లి గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ పది లక్షల రూపాయల తో నిర్మిస్తున్న మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి సోమవారం రోజు గ్రామ సర్పంచ్ జంగిలి, రాజవ్వ మల్లయ్య టెంకాయ కొట్టి పూజలు చేసి పనులు ప్రారంభించారు. మహిళా సమాఖ్య సభ్యులు బ్యాంకు రుణాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని, ఆర్థిక లావాదేవీల చర్చల కోసమే ఈ భవనం నిర్మిస్తున్నామని ఆమె తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ ప్రేమ్ సింగ్, సెక్రటరీ విజయ్ కుమార్, సీఏ మాధవి,వార్డు సభ్యులు, మహిళలు ఉన్నారు

# ఘనంగా బోయిన్పల్లి ఎలక్ట్రిసిటీ డి ఈ రిటైర్మెంట్ వేడుకలు




**విజేత, హైదరాబాద్ బ్యూరో :** విద్యుత్ శాఖ బోయినపల్లి డివిజనల్ ఇంజనీర్‌గా సేవలందించిన గోపాల్ రావు పదవి విరమణ పొందిన సందర్భంగా రిటైర్మెంట్ సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఓల్డ్ బోయినపల్లి మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ హాజరై శాలువాతో సన్మానించి, పూల బుక్కే అందించి అభినందనలు తెలియజేశారు. గోపాల్ రావు సేవలను ప్రశంసిస్తూ విద్యుత్ శాఖలో ఆయన చేసిన కృషి ప్రశంసనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చందు యాదవ్, బుర్రి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# కల్లు గీత కుటుంబానికి 5 లక్షల ఎక్స్ గ్రేషియా మంజూరు



**విజేత : చిగురుమామిడి :** కాంగ్రెస్ ప్రభుత్వం వెనుక బడిన కులాల అభివృద్ధి కోసం, సంక్షేమం కోసం ప్రాధాన్యతనిస్తూ వారి ఆర్థికాభివృద్ధి కోసం పాటు పడుతోందని మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ గీకురు రవీందర్ అన్నారు. చిగురుమామిడి మండల కేంద్రంలో కల్లు గీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ గీకురు రవీందర్ మాట్లాడుతూ చిగురుమామిడి మండల కేంద్రములో గతములో తాటి చెట్టుపై నుండి ప్రమాదవాశత్తు కింద పడి అంగవైకల్యం పొందిన కల్లు గీత కార్మికుడు బూరుగు సంజీవ్ గౌడ్ కు ఎక్సయిజ్ శాఖ నుండి 5లక్షల రూపాయలు ఎక్సగ్రెషియా అందాయన్నారు. మత్సకార్మిలకు, గీత కార్మికులు వృత్తిలో ప్రమాదవాశత్తు శాశ్వత అంగ వైకల్యం పొందిన, మరణించిన నష్ట పరిహారాన్ని 5 లక్షలకు పెంచి బాధిత కుంటుంబాలను ఆదుకుంటుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెనుక బడికి కులాల ఆర్థికాభివృద్ధికి చేయూత నిస్తుందని, గీత కార్మికులకు 40 వేల సేఫ్టీ మోకులు అందజేశారని, ఎక్సగ్రెషియా బకాయిలు 3 కోట్ల 2 లక్షలు విడుదల చేశారన్నారు. త్వరలోనే నేత,గీత కార్మికులకు పెన్షన్లు కూడా మంజూరు చేస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో డిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి చిటుమల్ల రవీందర్, కేజీకేఎస్ జిల్లా అధ్యక్షులు తాళ్లపెల్లి తిరుపతి గౌడ్, ఉపాధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్,వార్డు సభ్యులు పోతర్ల శివాంజనేయులు,గీత కార్మిక సంఘ నాయకులు బండారుపెల్లి రాజు గౌడ్, కక్కెర్ల సంపత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దోమ శ్రీనివాస్ రెడ్డి, పోటు మల్లారెడ్డి, దూలమిట్ట నర్సింహా రెడ్డి, ముద్రవేణి కుమార స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పులి మురళి జన్మదిన వేడుకలు



**విజేత, హైదరాబాద్ బ్యూరో:** కూకట్పల్లి నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, ప్రముఖ బిల్డర్ పులి మురళి జన్మదినం సందర్భంగా ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి నియోజకవర్గ కోఆర్డినేటర్ సతీష్ అరోరా కేక్ కట్ చేసి, శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పులి మురళి ప్రజా సేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాలడుగు నాగేశ్వరరావు, మండవ రాధే శ్యామ్, అనిల్ నీంకర్, వట్టి ఉపేందర్ రెడ్డి, పి. శ్రీనివాసరాజు, బైరోని లక్ష్మణ్, బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు జన్ను సాయి శ్రీనివాస్, మోజెస్, నాని తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారుల ముందస్తు హోలీ సంబరాలు...



**విజేత మామడ:** మండలంలోని పలు పాఠశాలల్లో చిన్నారులు ముందస్తు హోలీ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. సోమవారం రోజున పొన్కల్ గ్రామ శ్రీసాయి అప్పర్ ప్రైమరీ స్కూలు చిన్నారులు సహజ సిద్ధమైన రంగులతో కేరింతలు కొడుతూనృత్యాలు చేస్తూపిచికారీలతో రంగులు చల్లుకుంటూ పిల్లలందరూ ఉల్లాసంగా గడిపారు. పర్యావరణహితమైనరసాయన రహిత రంగుల వాడకంపై ఉపాధ్యాయులు అవగాహన కల్పిస్తూ వేడుకలను పర్యవేక్షించారు.

# కంబాపూర్ గ్రామ పంచాయతీ బాడీ సమావేశం

### కార్మికులకు యూనిఫామ్‌లు, నేమ్ బ్యాడ్జ్‌ల పంపిణీ



**విజేత పిట్లం :** కామారెడ్డి జిల్లా పిట్లం మండలంలోని కంబాపూర్ గ్రామపంచాయతీలో గ్రామ సర్పంచ్ అధ్యక్షతన బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రామ అభివృద్ధి, పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా, పన్నుల వసూళ్లు తదితర కీలక అంశాలపై సభ్యులు సమగ్రంగా చర్చించారు. గ్రామంలో మౌలిక వసతుల మెరుగుదలకు ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణయించారు. సమావేశం అనంతరం గ్రామపంచాయతీ కార్మికులకు యూనిఫామ్‌లు మరియు నేమ్ బ్యాడ్జ్‌లను పంపిణీ చేశారు. గ్రామంలో సేవలందిస్తున్న కార్మికులు గుర్తింపు చిహ్నాలతో విధులు నిర్వర్తించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు సర్పంచ్ తెలిపారు. కార్మికుల సేవలను అభినందిస్తూ, శుభ్రత మరియు పారిశుద్ధ్య కార్యక్రమాల్లో మరింత చురుకుదనం చూపాలని సూచించారు. గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ప్రజాప్రతినిధులు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాదరావు జయంతి వేడుకలు

### నివాళులర్పించిన మున్సిపల్ చైర్ పర్సన్ వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి, వైస్ చైర్ పర్సన్ కాలం సునీత రవీందర్ రెడ్డి





**విజేత మరిపెడ :** మరిపెడ మున్సిపాలిటీ లో మున్సిపల్ చైర్ పర్సన్ వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి, వైస్ చైర్ పర్సన్ కాలం సునీత రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ శాసనసభ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాదరావు 91వ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీపాదరావు చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీపాదర రావు స్పీకర్ గా ఉన్న కాలంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసన సభలో సభ్యుల క్రమశిక్షణ పెరిగింది. ప్రజలకు ఉపయోగపడే చర్చలన్నీ గౌరవ ప్రధంగా జరిగేలా చూశారని అన్నారు. తండ్రి స్ఫూర్తిని ఆయన కుమారుడు దుద్దిల్ల శ్రీధర్ బాబు ఐటీ పరిశ్రమల శాసన వ్యవహారాల శాఖలను నిర్వహిస్తూ అభివృద్ధి దిశగా కృషి చేస్తున్నారు. తండ్రి అందించిన విలువలు ప్రజల మధ్య ఉంటూ చేసే రాజకీయం ఆయన నడకలో పాలనలో ప్రతిబింబిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు జాటోత్ సురేష్ , బోడ భాస్కర్, మెరుగు రాము, కాంగ్రెస్ పార్టీ పట్టణ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య



**విజేత పిట్లం :** కామారెడ్డి జిల్లా పిట్లం మండలంలోని హస్నాపూర్ గ్రామానికి చెందిన పోతరాజు సత్యం (41) కుటుంబ కలహాల కారణంగా ఆత్మహత్యకు పాల్పడ్డ విషాద ఘటన వెలుగులోకి వచ్చింది. కుటుంబ సభ్యులు, గ్రామస్తుల సమాచారం ప్రకారం, సత్యం గత 15 రోజుల క్రితం తన భార్యతో జరిగిన వాగ్వాదం తర్వాత మనస్తాపానికి గురయ్యాడు. ఆ ఘటన అనంతరం భార్య పుట్టింటికి వెళ్లిపోయింది. అప్పటి నుంచి సత్యం తన తల్లితో కలిసి నివసిస్తున్నాడు. ఈరోజు ఉదయం తల్లి భోజనం చేసి వెళ్లమని చెప్పగా, “తిరిగి వచ్చి తింటాను” అని చెప్పి ఇంటి నుంచి వెళ్లిన సత్యం, గ్రామ పరిసర ప్రాంతమైన కాకి వాగు సమీపంలోని ఒక చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని గ్రామస్తులు తెలిపారు. ఈ విషయాన్ని తల్లి ధృవీకరించింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు పిట్లం ఎస్సై వెంకట్రావు తెలిపారు.

# కళా రంగంలో సమస్యలను పరిష్కరించాలి



**విజేత హన్మకొండ బ్యూరోఛిఫ్ :** సమగ్ర సాంస్కృతిక విధానం కావాలని, కలా రంగంలో నున్న సమస్యలను పరిష్కరించాలని ప్రజానాట్యమండలి ఆద్వర్యంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రజానాట్యమండలి హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి కొట్టేపాక రవి మాట్లాడుతూ మలిదశ తెలంగాణ ఉద్యమంలో ప్రజానాట్యమండలి కళాకారులు తమ ఆటపాట దూం దామ్ లతో ప్రజలను చైతన్యం చేసి తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించినటువంటి కళాకారులను అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం కళాకారులకు అరకొర ఉద్యోగాలు ఇచ్చి నిజమైన కళాకారులను గుర్తించకుండా నిర్లక్ష్యం చేసిందన్నారు.అలాగే ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం కళాకారుల ఉద్యోగాలు భర్తీ చేయకుండా, అదేవిధంగా కళాకారులకు తగిన ప్రాధాన్యత ఇవ్వకుండా చిన్నచూపు చూస్తున్నదని, ఏదైనా ఒక దేశ సాంస్కృతిక జీవనశైలి ఆ దేశపు సాంస్కృతిక రంగాన్ని తెలియ చెప్పుతుందని, ఆనాటి నుండి వస్తున్న సాంప్రదాయ కళా సంపద ఎంతో ఉంది శ్రమజీవుల జీవితాల నుండి ఉద్భవించిన జీవితం అని, జానపద కళలు మనకు వారసత్వంగా వచ్చాయని, అందుకే తెలంగాణ ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో వివిధ రంగాల కళాకారులకు తగిన ప్రాధాన్యత ఇచ్చి అందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వాలని, క్రీడారంగంలోని క్రీడాకారులకు స్పోర్ట్స్ కోటా ఉన్నట్టుగానే కళాకారులకు కూడా ఉద్యోగాల్లో సాంస్కృతిక కోటా కింద ఉద్యోగాలు కల్పించాలని కోరారు. అలాగే రాష్ట్రంలో నిరుద్యోగ కళాకారులు ఎక్కువగా ఉండటం వలన వారికి ఉద్యోగాలు కల్పించుటకు ప్రభుత్వం సంఖ్యతో నిమిత్తం లేకుండా అర్హులైన కళాకారులకు ఉద్యోగాల సంఖ్య పెంచి ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కళాకారులు పెండ్యాల గట్టయ్య, తాటికాయల మమత, భూషణం, రొంటాల దేవా, కరుణాకర్ తదితర కళాకారులు పాల్గొన్నారు.

# అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పది



**విజేత దేవరకద్ర :** ఇప్పుడు ఉన్న సమాజంలో అన్ని దానాల కన్నా అన్నదానం చేయడం చాలా గొప్పదని శ్రీ ఈశ్వర వీరప్పయ్య స్వామి ఆలయ పూజారి నాగరాజు అన్నారు, దేవరకద్ర మున్సిపాలిటీ పరిధిలోని ఉన్న శ్రీ ఈశ్వర వీరప్పయ్య స్వామి ఆలయంలో సోమవారం భక్తులకు ఆలయ పూజారి నాగరాజు వారి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు ఈ సందర్భంగా ముందుగా ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు అలంకరణ వంటి పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. అనంతరం లింగయ్య, లింగమ్మ, వారి కుమారుడు నాగరాజు ఆలయంలో భక్తులకు అన్నదానాన్ని ఏర్పాటు చేశారు ఆలయ పూజారి మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరు కూడా సేవాభావాన్ని అలవర్చుకోవాలన్నారు. అనంతరం భక్తులకు కుటుంబ సభ్యులతో కలిసి అన్నదానం చేశారు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే పాయం

### ఏడూళ్ల బయ్యారం క్రాస్ రోడ్ నీళ్ల సమస్యకు శాశ్వత పరిష్కారం

### రూ 65 లక్షలతో ఓవర్ హెడ్ నీళ్ల ట్యాంక్ నిర్మాణానికి శంఖుస్థాపన

### వర్తక సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కు ఘన సన్మానం



**విజేత, పినపాక :** మండలం లోని ఏడూళ్ల బయ్యారం క్రాస్ రోడ్డు లో దశబ్దాల మంచి నీటి సమస్య కు ఎమ్మెల్యే పాయం కృషి తో శాశ్వత పరిష్కారం లభించింది. తాగునీటి సమస్య ను పరిష్కరించాలని ఇటీవల ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ను ఏడూళ్ల బయ్యారం క్రాస్ రోడ్డు వర్తక సంఘం సభ్యులు కలిసి కోరారు. సమస్య ను విన్న ఎమ్మెల్యే వెంటనే స్పందించి ఆర్. డబ్ల్యూ. ఎస్ అధికారులతో మాట్లాడిఅంచనాలు తయారు చేయాలని ఆదేశించారు. డి ఎం ఎఫ్ టీ నిధులతో రూ 65 లక్షల అంచనా వ్యయంతో 93 వేలు లీటర్లు నిల్వ సామర్థ్యం తో ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణం చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ఈ సందర్భంగా వాటర్ ట్యాంక్ నిర్మాణానికి సోమవారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు చేతుల మీదుగా భూమిపూజ తో శంఖు స్థాపన చేశారు. ఈ సందర్భంగా తమ సమస్యలకు శాశ్వతంగా పరిష్కారించినందుకు క్రాస్ రోడ్ వర్తక సంఘం, ఏడూళ్ల బయ్యారం గ్రామ పంచాయతీ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు కృతజ్ఞతలు తెలుపుతూ ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. కార్యక్రమం లో తహసీల్దార్ గోపాలకృష్ణ, ఎంపీడీఓ కే వెంకటేశ్వరరావు, ఆర్.డబ్ల్యూ. ఎస్ డి ఈ బ్రహ్మ దేవ్,మండల సర్పంచులు, ఉప సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు జి రామనాథం, సీనియర్ నాయకులు గంగిరెడ్డి వెంకటరెడ్డి, కొర్సా ఆనంద్, జి శ్రీనివాస్ రెడ్డి, పేరం వెంకటేశ్వర్లు, దాట్ల రాజేష్, పోలిశెట్టి హరీష్, వి లక్ష్మిరెడ్డి, అచ్చా నవీన్, నిట్ట వెంకటేశ్వర్లు, సతీష్ చారి, తదితరులు పాల్గొన్నారు.

# పశ్చిమ అభివృద్దే లక్ష్యంగా ప్రణాళికలు ..

ఎన్నో ఏళ్ల సుదీర్ఘ సమస్యలకు పరిష్కార మార్గాలు..

గాంధీనగర్ శ్మశానవాటిక రోడ్డు నిర్మాణం కోసం భూ కేటాయింపు చేసిన ఎమ్మెల్యే..

దర్గా రైల్వే గేట్ నుంచి కడిపికొండ వరకు రోడ్డు మార్గం సుగమం.

ఒకే రోజు రూ.9.37 కోట్ల పనులకు శంకుస్థాపన -- ఎమ్మెల్యే నాయిని





**విజేత హన్మకొండ బ్యూరోచీఫ్ :** వరంగల్ పశ్చిమ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు. సోమవారం రోజున 48, 49 డివిజన్ల పరిధిలో సుమారు రూ.9.37 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. రూ.7.50 కోట్ల వ్యయంతో నిట్ నుంచి లోటస్ కాలనీ వరకు ఆర్ అండ్ బి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించారు. ఈ రహదారి రెండు వైపులా సెంటర్ లైటింగ్ వ్యవస్థతో నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. అదేవిధంగా 48వ డివిజన్‌లో రూ.50 లక్షలతో అంతర్గత రోడ్ల నిర్మాణం, రూ.1.37 కోట్లతో లో లెవెల్ బ్రిడ్జి నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ కుసూర్ పాషా,హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ కూడా పాల్గొన్నారు.అనంతరం మీడియాతో ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధే తమ ప్రథమ లక్ష్యమని స్పష్టం చేశారు. శంకుస్థాపనలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో పనులు వేగంగా పూర్తి చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఎన్నో ఏళ్లుగా నిరీక్షిస్తున్న నిట్ రహదారి పనులు ప్రారంభం కావడంతో ప్రజల ఆకాంక్ష నెరవేరిందన్నారు.గతంలో ఇన్నర్ రింగ్ రోడ్డు నిర్మాణం కోసం ఎవరు పట్టించుకోలేదని ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నిధులను సమకూర్చి ప్రత్యేక దృష్టితో ఈ రోజు పనులకు శంకుస్థాపన చేసుకోవడం జరిగిందని తెలిపారు.కాజీపేట దర్గాలో గల గాంధీ నగర్ ప్రజలకు ఎన్నో ఏళ్లుగా సమస్యగా ఉన్న స్మశాన వాటిక రోడ్డు కోసం దర్గా పీఠాధిపతి కుసురు పాషాని ఒప్పించి రోడ్డు ఏర్పాటు స్థలాన్ని కేటాయించడం జరిగిందని తద్వారా ప్రజలకు రోడ్డు సౌకర్యం మెరుగుపడుతున్నదని అన్నారు. అన్ని డివిజన్లలో అంతర్గత రోడ్లు, సీసీ డ్రైనేజీ పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయని తెలిపారు. కాజీపేట దర్గా పరిసర ప్రాంతాలు దీర్ఘకాలంగా అభివృద్ధికి నోచుకోక ఇబ్బందులు ఎదుర్కొన్నాయని, ఇప్పుడు ఆ ప్రాంత అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు అమలు చేస్తున్నామని వెల్లడించారు. దర్గా రైల్వే ట్రాక్ అవతల నివసించే ప్రజల గేట్ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టినట్లు చెప్పారు.దర్గా రైల్వే గేట్ నుంచి కడిపికొండ వరకు రోడ్డు నిర్మాణ పనులకు ఉన్న ఇబ్బందులను తొలగిస్తూ పనులను సుగుమం చేశామన్నారు.ఎమ్మెల్యేగా ఎన్నికైన నాటి నుంచి ప్రజల్లోనే ఉంటూ ప్రతి సమస్యను గుర్తించి పరిష్కరించే దిశగా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రస్తుతం ఎన్నికలు లేకపోయినా ప్రజా అభివృద్ధినే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని స్పష్టం చేశారు. ప్రజలను మోసం చేసే మాయమాటలను నమ్మకుండా, పనిచేసే వారిని గుర్తించి భవిష్యత్తులో ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మానస రాంప్రసాద్, సత్రాజ్ బేగం, మాజీ కార్పొరేటర్ అబూబకర్, సీనియర్ నాయకులు అమర్, కట్ట రఘుపాల్ రెడ్డి, మట్టెడా కుమార్, డివిజన్ అధ్యక్షులు సింగరపు రవి ప్రసాద్, మల్లారెడ్డి తదితరులు, అధికారులు పాల్గొన్నారు.

# గ్రీన్ టీ లేదా బ్లాక్ టీ.. ఎందులో ఎక్కువ పోషకాలు ఉంటాయి.. దేన్ని తాగితే మనకు మేలు జరుగుతుంది..?



ఆరోగ్యంగా ఉండేందుకు రోజూ గ్రీన్ టీ తాగాలని వైద్యులు చెబుతుంటారు. అలాగే బ్లాక్ టీని కూడా తాగాలని సూచిస్తుంటారు. గ్రీన్ టీ, బ్లాక్ టీని వేర్వేరుగా తయారు చేస్తారు. వీటి తయారీకి ఉపయోగించే టీ ఆకులు కూడా వేరేగా ఉంటాయి. అయితే కొందరు గ్రీన్ టీని తాగమని చెబితే, కొందరు బ్లాక్ టీ మంచిదని అంటారు. మరి వాస్తవానికి ఈ రెండు టీలలో దేన్ని తాగాల్సి ఉంటుంది..? ఏ టీలో ఎక్కువ పోషకాలు ఉంటాయి..? ఏ టీని రోజూ తాగితే మనం ఆరోగ్యంగా ఉండవచ్చు..? అని చాలా మందికి సందేహాలు కలుగుతుంటాయి. వీటికి వైద్యులు సమాధానాలు చెబుతున్నారు. గ్రీన్ టీ, బ్లాక్ టీ రెండింటికి సంబంధించి తేయాకులను కూడా %ఝువవశ్రీశ్రీఋ ంఱఅవఅంఱం% అనే మొక్క నుంచి సేకరిస్తారు. కానీ ఈ ఆకులను వేర్వేరుగా ప్రాసెస్ చేస్తారు. దీంతో గ్రీన్ టీ, సాధారణ టీ రెడీ అవుతాయి. గ్రీన్ టీ గా తయారు అయ్యే ఆకులు కాస్త తక్కువ ప్రాసెస్ చేయబడతాయి. సాధారణ టీ గా మారే ఆకులను ఎక్కువగా ప్రాసెస్ చేస్తారు. వీటిని పొడిగా మారుస్తారు. అనంతరం దీంతో బ్లాక్ టీ తయారు చేసుకోవాల్సి ఉంటుంది. ఆకులను ఉడికించగా తయారు అయ్యే ఆకులను గ్రీన్ టీ ఆకులుగా వ్యవహరిస్తారు. కానీ %ఝువవశ్రీశ్రీఋ ంఱఅవఅ-ంఱం% ఆకులను పొడి చేసి పులియ బెట్టడం ద్వారా సాధారణ టీ పొడిని తయారు చేస్తారు. కనుక గ్రీన్ టీ, సాధారణ టీ తయారీ వేరుగా ఉంటుంది. అయితే ఈ రెండు టీలు మనకు దాదాపుగా ఒకేలాంటి లాభాలను అందిస్తాయి. కానీ పోషకాలు మాత్రం భిన్నంగా ఉంటాయి. ఈ రెండు టీలలోనూ యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. గ్రీన్ టీలో కాటెకిన్స్ అని పిలవబడే యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. అలాగే బ్లాక్ టీలో థియా ఫ్లేవిన్స్, థియారుబిజిన్స్ అని పిలవబడే యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి భిన్న రకాల ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. గ్రీన్ టీని సేవించడం వల్ల కెఫీన్ చాలా తక్కువగా లభిస్తుంది. కానీ బ్లాక్ టీలో కెఫీన్ అధికంగా ఉంటుంది. గ్రీన్ టీ కాస్త చేదుగా, వగరుగా ఉంటే, బ్లాక్ టీ పులిసిన రుచిని కలిగి ఉంటుంది.

క్యాన్సర్లు రాకుండా..

గ్రీన్ టీని సేవించడం వల్ల మనకు శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లు లభిస్తాయి. ముఖ్యంగా గ్రీన్ టీని తాగితే ఈజీసీజీ అనే సమ్మేళనం లభిస్తుంది. ఇది చాలా శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. మన శరీరంలోని ఫ్రీ ర్యాడికల్స్‌ను తొలగించి వాపులను తగ్గిస్తుంది. క్యాన్సర్ కణాలను నాశనం చేస్తుంది. దీని వల్ల బ్రెస్ట్, ప్రోస్టేట్, కోలన్ వంటి క్యాన్సర్లు రాకుండా నివారించవచ్చు. ఇక బ్లాక్ టీలో టీ పొడి ప్రాసెసింగ్‌కు గురవుతుంది కనుక చాలా వరకు ఈజీసీజీ నశిస్తుంది. అయినప్పటికీ పలు ఇతర యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి ఈజీసీజీ లాంటి లాభాలనే అందిస్తాయి. కానీ చాలా తక్కువ శక్తివంతమైనవి. కనుక క్యాన్సర్లకు అడ్డుకట్ట వేయడంలో బ్లాక్ టీ కన్నా గ్రీన్ టీ ఎంతో మెరుగ్గా పనిచేస్తుంది. ఇక ఈ రెండు టీలు గుండె ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. వీటిని తాగడం వల్ల కొలెస్ట్రాల్ స్థాయిలు నియంత్రణలో ఉంటాయి. రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా సురక్షితంగా ఉండవచ్చు.

దేన్ని తాగాలి..?

ఇక బ్లాక్ టీని సేవిస్తే శరీరంలో శక్తి స్థాయిలు పెరుగుతాయి. ఉత్సాహంగా ఉంటారు. యాక్టివ్‌గా పనిచేస్తారు. ఈ విషయంలో గ్రీన్ టీ కన్నా బ్లాక్ టీ ఎంతో మెరుగ్గా పనిచేస్తుంది. అయితే మనస్సు ప్రశాంతంగా మారాలంటే మాత్రం గ్రీన్ టీని సేవించాల్సి ఉంటుంది. ఇక అధిక బరువును తగ్గించడంలో బ్లాక్ టీ కన్నా గ్రీన్ టీ ఎంతో ఉత్తమంగా పనిచేస్తుంది. గ్రీన్ టీలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు మెటబాలిజంను పెంచుతాయి.

# అపూర్వ రాగం



(హాలుని 'గాథా సప్తశతి' ఆధారంగా రూపొందించిన ప్రణయ గాథ) జరిగిన కథ కళింగ రాజ్యంలో హఠాత్తుగా రాజభటులు కుసుమ శ్రేష్ఠిని బంధిస్తారు. చంద్రహత్థి పోటిసుణ్ని ప్రేమిస్తున్న విషయం తెలుపుతుంది. కానీ, పోటిసుని అంతరంగం తెలియదు. రోహ తన సేవకురాలైన అలసుద్దిని చెల్లెలుగా భావిస్తుంది. తనను 'అక్కా!' అని పిలువ మంటుంది. తర్వాత "నీవు నా మేలుకోరేవాడవు. నీ మాటలను నేను తప్పు పట్టను కానీ, నేను ఉన్న పరిస్థితిలో ఈ రెండూ తప్పలేదు. నాయన గారికి సంబంధించిన సమాచారం ఎంత తొందరగా తెలుసుకుంటే అంత మంచిది. ఆయన కళింగలో ఏ పరిస్థితుల్లో ఉన్నాడో! పోటిసునికి ఎటువంటి ఉపద్రవం సంభవించిందో! సాధ్యమైనంత తొందరగా తెలుసుకోవడం కొడుకుగా, ఒక యజమానిగా నా బాధ్యత. ఈ విషయం గురించి అక్కడ మల్లగుల్లాలు పడుతూ కూర్చోవడం కంటే బయలుదేరితే సగం ప్రయాణమైనా పూర్తి అవుతుంది కదా! అందుకే రాత్రి అయినా, తప్పనిసరిగా ప్రయాణమైనాను" అన్నాడు జాయసేనుడు వేగంగా పరుగెత్తుతున్న రెండు గుర్రాలు అశ్మకరాజ్యం పొలిమేరలలో ఆగిపోయినాయి. అప్పుడు రాత్రి రెండవ జాములో సగం దాటింది. అంటే అర్ధరాత్రికి ఇంకా గడియ సమయం ఉంది. కృష్ణానది తీరంలో గుర్రాలపై నుంచి దిగిన యువకుల్లో ఒకడు.. "మిత్రమా! పొలిమేర దాటితే కళింగ రాజ్యంలోకి ప్రవేశిస్తాం. అర్ధరాత్రి సైనికుల కంటబడితే ప్రమాదం. దారి దోపిడీగాళ్లం అనుకొని బంధిస్తారు. ఒక్కసా రాజ నిర్బంధంలోకి వెళితే బయటపడటం కష్టం" అని, అక్కడి పరిస్థితులను గురించి చెప్పినాడు. అతడు జయసేనుడు. తండ్రిని వెతుక్కుంటూ బయలుదేరినాడు. అంతకుముందు పంపిన పోటిసుడు తిరిగి రాకపోవడంతో ఏం చేయాలనే విషయంలో తల్లి సిరిసత్తి, అతని మిత్రుడు వామదేవునితో కలిసి బాగా చర్చించిన తర్వాత.. కళింగ రాజ్య పరిస్థితుల పట్ల పూర్తి అవగాహన కలిగిన తాను వెళ్లడమే కార్యసాధనకు ఉత్తమ మార్గమని నిర్ణయించుకున్నాడు. తల్లికి, కుటుంబానికి తోడుగా మిత్రుడు వామదేవుణ్ని పోదనలో ఉంచి రావాలనుకున్నాడు. కానీ, ఈ పరిస్థితుల్లో కొడుకును ఒంటరిగా పంపడానికి సిరిసత్తి ఒప్పుకోలేదు. ఇంటి రక్షణకు యాభై మంది భటులు, పదిమంది సేవకులు ఉన్నారు. అందరినీ మించి మహా బలవంతుడు, నమ్మిన బంటు కువిందుడు ఉన్నాడు. తాను అన్నీ చక్కబెట్టుకోగలనని, ఒంటరిగా వెళ్లిన పోటిసుడు తిరిగి రాలేదనీ.. అందుకే వామదేవుణ్ని వెంటబెట్టుకొని పొమ్మన్నది సిరిసత్తి. ఆ రెండవ యువకుడే వామదేవుడు.

"మిత్రమా! నీవేమైనా అను. రెండు పొరపాట్లు చేసినావు" గుర్రం జీను లోనుంచి మట్టి పాత్రలో ఉన్న నీళ్లు తీసుకొని తాగబోతూ అన్నాడు వామదేవుడు. "రెండా! ఏమిటవి?" అడిగినాడు జయసేనుడు. "మొదటిది.. ఈ అర్ధరాత్రి ప్రయాణం. రెండవది.. మాటమాత్రమైనా నీ భార్య రోహకు ఈ విషయం చెప్పకుండా రావడం" స్నేహ ధర్మంగా జయసేనుని తప్పులను ప్రకటించినాడు వామదేవుడు. ఒక్క క్షణం ఆలోచించి, ఈ విధంగా జవాబు ఇచ్చినాడు జయసేనుడు. "నీవు నా మేలుకోరేవాడవు. నీ మాటలను నేను తప్పు పట్టను కానీ, నేను ఉన్న పరిస్థితిలో ఈ రెండూ తప్పలేదు. నాయన గారికి సంబంధించిన సమాచారం ఎంత తొందరగా తెలుసుకుంటే అంత మంచిది. ఆయన కళింగలో ఏ పరిస్థితుల్లో ఉన్నాడో! పోటిసునికి ఎటువంటి ఉపద్రవం సంభవించిందో! సాధ్యమైనంత తొందరగా తెలుసుకోవడం కొడుకుగా, ఒక యజమానిగా నా బాధ్యత. ఈ విషయం గురించి అక్కడ మల్లగుల్లాలు పడుతూ కూర్చోవడం కంటే బయలుదేరితే సగం ప్రయాణమైనా పూర్తి అవుతుంది కదా! అందుకే రాత్రి అయినా, తప్పనిసరిగా ప్రయాణమైనాను" "మరి ఈ విషయం నీ భార్యకు ఎందుకు చెప్పలేదు?" వామదేవుడు అడిగిన ప్రశ్నకు వెంటనే జవాబు చెప్పలేదు జయసేనుడు. "ఇట్లా రా!" అంటూ స్నేహితుడిని చేరువలో ఉన్న బండరాళ్ల మీదికి తీసుకొని పోయినాడు. అక్కడ కూర్చొని కృష్ణ వైపు చూస్తే ఎంతో అద్భుతంగా ఉన్నది. మబ్బులు లేని ఆకాశంలో సగం చంద్రుడుపూర్ణశక్తితో ప్రకాశిస్తున్నాడు. పడమటి కనుమల వైపు వెళుతున్న అతని కిరణాలతో కృష్ణ వెండి వెలుగులతో మిలమిలలాడుతున్నది. తన ప్రశ్నకు సమాధానం చెప్పకుండా ఆకాశంలోకి చూస్తున్న మిత్రునితో వామదేవుడు..

ఎందు కాకాశ మందున్న చందురుడిని
చూసి లోలోన నింతగా చొక్కుటిట్లు?
ఇంట చందమామను మించు నింతి సొగసు

కాదనక వచ్చుటిది ఏమి కర్మఫలము (ఆకాశంలోని చంద్రుడిని చూస్తూ లోలోన ఇంతగా బాధపడతావ్ ఎందుకు? ఇంటిలో చందమామను మించిన అందగత్తెను వదిలి వచ్చి, ఈ విధంగా చింతించడం నీవు చేజేతులా చేసుకున్నదే! కర్మఫలం అంటే ఇదే మరి!)" అన్నాడు. వెంటనే కన్నీళ్లు తుడుచుకొని.. "నాయన గారు ఇంటికి చేరుకోని విషయం నన్ను అక్కడ నిలువనీయడం లేదు దేవా! మనసులో ఇంత ఆందోళన పెట్టుకొని మగువతో సుఖించగలనా? ఆమెను నేనెంతగా ప్రేమిస్తున్నానో నీకు తెలుసు. ఒక్కసారి ఆమె కౌగిలిలో కరిగితే నా కర్తవ్యం పట్ల కూడా నేను శ్రద్ధ చూపలేనేమో!" అన్నాడు జయ. జీవితం పట్ల, భార్య పట్ల ఇంత స్పష్టత కలిగిన మిత్రుణ్ని చూసి గర్వంగా అనిపించింది వామదేవునికి. కానీ, కాలం వాళ్లని ఎక్కడికి గుంజుకొని పోతున్నదో ఎవరికి ఎరుక! రాయహత్థి అనుమానాన్ని వెంటనే నివృత్తి చేసినాడు పోటిసుడు. "అమ్మా! చంద్రహత్థి అంటే నాకు ప్రాణం!" ఆ మాట వినగానే చంద్రహత్థి ఆనంద బాష్పాలతో కన్నీటి ముద్దయిపోయింది. ఆ రోజు నుంచి వాళ్లిద్దరూ ఒకరి లోకం మరొకరైనారు. గూడెంలో కూడా అందరూ.. ప్రాణాలకు తెగించి తమ ఊరి ఆడబిడ్డల మానప్రాణాలను కాపాడిన మహావీరుడని ప్రతి ఒక్కరూ పోటిసుణ్ని అభిమానించ సాగినారు. వైద్యుడు చెప్పిన దానికంటే వేగంగా పోటిసుని ఆరోగ్యం మెరుగుపడుతున్నది. చంద్రహత్థి ప్రేమ కూడా దానికి తోడైంది. మానసిక ఆరోగ్యం శారీరక రుగ్మతను తొలగించడంలో మరింత చురుగ్గా పనిచేస్తుంది. ఇప్పుడు లేచి కర్ర సాయంతో నడవగలుగుతున్నాడు. ఒకరోజు రాయవగ్గ దంపతులు పనిమీద పొరుగూరు వెళ్లినారు. ఆరోజు చంద్రహత్థి ఎప్పటికంటే అందంగా తయారై వచ్చింది. కన్నార్పకుండా చూస్తున్నాడు పోటీసుడు.

ఎక్కడెక్క డతడు చక్కగా జూచునో
అక్కడక్కడొడలు నదియు దాచు
దాచుకొనును గాని దానినే అతడును
చూడ గోరును మనసున దృఢముగ

(అతను తన శరీరంలోని ఏఏ భాగాలను చూస్తున్నాడో గమనించి, ఆయా భాగాలను దాచుకునే ప్రయత్నం చేస్తున్నదామె. కానీ.. అతను అలాగే చూడాలని దాని మనసు కోరుకుంటున్నది) చంద్రహత్థి అవస్థను గమనించి, కళ్లతోనే దగ్గరికి రమ్మని సైగ చేసినాడు పోటిసుడు. 'ఎందుకు?' అన్నట్లు మొఖం పెట్టి, ఆ వెంటనే దగ్గరగా వచ్చి కూర్చున్నది చంద్రహత్థి. అతను నులక మంచం మీద కాళ్లు కిందికి వేసి కూర్చున్నాడు. ఆమె ఆ రెండు కాళ్ల నడుమ నేల మీద కూర్చుని, అతని మోకాలి మీద తన మోచేతిని ఆనించి అతని ముఖంలోకి చూసింది. అతను ఆమె ముఖాన్ని తన రెండు చేతుల్లోకి తీసుకొని, ఎర్రని ఆమె పెదవులను అందుకోబోయినాడు. ఠక్కున లేచి, దూరంగా పరిగెత్తింది నవ్వుతూ. "నేను నీ వెంట పరుగెత్తలేననే కదా.. దూరంగా పోతున్నావ్!" తన నిస్సహాయతను గుర్తు చేసుకుంటూ, దిగులుగా అన్నాడు పోటిసుడు. అది అర్థం కాగానే, అంతే వేగంగా వెనక్కి వచ్చి, తనే మృదువుగా బుగ్గన ముద్దు ఇచ్చింది చంద్రహత్థి. "మహావీరా! ఈ చంద్ర బతుకు నీకోసం! బతుకంతా నీకోసమే!!" అన్నది ఆర్ద్రంగా. "చంద్రా! అట్లా బయటికి పోవాలని ఉన్నది. తోడుగా నువ్వు వస్తావా?" ప్రేమగా అడిగినాడు పోటిసుడు, కర్రను చేతిలోకి తీసుకుంటూ. "వద్దు!" అన్నది చంద్రహత్థి. "వద్దా?" ఆశ్చర్యంగా అన్నాడు పోటిసుడు.. "ఎందుకు?" "నేను వద్దన్నది బయటికి పోవడానికి కాదు! ఈ కర్రను!" అంటూ చేతి ఊతకర్రను లాక్కొని పక్కన పెట్టేసి, "నేనే నీకు ఊతగా ఉండగా ఇక ఈ కర్రతో పనేముంది?" అంటూ నవ్వుతూ.. అతని చేతిని తన భుజాల చుట్టూ వేయించుకొని, అతని నడుము చుట్టూ చేయి వేసి బయటికి నడిపించింది. ఆ ప్రయాణం వాళ్ల జీవితం మీద తీవ్ర ప్రభావం చూపగలదని ఆ క్షణంలో వాళ్లకు తెలియదు. "చెల్లీ! పువ్వులను ఇట్లా పెట్టుకుంటే బాగున్నదా?" తెల్లని చీరను బిగుతుగా చుట్టుకొని, బారెడు మల్లెపూలను సిగలో తురుముకొని అలసుద్దికి చూపిస్తూ అన్నది రోహ. "ఇట్లా కాదు గానీ, అరగడియలో ఈ అపరంజి బొమ్మను సింగారాల చందమామగా మార్చేస్తాను రాణి గారూ!" అన్నది ఉత్సాహంగా అలసుద్ది. "ఏయ్! మళ్లా అట్లనే పిలుస్తావేందే? నేను ఎంతో ప్రేమతో నిన్ను చెల్లీ అంటుంటే.. నీవు నన్ను పరాయి దానిలా 'రాణి గారూ!' అంటావేంది?" ముద్దుగా మందలించింది రోహ. తన తప్పు గ్రహించి రెట్టించిన ఆనందంతో.. "తప్పయి పోయింది మహారాణీ! ఇకపై మనం ఇద్దరమే ఉన్నప్పుడు మాత్రం నిన్ను 'అక్కా!' అనే పిలుస్తాను. నాకు అక్కలు కూడా ఎవరూ లేరు. దేవుడిచ్చిన ఈ రోహమ్మగారు తప్ప!" అంది ధైర్యం కూడగట్టుకుంటూ. ఇప్పుడు నిజంగా నా చెల్లెలివి అనిపించుకున్నావ్! మాట తప్పితే ఇక మాటలుండవు. చెవి మెలిపెట్టి, చెంప మీద ఒక్కటిస్తా!" అన్నది నవ్వుతూ. అంతలో అణులచ్చి అనే వృద్ధపరిచారిక వాళ్ల మందిరంలోకి వచ్చింది చొరవగా. "ఏందే ఆ ఇకయికలు? ఎక్కడ ఉండాల్సిన దానివి అక్కడ ఉండు! రాచనగరి మర్యాదలు నీకు తెలియవా?" గట్టిగా అలసుద్దిని మందలించి.. "చిన్న రాజావారు ఈ సాయంత్రమే కళింగదేశానికి వెళ్లినారు. ఎప్పుడు వస్తారో తెలవదు!" అని చెప్పి.. అంతే వేగంగా వెళ్లిపోయింది. రోహ కాళ్ల కింద నేల

# తెలుగు సాహిత్యం ప్రయోగశాలకు వెళ్లాలంటే..



అటు పాల్కుర్కి సోమనాథుడు, ఇటు పావులూరి మల్లన, నన్నెచోడుడు, వేములవాడ భీమకవి, నన్నయ్య, తిక్కన, ఎర్రన, పోతన, కవయిత్రి మొల్ల, గోన బుద్ధారెడ్డి, శ్రీనాథుడు, చేమకూర వెంకటకవి రంగాజమ్మ%ొ% ఇలా చెప్పుకొంటూ పోతే తెలుగు సాహిత్య సుసంపన్న సృష్టికర్తలు, చరిత్రకు ఎక్కినవారి పేర్లను మాత్రమే చెప్పాలంటే పెద్ద ఉద్గ్రంథమే అవుతుంది.ఇక చరిత్రకు ఎక్కని మహోన్నత తెలుగు సాహితీమూర్తుల గురించి చెప్పాలంటే రెండు, మూడు ఉద్గ్రంథాలను రాయవలసి ఉంటుంది. తెలుగు సాహిత్యమూర్తుల పేర్లను అటుంచితే తెలుగు సాహిత్య చరిత్రలో నన్నయ్యకు వచ్చినంత పేరు, ప్రతిష్టలు పావులూరి మల్లనకు రాలేదు. పావులూరి మల్లన కూడా 11వ శతాబ్దంలోనే గణిత సారసంగ్రహం అనే పేరు గల గణిత గ్రంథాన్ని రాశాడని కొందరంటారు. మరికొందరు నన్నయ కంటే పావులూరి మల్లనే ముందంటారు. హితాన్ని కోరే తెలుగు సాహిత్యం పుట్టిన సమయంలోనే విజ్ఞానమయమైన గణిత సాహి త్య తేజం కూడా తెలుగు సాహిత్యాన ఆవిర్భవించింది. అయితే, మన తెలుగు సాహిత్య పండితులు అధిక శాతం పావులూరి మల్లన గురించి, ఆయన ఎప్పటివాడు, ఎక్కడివాడు? ఆయన శైవమతస్థుడా? వైష్ణవ మతస్థుడా? అతను శైవ మతస్థుడనడానికి అతని గణిత గ్రంథంలో కనపడుతున్న సాక్ష్యాలేమిటి? అన్న అంశాల మీద పరిశోధనలు చేసినంతగా అతను తన గణిత గ్రంథంలో స్పృశించిన మహోన్నత గణిత అంశాల మీద పరిశోధన చేయలేదు. తెలుగు సాహిత్యానికి ఉన్న గణిత తేజం అనిర్వచనీయం అని చాటిచెప్పలేదు.

సంస్కృతమున మహా వీరాచార్యుడు రాసిన 'గణిత సార సంగ్రహం' మల్లన రచనకు మాతృక అని కొందరంటారు. అయితే, మల్లన గణిత సార సంగ్రహంలోని పద్ధతులనే తెనిగించారు. వారి గ్రంథంలోని లెక్కలను మల్లన స్వతంత్రంగానే కల్పించారు. మల్లన తమ గణిత గ్రంథాన్ని పది అధ్యాయాలుగా విభజించారు. ఆధునిక గణితాన్ని అబ్బురపరిచే గణింతాంశాలు మల్లన గణితంలో అనేకం ఉన్నాయి. మల్లన గణిత గ్రంథంలోని పది అధ్యాయాలను క్షుణ్ణంగా అభ్యసిస్తే నేటి ఎంసెట్ వంటి అనేక గణిత పరీక్షలను సునాయాసంగా ఎదుర్కొనవచ్చు. ఉదాహరణకు సంకలన వ్యవకలన గుణకార భాగ హార వర్గ వర్గమూల ఘన ఘనమూలాది విషయాలలో పావులూరి మల్లన పద్య రచన ద్రాక్షా కదళీపాకంలా ఉంటుంది. ఘనం, ఘనమూలం కనుగొనడంలో పావులూరి మల్లన అనుసరించిన ఒక పద్ధతి ఆధునిక గణితాన్ని సైతం అబ్బురపరుస్తుంది. 1, 2, 3, 4, 5, 6, 7, 8, 9 అంకెలు చివరనున్న సంఖ్యల ఘనమూలం కనుగొనాలంటే, ముందుగా 1, 4, 5, 6, 9 అంకెలను ఒక విభాగంగానూ 2, 3, 7, 8 అంకెలను ఒక విభాగంగానూ రాసుకోవాలి. 1, 4, 5, 6, 9 అంకెలు చివరన ఉన్న సంఖ్య ఎంత పెద్దదైనా ఆ సంఖ్యల ఘనమూలం చివర అదే అంకె ఉంటుంది. ఇక 2 చివరన ఉన్న సంఖ్య ఘన మూలం చివరి అంకె 8, 3 చివరన ఉన్న సంఖ్య ఘన మూలం చివరి సంఖ్య 7 ఉంటుంది. అలాగే 8 చివరన ఉన్న ఘనమూలం చివరి అంకె 2, 7 చివరన ఉన్న ఘనమూలం చివరి అంకె 3 ఉంటుంది. ఈ నియమం గుర్తు పెట్టుకొని 1 నుంచి 9 అంకెల ఘనాలు గుర్తుపెట్టుకుంటే చాలు ఎంత పెద్ద ఘన మూలాలనైనా సులభంగా సాధించవచ్చు. 13824 అనే సంఖ్య ఘనమూలం ఎంత అంటే ముందుగా 13824ను మూడు మూడు అంకెలుగా విడగొట్టుకోవాలి. అంటే 13%ొ% 824 అని విడగొట్టుకోవాలి. ఇందు 824లో చివరి అంకె 4. కాబట్టి 13824 సంఖ్య ఘనమూలంలో చివరి అంకె 4 అని గ్రహించాలి. ఆపై 13 అనే సంఖ్య 2 ఘనానికి ఎక్కువగా 3 ఘనానికి తక్కువగా ఉన్నది. సమాధానంగా తక్కువ అంకెనే తీసుకోవాలి. ఇక్కడ తక్కువ అంకె 2ను పదుల స్థానంలో ఉంచితే సమాధానం 24 వస్తుంది. 24%శ24శ24=% 13824. ఘన మూల సంఖ్య వందల స్థానంలో ఉంటే ఇలాంటి చిన్న చిన్న సాధనలను మరికొన్నింటిని కలపవలసి ఉంటుంది.

మహా భారతంను మొట్టమొదటగా ఆంధ్రీకరించిన నన్నయ పద్యాలకంటే పావులూరి మల్లన లెక్కల పద్యాలే సులభంగా అర్థమవుతాయి. అయినప్పటికీ పావులూరి మల్లనకు రావలసినంత పేరు రాలేదు. పావులూరి మల్లన గణిత సమస్యలను నేటి 6వ తరగతి గణిత పాఠ్యాంశాలలో ప్రవేశపెట్టవచ్చును కూడా. వీటి వల్ల విద్యార్థులకు గణన సామర్థ్యం పెరగటమే గాక గణన వేగం కూడా పెరుగుతుంది. అంతేకాకుండా తక్కువ సమయంలో ఎక్కువ గణితం నేర్చుకునే సామర్థ్యం పిల్లలకు అలవడుతుంది. ఇలా మన తెలుగు పద్యాలలో గణితాన్ని అభ్యసించడం వల్ల విద్యార్థులకు ఏకకాలంలో తెలుగు భాష మీద పట్టు, గణితం మీద పట్టు రావడమే గాక విజ్ఞానాత్మక తెలుగు పారిభాషిక పద సృష్టి చేసుకునే సామర్థ్యం విద్యార్థులకు అలవడుతుంది.

కందం? రెండును యారుయు రెండును
దండిగ ముదమున ఒకటియు ధరణిని వెలగన్
మెండుగ నాలుగు నాలుగు
నిండుగ నిలువగ తెలుపు గణిత ఘన ఘనమున్

ఈ పద్యంలో చెప్పిన అంకెలను పక్కపక్కన రాసుకుంటే 262144 అనే సంఖ్య వస్తుంది. సంఖ్యను చూస్తూనే దీని ఘనం చెప్పాలంటే 262..144 అని సంఖ్యను చూడాలి. మొదట 144లో చివరి అంకె 4 కాబట్టి దీని ఘన విలువ చివరి అంకె 4 ఉంటుంది. ఇక 262 అనేది, 6 క్యూబ్‌కు 7 క్యూబ్‌కు నడుమన ఉంటుంది. కావున చిన్న అంకె 6ను పదుల స్థానంలో ఉంచితే 262144 ఘనమూలం 64 వస్తుంది. 64%శ64శ64=%262144యే అవుతుంది కదా? తెలుగు భాషలో ఈ పావులూరి గణితమే గాక ప్రతాపరుద్రుని కాలంలో సూత్ర గణితము, అచ్యుత దేవరాయ కాలమున వల్లభామాత్య కవిచే తెనిగించబడిన లీలావతి గణితం, వేంకటేశ గణితం, ఎలుగంటి పెద్దనచే రచింపబడిన ప్రకీర్ణ గణితము వంటి గణితాలున్నాయి. అంతేకాక ఆరేడు దశాబ్దాల క్రితం తెలంగాణ ప్రాంతమున తులసీ గణితం బాగా ప్రచారంలో ఉండేదని కొందరు పెద్దలు చెప్తారు. ఈ గణిత గ్రంథాలన్నీ ఆధునిక గణితము త్రోసిరాజనే స్థితిలోనే ఉన్నాయి. కానీ, ఈతరం విద్యార్థులకు ఇవి పాఠ్యాంశాలు కాకపోవడం విచారించవలసిన విషయం. నేటి విద్యార్థులు మన గణిత గ్రంథాలను పాఠ్యాంశాలుగా అభ్యసిస్తే ఏకకాలంలో అనేక అంశాలను అభ్యసించినవారవుతారు. అలాగే చేమకూర వెంకటకవి రాసిన విజయ విలాసం అనే ప్రబంధంలో

'తాసైరింపక యపర్ణ యుండగ భవద్గర్భంబున్ దాల్చితే
జోసహ్యున్ శరజన్మగాంచి యల నీహార క్షమాభృత్ కుమా
రీ సాపత్న్యము గన్న మోహపు పురంధ్రీ రత్నమౌనీవ కా
వే సర్వజ్ఞుడు నిన్నునేల తలపై నెక్కించుకో జాహ్నవీ!'

వంటి పద్యాలలో శ్లేషాలంకారం ఉంది. కవి పద ప్రయోగం ఔచిత్య వంతంగా ఉంది. పద్యం చక్కెర మడి లో అమృతంలా ఉంది. (ఈ పద్యం చక్కెర మడిలో అమృతంలా ఉందని ఎవరన్నా అంటే, పద్యాన్ని పదే పదే పాడి షుగర్ తెచ్చుకోకు అని చమత్కారాలను విసిరేవారు కొందరుంటారు. తస్మాత్ జాగ్రత్త) అంటూ తమ తమ అభిప్రాయాలను తెలియజేసిన పండితులు చాలామంది ఉన్నారు. కానీ, పర్ణములు (ఆకులు) కూడా భుజించకుం డా తపము చేసిన అపర్ణ అని పిలువబడే పార్వతీ మాత తనకు వచ్చిన గర్భాన్ని భరించలేకుండా ఉంటే, ఆ గర్భా న్ని గంగమ్మ స్వీకరించిన విధానంలో ఆధునిక విజ్ఞానంలోని సరోగసి ఛాయలున్నాయని ప్రయోగశాల ముఖం చూచిన పండితులు ఎంతమంది ఉన్నారు? ఈ పద్యం లో కవి కుమారస్వామిని శరజన్ముడు అని సంబోధించాడు. శరము అంటే నీరు, రెల్లు అనే అర్థాలున్నాయి. పాతకాలపు జీవశాస్త్ర విజ్ఞానంలో నీటికి రెల్లుకు చాలా ప్రాధాన్యం ఉన్నది. కాకుంటే ఆ వైద్యం నేడు చాలా మొరటు అనిపిస్తుంది. ఆ మొరటును పక్కనపెట్టి అక్కడి జ్ఞాన ప్రక్రియ గురించి ఆలోచిస్తే ఆధునిక జీవశాస్త్రం మరింత వేగవంతం చేసే అవకాశం కొంత మేర వస్తుంది. నేటి తరం విద్యార్థుల కన్నా ఇలాంటి విషయాలున్న పద్యాలను అర్థవంతంగా, సశాస్త్రీయంగా కొంతలో కొంత బోధించగలిగితే తెలుగు సాహిత్యం ప్రయోగశాలకు వెళ్లగలుగుతుంది. తెలుగంటే చిన్నచూపు వలదోయ్.. అనే స్థాయికి విద్యార్థులు వస్తారు. లేకుంటే తెలుగు సాహిత్యంలో అది ఉంది, ఇది ఉంది, అంతా ఉంది, ఎంతో ఉంది. ఆహా ఓహో అని అనుకోవడం తప్పించి మరేమీ ఉండదు.

# మీ సిబిల్ స్కోర్ ఫాస్ట్‌గా పెరగాలంటే వెంటనే ఇలా చేయండి.. లైట్ తీసుకుంటే లోన్స్..

నేటి కాలంలో పర్సనల్, హెూమ్ లోన్ వంటి రుణాలు పొందాలంటే క్రెడిట్ స్కోరు అత్యంత కీలకం. మీ స్కోరు బాగుంటేనే బ్యాంకులు లోన్ ఇస్తాయి. సకాలంలో వాయిదాలు చెల్లించడం, క్రెడిట్ లిమిట్‌ను సమర్థవంతంగా వినియోగించుకోవడం, క్రమం తప్పకుండా క్రెడిట్ రిపోర్ట్‌ను తనిఖీ చేసుకోవడం ద్వారా మీ క్రెడిట్ స్కోరును ఎలా పెంచుకోవచ్చు అనేది ఈ స్టోరీలో తెలుసుకుందాం.. నేటి కాలంలో బ్యాంకుల నుండి పర్సనల్ లోన్, హెూమ్ లోన్ లేదా వాహన రుణం తీసుకోవాలంటే అత్యంత కీలకమైనది క్రెడిట్ స్కోరు. మీ క్రెడిట్ స్కోరు బాగుంటేనే బ్యాంకులు మిమ్మల్ని నమ్మి లోన్ ఇస్తాయి. ఒకవేళ స్కోరు తక్కువగా ఉంటే లోన్స్ రావడం చాలా కష్టం. వచ్చినా ఎక్కువ వడ్డీ కట్టాల్సి ఉంటుంది. మరి మీ క్రెడిట్ స్కోరును మెరుగుపరుచుకుని, ఆర్థిక క్రమశిక్షణను ఎలా కాపాడుకోవాలి అనేది ఇప్పుడు తెలుసుకుందాం..




### చెల్లింపుల్లో క్రమశిక్షణే ముఖ్యం

క్రెడిట్ స్కోరు అనేది మీరు గతంలో తీసుకున్న అప్పులను ఎంత బాధ్యతగా తిరిగి చెల్లించారో తెలిపే ఒక కొలమానం. మీరు తీసుకున్న క్రెడిట్ కార్డు బిల్లులు లేదా బ్యాంక్ లోన్ %జువీ×%లను గడువు తేదీ కంటే ముందే చెల్లించడం అలవాటు చేసుకోవాలి. ఒక్క నెల వాయిదా తప్పినా అది మీ క్రెడిట్ స్కోరుపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతుంది. సకాలంలో చెల్లింపులు చేసే వ్యక్తిని బ్యాంకులు నమ్మదగ్గ కస్టమర్‌గా పరిగణిస్తాయి.

### రుణ వినియోగం

మీకు ఎంత లోన్ అమౌంట్ అందుబాటులో ఉంది. మీరు అందులో ఎంత ఉపయోగిస్తున్నారు అనేది కూడా మీ స్కోరును ప్రభావితం చేస్తుంది. ముఖ్యంగా క్రెడిట్ కార్డు వినియోగదారులు తమకు ఉన్న లిమిట్ మొత్తాన్ని వాడేయకూడదు. రుణ మొత్తాన్ని వివిధ అవసరాలకు సముచితంగా విభజించి వాడుకోవడం వల్ల మీ ఆర్థిక స్థిరత్వం మెరుగుపడుతుంది. తద్వారా క్రెడిట్ స్కోరు తగ్గకుండా ఉంటుంది.

### క్రెడిట్ నివేదిక చెక్

చాలామంది చేసే తప్పు ఏమిటంటే.. లోన్ అవసరమైనప్పుడే క్రెడిట్ స్కోరును చూస్తారు. కానీ కనీసం ఏడాదికి ఒకసారి మీ క్రెడిట్ రిపోర్టును క్షుణ?ంగా పరిశీలించడం చాలా ముఖ్యం. మీరు చెల్లించేసిన లోన్ ఇంకా ఆక్టివ్ అని చూపిస్తుందా? మీ పేరు మీద మీకు తెలియని లోన్లు ఏమైనా ఉన్నాయా?, బ్యాలెన్స్ మొత్తంలో ఏవైనా తప్పులు ఉన్నాయా? వంటి లోపాలు ఉంటే వెంటనే సంబంధిత క్రెడిట్ ఏజెన్సీని సంప్రదించి ఫిర్యాదు చేయాలి. పొరపాట్లను సరిదిద్దుకోవడం వల్ల సహజంగానే మీ స్కోరు పెరుగుతుంది.

# మీ పాన్ కార్డ్ యాక్టివ్‌గానే ఉందా..? వెంటనే ఇలా చెక్ చేసుకోండి!




ఆధార్-పాన్ లింక్ గడువు ముగిసినందున మీ పాన్ కార్డ్ పనిచేస్తుందో లేదో తెలుసుకోవడం ముఖ్యం. మీ పాన్ స్టేటస్‌ని ఆన్‌లైన్‌లో సులభంగా తనిఖీ చేయవచ్చు. ఆదాయపు పన్ను వెబ్‌సైట్‌లో మీ పాన్ నంబర్, మొబైల్ నంబర్‌తో స్టేటస్‌ని సరిచూసుకోండి. యాక్టివ్‌గా లేని పాన్ ఆర్థిక కార్యకలాపాలకు ఆటంకం కలిగిస్తుంది. పాక్ కార్డ్, ఆధార్ కార్డ్‌తో లింక్ చేయడానికి కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన గడువు ముగిసింది. డిసెంబర్ 31, 2025 గడువుకు ముందు ఆధార్ కార్డుతో లింక్ చేయకపోతే పాన్ కార్డులు పనిచేయవని ప్రభుత్వం గతంలో ప్రకటించింది. గడువు పొడిగింపుకు సంబంధించి ఎటువంటి ప్రకటన లేనందున, తమ పాన్‌ను ఆధార్‌తో లింక్ చేయడంలో విఫలమైన వినియోగదారుల పాన్ కార్డు పనిచేయకపోవచ్చు. అయితే మీ పాన్ కార్డ్ యాక్టివ్‌గా ఉందో లేదో మీకు తెలియకపోతే, భయపడాల్సిన అవసరం లేదు. వినియోగదారులు కొన్ని నిమిషాల్లో తమ పాన్ కార్డు స్థితిని ఆన్‌లైన్‌లో తనిఖీ చేయవచ్చు. మీ పాన్ స్థితిని తనిఖీ చేయడానికి, మీకు మీ పాన్, దానికి లింక్ చేయబడిన అదే మొబైల్ నంబర్ అవసరం. ముందుగా అధికారిక ఆదాయపు పన్ను ఇ-ఫైలింగ్ వెబ్‌సైట్ %ఱఅఎశీఎఝఇఱఅఎఝవ-టఱశ్రీఱఅస్త్ర.స్త్రశీజ.ఱఅ% ని సందర్శించండి. వెబ్‌సైట్ హెూమ్‌పేజీకి నావిగేట్ చేసి, క్విక్ లింక్స్ విభాగంలో "పాన్ స్థితిని ధ ృవీకరించండి" ఎంపికకు వెళ్లండి. ఈ ఎంపికపై క్లిక్ చేయండి. మీరు కొత్త పేజీకి మళ్ళించబడతారు, అక్కడ మీరు మీ పాన్ నంబర్, పేరు, పుట్టిన తేదీ, మొబైల్ నంబర్ వంటి కొన్ని వివరాలను అందించాలి. మీ పాన్‌తో లింక్ చేయబడిన మొబైల్ నంబర్‌ను నమోదు చేయండి. వివరాలు పూరించిన తర్వాత, కొనసాగించుపై క్లిక్ చేయండి OTPని ఎంటర్ చేసి, 'ధ ృవీకరించు' ఎంపికపై క్లిక్ చేయండి. త్వరలోనే మీరు మీ పాన్ కార్డ్ స్క్రీన్ పూర్తి స్థితిని చూడగలుగుతారు. ఇది మీ పాన్ యాక్టివ్‌గా ఉందా లేదా ఇన్‌యాక్టివ్‌గా ఉందా అని స్పష్టంగా తెలియజేస్తుంది. ఆదాయపు పన్ను శాఖ నిబంధనల ప్రకారం నిరీ?త సమయంలోపు పాన్, ఆధార్ లింక్ చేయకపోతే, పాన్ కార్డ్ పనిచేయదు లేదా ఇన్‌యాక్టివ్‌గా మారుతుంది. దీని ఫలితంగా అనేక ముఖ్యమైన రోజువారీ పనులను చేపట్టడంలో అంతరాయంతో పాటు ఆర్థిక పరిణామాలు సంభవించవచ్చు. కాబట్టి పాన్ స్థితిని తనిఖీ చేయడం చాలా అవసరం.

# పాన్‌ను ఆధార్‌తో లింక్ చేయకపోతే ఏమవుతుంది?




మీరు పాన్- ఆధార్ ఇంకా లింక్ చేయలేదా? వెంటనే చేసుకోవడం మంచిది. ఆధార్-పాన్ కార్డును లింక్ చేసుకోవాలని ఆదాయపు పన్ను శాఖ ఎన్నో సార్లు చెబుతూ వస్తోంది. అయితే ఈ రెండింటిని లింక్ చేయకపోతే ఏమవుతుంది? ఎలాంటి సమస్యలు తలెత్తుతాయో తెలుసుకుందాం.. ఆదాయపు పన్ను శాఖ పాన్‌ను ఆధార్ నంబర్‌తో అనుసంధానించాలని ఉత్తర్వులు జారీ చేసి చాలా సంవత్సరాలు అయ్యింది. గడువులు చాలాసార్లు పొడిగించారు. అయితే లింక్ చేయని వారు సమస్యలను ఎదుర్కోవచ్చు.

### పాన్‌ను ఆధార్‌తో లింక్ చేయకపోతే ఏమవుతుంది?

వ్యక్తులు, సంస్థల ఆర్థిక లావాదేవీలను ట్రాక్ చేయడానికి ఐటీ శాఖ పాన్‌ను జారీ చేస్తుంది. ఒకే వ్యక్తి ఒకటి కంటే ఎక్కువ పాన్‌లను ఉపయోగించకుండా ఉండటానికి ఆధార్‌తో పాన్‌ను లింక్ చేసే ప్రక్రియ అమలు చేస్తోంది. ఇప్పుడు, ఆధార్‌తో లింక్ చేయని పాన్ పనిచేయనిదిగా పరిగణించబడుతుంది. అంటే ఇది నిష్క్రియాత్మక పాన్. ఈ పాన్ ఉనికిలో ఉండదు. ఏ పనికి చెల్లుబాటు కాదని అర్థం.

కొత్త బ్యాంక్ ఖాతాను తెరవలేరు.
మీరు డీమ్యాట్ ఖాతాను తెరవలేరు.
పెద్ద ఆర్థిక లావాదేవీలు సాధ్యం కాదు.
రుణం పొందలేరు.
ఐటీ రిటర్న్ దాఖలు చేయడం సాధ్యం కాదు.
తిరిగి చెల్లింపు అందుబాటులో లేదు.
TDS రెండు రెట్లు తగ్గించబడుతుంది.

### పాన్-ఆధార్‌లను ఇప్పటికీ లింక్ చేయవచ్చా?

పాన్‌ను ఇప్పటికీ ఆధార్‌తో లింక్ చేయవచ్చు. ఆలస్య లింక్ రుసుము చెల్లించడం ద్వారా దాన్ని లింక్ చేయడం సాధ్యమవుతుంది. విజయవంతంగా లింక్ చేసిన తర్వాత పాన్ తిరిగి యాక్టివేట్ అవుతుంది. ఈ రెండింటిని లింక్ చేయకపోతే డియాక్టివేట్ అవుతుంది. అయితే, పాన్ యాక్టివేట్ అయ్యే వరకు అది పనిచేయని స్థితిలో ఉంటుందని గమనించడం ముఖ్యం.

### పాన్ ఆధార్‌తో లింక్ అయిందో లేదో ఎలా చెక్ చేసుకోవాలి?

ఆదాయపు పన్ను శాఖ ఈ-ఫైలింగ్ పోర్టల్‌కు వెళ్లండి.
ప్రధాన పేజీలోని 'క్విక్ లింక్స్' విభాగంలో 'లింక్ ఆధార్ స్టేటస్' పై క్లిక్ చేయండి.
మీ పాన్-ఆధార్ నంబర్‌ను నమోదు చేయండి.
'వ్యూ లింక్ ఆధార్ స్టేటస్' పై క్లిక్ చేయండి.
ఇప్పుడు మీరు మీ పాన్ నంబర్ ఆధార్‌తో లింక్ అయ్యిందో లేదో తెలుసుకోవచ్చు.

### SMS ద్వారా తెలుసుకోండి..

అలాగే మీరు SMS ద్వారా స్థితిని సులభంగా తనిఖీ చేయవచ్చు. మీ మొబైల్ నంబర్ qT+& UIDPAN <aaadhaar num-ber> <PAN Number అని టైప్ చేసి ఈ సందేశాన్ని 567678 లేదా 56161 కు పంపండి.

# సాంకేతిక లోపంతో ఖాతాలో రూ.40 కోట్లు.. నిమిషాల్లో రూ.1.75 కోట్ల లాభం.. కట్ చేస్తే..




ఒక చిన్నపాటి సాంకేతిక లోపంతో ఒక ట్రేడర్ అకౌంట్లో ఏకంగా 40 కోట్ల రూపాయల వరకు వచ్చి చేరాయి. పైగా 1.75 కోట్ల రూపాయల వరకు లాభం కూడా వచ్చింది. చివరకు ఇది బాంబే కోర్టుకు చేరింది. దీనిపై విచారణ చేపట్టిన న్యాయం స్థానం సంచలన తీర్పు ఇచ్చింది.. ఒక టెక్నికల్ ఇష్యూ కారణంగా ఓ ట్రేడర్ అకౌంట్లో రూ.40 కోట్లు వచ్చి పడ్డాయి. ఆ డబ్బును అతడు స్టాక్స్‌లో పెట్టుబడి పెట్టగా 20 నిమిషాల్లో ఏకంగా రూ.1.75 కోట్ల లాభం వచ్చింది. అయితే అనుకోకుండా అతడి ఖాతాలో జమ అయిన తమ డబ్బుతో ట్రేడర్ లాభాలు పొందినట్లు ఆరోపిస్తూ.. కోటక్ సెక్యూరిటీస్ కోర్టును ఆశ్రయించింది. ఈ కేసులో న్యాయస్థానం ఇచ్చిన తీర్పుతో ఈ వ్యవహారం వైరల్‌గా మారింది. అయితే జరిగిన పొరపాటును గుర్తించిన కోటక్ సెక్యూరిటీస్.. ట్రేడర్‌ను సంప్రదించింది. డబ్బును వెనక్కి ఇవ్వాలని కోరింది. దీంతో కొంత కాలం తర్వాత అతడు కోటక్ నుంచి జమ అయిన రూ.40 కోట్లను తిరిగి ఇచ్చాడు. అయితే రూ.40 కోట్లతో పాటు వాటిని స్టాక్స్‌లో పెట్టి ఆర్జించిన రూ.1.75 కోట్ల లాభాన్ని కూడా తమకే ఇవ్వాలని కోటక్ డిమాండ్ చేసింది. లాభంగా పడిన ఈ డబ్బును తిరిగి ఇచ్చేందుకు అంగీకరించకపోవడంతో ఈ వ్యవహారం బాంబే హైకోర్టుకు చేరింది. మగువలకు శుభవార్త.. పతనమవుతున్న బంగారం, వెండి ధరలు.. ఎంత తగ్గిందంటే..! బాంబే హైకోర్టు ఒక ముఖ్యమైన స్టాక్ మార్కెట్ కేసులో ఒక కీలక తీర్పును వెలువరించింది. తన బ్రోకరేజ్ హౌస్, కోటక్ సెక్యూరిటీస్‌లో సాంకేతిక లోపం కారణంగా ఒక ఫ్యూచర్స్ అండ్ ఆప్షన్స్ వ్యాపారికి రూ.1.75 కోట్ల లాభాలను నిలుపుకోవడానికి కోర్టు అనుమతించింది.

### 20 నిమిషాల్లో 1.75 కోట్లు:

2022లో వ్యాపారి గజానన్ రాజ్‌గురు ట్రేడింగ్ ఖాతాలో పొరపాటున రూ.40 కోట్లు (సుమారు 1.75 బిలియన్) మార్జిన్ జమ అయింది. కోటక్ సెక్యూరిటీస్‌లో జరిగిన సాంకేతిక లోపం కారణంగా ఈ మొత్తం జోడించింది. ఈ అదనపు మార్జిన్‌ను ఉపయోగించి వ్యాపారి దాదాపు 20 నిమిషాల్లో ట్రేడ్‌ను అమలు చేసి, రూ.1.75 కోట్ల (సుమారు %వి%1.75 బిలియన్) లాభాన్ని ఆర్జించాడు. ఈ కేసులో కోటక్ సెక్యూరిటీస్ మొత్తం ప్రక్రియలో ఎటువంటి ఆర్థిక నష్టాన్ని చవిచూడలేదని బాంబే హైకోర్టు తీర్పు ఇచ్చింది. వ్యాపారి లాభాలను తన స్వంత అవగాహన, రిస్క్ తీసుకోవడం ద్వారా ఆర్జించాడని, మోసం ద్వారా కాదని తెలిపింది. అందుకే దీనిని "అన్యాయమైన ప్రయోజనం" అని పిలవడం తప్పు అని పేర్కొంది. ఇది అన్యాయంగా సంపాదించిన డబ్బు కూడా కాదని న్యాయస్థానం వ్యాఖ్యానించింది. ట్రేడర్ సొంత రిస్క్‌పై స్టాక్స్‌లో పెట్టినందువల్ల లాభం కూడా అతడికే సొంతమవుతుందని కోర్టు స్పష్టం చేసింది. అయితే విచారణలో భాగంగా ట్రేడర్ తమ డబ్బుతో సంపాదించిన మొత్తాన్ని తమకు ఇచ్చేస్తే అతడికి రూ.50 లక్షలు ఇస్తామని కోటక్ సెక్యూరిటీస్ ఆఫర్ ఇవ్వగా అందుకు అతడు తిరస్కరించాడు. ఈ కేసు తదుపరి విచారణ ఫిబ్రవరి 4కు వాయిదా వేస్తున్నట్లు బాంబే హైకోర్టు తెలిపింది.

# మీ పాలసీ ల్యాప్స్ అయ్యిందా? మీకో సువరా? వకాశం.. ఎలాంటి ఛార్జీలు లేకుండా పునరుద్ధరించుకోండి!

భారీ ఆలస్య రుసుములతో భారం పడటం వల్ల ప్రజలు తరచుగా తమ పాలసీలను పునరుద్ధరించుకోవడంలో విఫలమవుతారు. ఈ కస్టమర్ సమస్యను గుర్తించి, LIC ఈసారి ఆకర్షణీయమైన రాయితీలను అందించింది. ఆగిపోయిన వ్యక్తిగత పాలసీలను పునరుద్ధరించడానికి LIC ఒక ప్రచారాన్ని ప్రారంభించింది. మీ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (LIC) పాలసీ ఏదైనా కారణం చేత నిలిచిపోయిన దాన్ని పునరుద్ధరించాలనుకుంటే ఈ వార్త మీకు చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఆగిపోయిన వ్యక్తిగత పాలసీలను పునరుద్ధరించడానికి LIC ఒక ప్రచారాన్ని ప్రారంభించింది. ఈ ప్రచారం జనవరి 1, 2026న ప్రారంభమైంది. మార్చి 2, 2026 వరకు కొనసాగుతుంది. ఈ రెండు నెలల్లో మీరు మీ పాత, నిలిచిపోయిన "నాన్-లింక్డ్" పాలసీలను తక్కువ ఖర్చుతో పునరుద్ధరించవచ్చు. భారీ ఆలస్య రుసుములతో భారం పడటం వల్ల ప్రజలు తరచుగా తమ పాలసీలను పునరుద్ధరించుకోవడంలో విఫలమవుతారు. ఈ కస్టమర్ సమస్యను గుర్తించి, %వా×జ% ఈసారి ఆకర్షణీయమైన రాయితీలను అందించింది. నాన్-లింక్డ్ ఇన్సూరెన్స్ ప్లాన్‌లపై ఆలస్య రుసుములు 30% వరకు తగ్గిస్తోంది. గరిష్టంగా రూ.5,000 తగ్గింపు లభిస్తుంది. సూక్ష్మ బీమా పాలసీలు తీసుకున్న పేద వర్గాల వారికి, 100% ఆలస్య రుసుము మినహాయింపు అందుబాటులో ఉంది. అంటే వారు జరిమానాగా ఒక్క రూపాయి కూడా చెల్లించాల్సిన అవసరం లేదు. క్లిష్ట పరిస్థితులు లేదా ఆర్థిక ఇబ్బందుల కారణంగా సకాలంలో ప్రీమియంలు చెల్లించలేకపోయిన పాలసీదారుల కోసం ఈ ప్రచారం అని %వా×జ% స్పష్టం చేసింది. ప్రీమియం చెల్లింపు కాలంలో నిలిపివేసినా, కానీ ఇంకా మెచ్యూరిటీకి చేరుకోని పాలసీలను ఈ పథకం కింద పునరుద్ధరించవచ్చు. ఈ తగ్గింపు ఆలస్య రుసుముకు మాత్రమే వర్తిస్తుంది. పాలసీని పునరుద్ధరించడానికి వైద్య లేదా ఆరోగ్య పరీక్ష అవసరమైతే ఎటువంటి రాయితీలు అందించవు. ప్రకారం.. పాలసీ యాక్టివ్‌గా ఉంటేనే బీమా పూర్తి ప్రయోజనం లభిస్తుంది. పాలసీ యాక్టివ్‌గా ఉంటే మరణ ప్రయోజనం లేదా ఇతర మెచ్యూరిటీ ప్రయోజనాలను పొందడం కష్టమవుతుంది. మీ రిస్క్ కవర్‌ను పునరుద్ధరించడానికి ఈ ప్రచారం ఒక అదుతేమైన మార్గం. మీకు ల్యాప్స్ అయిన పాలసీ ఉంటే ఈ ప్రత్యేక తగ్గింపు పొందడానికి మీ సమీపంలోని LIC బ్రాంచ్‌ను సందర్శించండి లేదా మీ ఏజెంట్‌ను కలవండి. ఈ అవకాశం మార్చి 2, 2026 వరకు మాత్రమే అందుబాటులో ఉంటుందని గుర్తించుకోండి.




# తక్కువ ధరల్లో 365 రోజుల పాటు వ్యాలిడిటీ అందించే 15 రీఛార్జ్ ప్లాన్స్ ఇవే!




కొత్త ఏడాదిలో రకరకాల రీఛార్జ్ ప్లాన్‌లను తీసుకువస్తున్నాయి. అయితే 365 రోజు పాటు వ్యాలిడిటీ అందించే ప్లాన్‌లు కూడా ఉన్నాయి. తక్కువ ధరల్లో ఏడాది పాటు వ్యాలిడిటీ ఇస్తున్నాయి. మరి మీరు నెలనెల రీఛార్జ్ బాధ లేకుంటే ఏడాది పాటు తీసుకుంటే టెన్షన్ లేకుండా ఉంటుంది. 365 రోజుల పాటు వ్యాలిడిటీ అందించే 15 రీఛార్జ్ ప్లాన్‌ల గురించి తెలుసుకుందాం..

**1.BSNL రూ. 2399 ప్లాన్:**

ఈ ప్లాన్ 365 రోజుల చెల్లుబాటుతో వస్తుంది. ఈ ప్లాన్ తో కస్టమర్లు అన్ని నెట్‌వర్క్‌లలో అపరిమిత కాలింగ్, రోజుకు 100 %వామీ%లు, రోజుకు 2.5% డేటా పొందుతారు. మొత్తం 912% ఇంటర్నెట్ వేగం 40%కి తగ్గిపోతుంది. గతంలో ఈ ప్లాన్ రోజుకు 2% డేటాను అందించింది. కానీ ప్రస్తుత ఆఫర్ ప్రకారం, ఇది రోజుకు 2.5% డేటాను అందిస్తుంది. ఈ ఆఫర్ డిసెంబర్ 24, 2025న ప్రారంభమైంది. జనవరి 31, 2026 వరకు అందుబాటులో ఉంటుంది. ధర, చెల్లుబాటును పరిగణనలోకి తీసుకుంటే ఈ ప్లాన్ రోజువారీ ధర రూ.6.57కి చేరుకుంటుంది.

**2. BSNL రూ. 2799 ప్లాన్:**

బీఎస్ఎన్ఎల్ తన కస్టమర్ల కోసం 365 రోజుల ప్లాన్‌ను ప్రారంభించింది. దీని ధర రూ. 2799. ఈ ప్లాన్ ఈరోజు (డిసెంబర్ 26) నుండి వినియోగదారులకు అందుబాటులోకి వచ్చింది. ధర, చెల్లుబాటును పరిగణనలోకి తీసుకుంటే ఈ ప్లాన్ రోజువారీ ధర రూ. 7.66. ఈ ప్లాన్‌తో వినియోగదారులు అన్ని నెట్‌వర్క్‌లకు అపరిమిత కాల్స్, రోజుకు 3% డేటా (మొత్తం 1095%), రోజుకు 100 లను పొందుతారు. ధర, చెల్లుబాటు ఆధారంగా ఈ ప్లాన్ రోజువారీ ధర రూ. 7.66.

**3. జియో రూ.3599 ప్లాన్:**

ఈ ప్లాన్ 365 రోజుల చెల్లుబాటుతో వస్తుంది. వినియోగదారులకు అపరిమిత కాల్స్, రోజుకు 2.5% డేటా, మొత్తం 365 రోజుల పాటు రోజుకు 100 లను అందిస్తుంది. ఈ ప్లాన్‌లో అపరిమిత 5% డేటా కూడా ఉంటుంది. అదనంగా ఈ ప్లాన్ వినియోగదారులు క్లౌడ్‌కు యాక్సెస్ పొందుతారు. వెబ్‌సైట్ ప్రకారం ఈ ప్లాన్ వినియోగదారులు 90 రోజుల పాటు ఉచిత సభ్యత్వాన్ని కూడా పొందుతారు. మీరు వెబ్‌సైట్‌లో ఆఫర్ వివరాలను తనిఖీ చేయవచ్చు. ధర, చెల్లుబాటును పరిగణనలోకి తీసుకుంటే ఈ ప్లాన్ రోజువారీ ధర రూ.9.86 వరకు ఉంటుంది.

**4. జియో రూ.3999 ప్లాన్:**

ఈ ప్లాన్ 365 రోజుల చెల్లుబాటుతో వస్తుంది. వినియోగదారులకు అపరిమిత కాల్స్, రోజుకు 2.5% డేటా, మొత్తం 365 రోజుల పాటు రోజుకు 100 లను అందిస్తుంది. ఈ ప్లాన్‌లో అపరిమిత 5% డేటా కూడా ఉంటుంది. అదనంగా ఈ ప్లాన్ కస్టమర్లు ఫ్యాన్‌కోడ్ సబ్‌స్క్రిప్షన్‌తో పాటు క్లౌడ్‌కు యాక్సెస్ పొందుతారు. వారు 90 రోజుల పాటు ఉచిత సబ్‌స్క్రిప్షన్‌ను కూడా పొందుతారు. ధర, చెల్లుబాటును పరిగణనలోకి తీసుకుంటే ఈ ప్లాన్ రోజువారీ ధర రూ.10.95 వరకు ఉంటుంది.

**5. ఎయిర్‌టెల్ రూ.1849 ప్లాన్**

ఇది ఎయిర్‌టెల్ కాల్, -మాత్రమే ప్లాన్. ఇందులో డేటా ఉండదు. ఈ ప్లాన్ 365 రోజుల చెల్లుబాటుతో వస్తుంది. ఈ ప్లాన్‌తో కస్టమర్లు అపరిమిత కాల్‌లు, మొత్తం 3600 సందేశాలను పొందుతారు. ఈ ప్లాన్‌లో ఉచిత హలో ట్యూన్స్, స్పామ్ కాల్/ హెచ్చరికలు, పెర్ప్లెక్సిటీ ప్రో సబ్‌స్క్రిప్షన్ కూడా ఉన్నాయి.

# మగువలకు శుభవార్త.. పతనమవుతున్న బంగారం వెండి ధరలు.. ఎంత తగ్గిందంటే..!



ప్రస్తుతం బంగారం, వెండి ధరల్లో మార్పులు చోటు చేసుకుంటున్నాయి. ఒక రోజు తగ్గితే మరో రోజు అంతకు రెట్టింపుగా పెరుగుతోంది. అయితే మన భారతీయ సాంప్రదాయంలో బంగారం ధరలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుంటారు. ప్రస్తుతం బంగారం.. కొత్త సంవత్సరం మొదటి వారంలో బంగారం, వెండి ధరలు గణనీయమైన హెచ్చుతగ్గులను చవిచూశాయి. ఇండియా బులియన్ జ్యువెలర్స్ అసోసియేషన్ (%×దీజీూ%) డేటా ప్రకారం ఈ వారం బంగారం ధరలు తగ్గాయి. వెండి ధరలు కూడా తగ్గాయి. ఐదు రోజుల ట్రేడింగ్‌లో బంగారం 10 గ్రాములకు రూ.1,990 వరకు తగ్గింది. అదే సమయంలో వెండి కూడా భారీగానే తగ్గింది. పది గ్రాములకు రూ.890 వరకు తగ్గింది. అయితే ప్రస్తుతం 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారంపై 380 రూపాయలు తగ్గింది. అలాగే 22 క్యారెట్లపై 280 రూపాయల వరకు తగ్గుముఖం పట్టింది. ఇక వెండి విషయానికొస్తే.. ఇక్కడ మాత్రం భారీగా తగ్గింది. కిలో వెండిపై ఏకంగా 4000 రూపాయల వరకు దిగి వచ్చింది.

### ప్రస్తుతం ధరలు:

24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,35,820 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,24,500 వద్ద ట్రేడవుతోంది. ఇక వెండి విషయానికొస్తే కిలో వెండి ధర తగ్గిన తర్వాత రూ.2,40,000 వద్ద కొనసాగుతోంది. హైదరాబాద్‌లో రూ.2,56,000 వద్ద కొనసాగుతోంది. దేశ రాజధాని ఢిల్లీలో కూడా ఇవే పరిస్థితులు నెలకొన్నాయి. అక్కడ 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,35,970 గా నమోదవగా, కిలో వెండి ధర రూ.2.40 లక్షల వద్ద స్థిరంగా ఉంది. దేశంలోని వివిధ ప్రధాన నగరాల్లో పన్నులు మరియు రవాణా ఖర్చుల ద ృష్ట్యా ఈ ధరల్లో స్వల్ప మార్పులు కనిపిస్తున్నప్పటికీ, మొత్తంగా బులియన్ మార్కెట్ నేడు నష్టాల్లోనే ముగిసింది. రానున్న రోజుల్లో గ్లోబల్ మార్కెట్ ఒడిదుడుకులను బట్టి ఈ ధరలు మరింత మారే అవకాశం ఉంది.

## మీ జీతం ఎంత తక్కువైనా పర్లేదు..

# ఈ రూల్ పాటిస్తే మీరే ధనవంతులు!

50-30-20 రూల్ అనేది వ్యక్తిగత ఖర్చులను నియంత్రించి పొదుపును పెంచుకోవడానికి ఒక ప్రభావవంతమైన బడ్జెటింగ్ విధానం. నికర ఆదాయంలో 50 శాతం అవసరాలకు, 30 శాతం కోరికలకు, మిగిలిన 20 శాతం పొదుపు, పెట్టుబడులకు కేటాయించడం ద్వారా ఆర్థిక స్థిరత్వం ఏర్పడుతుంది.



వ్యక్తిగత ఖర్చులను నియంత్రించి పొదుపును పెంచుకోవాలనుకునే వారికి 50-30-20 రూల్ ఒక సులభమైన, సమర్థవంతమైన బడ్జెటింగ్ విధానంగా మారుతోంది. ఆర్థిక నిపుణుల ప్రకారం.. ఈ నియమాన్ని సరైన విధంగా అమలు చేస్తే నెలవారీ జీతాన్ని సమతుల్యంగా వినియోగించుకోవడంతో పాటు భవిష్యత్తుకు బలమైన ఆర్థిక భద్రత ఏర్పడుతుంది. ఈ విధానం ప్రకారం వ్యక్తి తన నికర ఆదాయాన్ని మూడు భాగాలుగా విభజించాలి. మొత్తం ఆదాయంలో 50 శాతం అవసరమైన ఖర్చులకు కేటాయించాలి. వీటిలో ఇల్లు అద్దె, కిరాణా సరుకులు, విద్యుత్ బిల్లులు, రవాణా వంటి తప్పనిసరి ఖర్చులు వస్తాయి. ఖర్చులు ఈ పరిమితిని దాటకుండా చూసుకోవడం ఈ నియమంలోని మొదటి మెట్టు. తదుపరి 30 శాతం వ్యక్తిగత కోరికలు లేదా జీవనశైలి ఖర్చులకు కేటాయించాలి. ఇందులో బయట భోజనం, సినిమాలు, షాపింగ్, ట్రావెల్ వంటి అవసరం కాని కానీ మనసుకు ఆనందం ఇచ్చే ఖర్చులు ఉంటాయి. నిపుణులు చెబుతున్నదేమిటంటే ఈ భాగాన్ని నియంత్రణలో ఉంచితే ఆర్థిక ఒత్తిడి తగ్గుతుంది. మిగిలిన 20 శాతం తప్పనిసరిగా పొదుపు, పెట్టుబడులకు మళ్లించాలి. ఇందులో ఎమర్జెన్సీ ఫండ్, రిటైర్మెంట్ సేవింగ్స్, మ్యూచువల్ ఫండ్లు లేదా ఇతర పెట్టుబడులు ఉండవచ్చు. ముఖ్యంగా ఈ 20 శాతం భాగాన్ని ముందుగా విడిగా ఉంచడం మంచి అలవాటుగా భావిస్తున్నారు. అయితే ఆదాయం తక్కువగా ఉన్నవారు లేదా పెద్ద నగరాల్లో అధిక అద్దె చెల్లించే వారు ఈ శాతాలను కొంతవరకు మార్చుకోవచ్చని ఆర్థిక నిపుణులు సూచిస్తున్నారు. అయినప్పటికీ ఖర్చు, పొదుపు మధ్య సమతుల్యతను నేర్పే ప్రాథమిక ఫ్రేమ్‌వర్క్‌గా 50-30-20 రూల్ ఇప్పటికీ అత్యంత ప్రజాదరణ పొందుతోంది. సరైన క్రమశిక్షణతో అమలు చేస్తే దీర్ఘకాలిక ఆర్థిక స్థిరత్వం సాధ్యమవుతుందని నిపుణులు చెబుతున్నారు.

## అభిషేక్ త్వరగా అవుటవ్వడమే మంచిదైంది..

# మాజీ కోచ్ సంచలన వ్యాఖ్యలు

టీ20 వరల్డ్ కప్ 2026లో టీమిండియా సెమీఫైనల్‌కు దూసుకెళ్లినప్పటికీ, జట్టులోని కొందరు యువ ఆటగాళ్ల ఫామ్ ఇంకా ఆందోళనకరంగానే ఉంది. ముఖ్యంగా ఐపీఎల్‌లో సిక్సర్ల వర్షం కురిపించి, భారీ అంచనాలతో బరిలోకి దిగిన అభిషేక్ శర్మకు ఈ మెగా టోర్నీ ఒక పీడకలలా మారింది.



టీ20 వరల్డ్ కప్ 2026లో టీమిండియా సెమీఫైనల్‌కు దూసుకెళ్లినప్పటికీ, జట్టులోని కొందరు యువ ఆటగాళ్ల ఫామ్ ఇంకా ఆందోళనకరంగానే ఉంది. ముఖ్యంగా ఐపీఎల్‌లో సిక్సర్ల వర్షం కురిపించి, భారీ అంచనాలతో బరిలోకి దిగిన అభిషేక్ శర్మకు ఈ మెగా టోర్నీ ఒక పీడకలలా మారింది. జింబాబ్వేపై మెరుపు హాఫ్ సెంచరీతో ఆకట్టుకున్నప్పటికీ, ఆ తర్వాత జరిగిన మ్యాచ్‌ల్లో వరుసగా విఫలమవుతూ వస్తున్నాడు. వెస్టిండీస్‌తో జరిగిన కీలకమైన సూపర్ 8 పోరులో కేవలం 10 పరుగులు మాత్రమే చేసి పెవిలియన్ చేరాడు. బ్యాటింగ్‌లోనే కాదు, ఫీల్డింగ్‌లో కూడా అభిషేక్ రెండు ఈజీ క్యాచ్‌లను చేజార్చి జట్టును ఇబ్బందుల్లోకి నెట్టాడు. అయితే అతడి వైఫల్యంపై టీమిండియా మాజీ కోచ్ అభిషేక్ నాయర్ చేసిన విశ్లేషణ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అభిషేక్ శర్మ త్వరగా అవుట్ అవ్వడం టీమిండియాకే మేలు చేసిందని నాయర్ అనడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది. సాధారణంగా ఏ కోచ్ అయినా తన ఆటగాడు అవుట్ అయితే బాధపడతాడు, కానీ నాయర్ మాత్రం అభిషేక్ శర్మ అవుట్ అవ్వడాన్ని సానుకూల కోణంలో చూశారు. టీ20 క్రికెట్ అనేది కేవలం ఎక్కువ పరుగులు చేయడం మాత్రమే కాదు, తక్కువ బంతుల్లో ఎక్కువ ఇంపాక్ట్ చూపించడం అని ఆయన అభిప్రాయపడ్డారు. వెస్టిండీస్‌తో మ్యాచ్‌లో అభిషేక్ శర్మ 11 బంతులు ఆడి కేవలం 10 పరుగులు మాత్రమే చేశాడు. ఆ సమయంలో అతడు క్లీన్ హిట్టింగ్ చేయలేక స్ట్రగుల్ అవుతున్నట్లు కనిపించింది. ఒకవేళ అభిషేక్ అలాగే క్రీజులో ఉండి మరిన్ని బంతులు వృధా చేసి ఉంటే, రన్ రేట్ తగ్గిపోయేదని నాయర్ పేర్కొన్నారు. టీ20 ఫార్మాట్‌లో బ్యాటర్ ఫామ్‌లో లేనప్పుడు లేదా బంతిని సరిగ్గా టైమ్ చేయలేనప్పుడు, త్వరగా అవుట్ అయిపోవడమే మంచిదని, దీనివల్ల తర్వాతి వచ్చే బ్యాటర్లకు ఎక్కువ సమయం దొరుకుతుందని ఆయన వివరించారు. అభిషేక్ నాయర్ తన వాదనను సమర్థిస్తూ షాయ్ హోప్ ఉదాహరణను కూడా ప్రస్తావించారు. వెస్టిండీస్ బ్యాటర్ షాయ్ హోప్ పవర్‌ప్లే అంతా ఆడి ఆ తర్వాత అవుట్ అయ్యాడని, అది ఆ జట్టుకు నష్టం కలిగించిందని గుర్తు చేశారు. అదే రీతిలో అభిషేక్ శర్మ కూడా 9 బంతుల్లో 9 పరుగులు చేస్తున్నప్పుడు మరింత సమయం తీసుకోవాలని చూడకుండా, షాట్లు ఆడబోయి అవుట్ అవ్వడం సరైన నిర్ణయమేనని నాయర్ అన్నారు. దీనివల్ల సంజు శాంసన్, తిలక్ వర్మ వంటి ఆటగాళ్లకు ఇన్నింగ్స్ నిర్మించడానికి తగినంత సమయం లభించిందని ఆయన విశ్లేషించారు. టీమిండియా గెలవాలంటే రన్ రేట్ పడిపోకుండా చూసుకోవడం ముఖ్యం కాబట్టి, అభిషేక్ శర్మ తన వికెట్ త్యాగం చేయడం జట్టుకే లాభం చేకూర్చిందని ఆయన చమత్కరించారు. ఈ మ్యాచ్‌లో అభిషేక్ శర్మ విఫలమైనప్పటికీ, టీమిండియాను సంజు శాంసన్ అద్భుతమైన ఇన్నింగ్స్‌తో ఆదుకున్నాడు. 196 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో సంజు కేవలం 50 బంతుల్లోనే 97 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. అతడికి తోడుగా తిలక్ వర్మ 27 పరుగుల కీలక సహకారం అందించగా, చివర్లో శివమ్ దూబే మెరుపులు మెరిపించాడు. ఒకవేళ ఓపెనర్ అభిషేక్ శర్మ ఎక్కువ బంతులు ఆడి స్లోగా పరుగులు చేసి ఉంటే, లక్ష్యం మరింత కష్టమయ్యేదని అభిమానులు కూడా ఇప్పుడు నాయర్ మాటలతో ఏకీభవిస్తున్నారు. అయితే సెమీఫైనల్ వంటి పెద్ద మ్యాచుల్లో అభిషేక్ శర్మ తన సహజసిద్ధమైన దూకుడును ప్రదర్శించి, కనీసం పవర్‌ప్లేలో మెరుపులు మెరిపించాలని మేనేజ్‌మెంట్ కోరుకుంటోంది. ముఖ్యంగా అభిషేక్ శర్మ ఫీల్డింగ్ లోపాలు జట్టుకు ఆందోళన కలిగిస్తున్నాయి. వెస్టిండీస్ ఇన్నింగ్స్ సమయంలో రెండు లాలీపాప్ వంటి క్యాచ్‌లను జారవిడచడం చూస్తుంటే, అతడు మానసిక ఒత్తిడికి లోనవుతున్నట్లు కనిపిస్తోంది. గిల్, సంజు శాంసన్ వంటి సీనియర్ ప్లేయర్లు ఒకవైపు రాణిస్తుంటే, యువ ఆటగాడైన అభిషేక్ పై ఒత్తిడి పెరగడం సహజమే. అయితే సెమీఫైనల్లో ఇంగ్లాండ్ వంటి బలమైన ప్రత్యర్థితో తలపడేటప్పుడు ఫీల్డింగ్ మిస్టేక్స్ చేస్తే భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుంది. కోచ్ గంభీర్ కూడా ఫీల్డింగ్ విషయంలో రాజీ పడకూడదని ఆటగాళ్లను హెచ్చరించిన నేపథ్యంలో, సెమీస్ నాటికి అభిషేక్ తన లోపాలను సరిదిద్దుకుంటాడని భావిస్తున్నారు. మొత్తానికి 2026 టీ20 వరల్డ్ కప్ సెమీఫైనల్ పోరుకు సర్వం సిద్ధమైంది. మార్చి 5న ముంబైలోని వాంఖడే స్టేడియంలో భారత్-ఇంగ్లాండ్ తలపడనున్నాయి. అభిషేక్ శర్మ తనను తాను నిరూపించుకోవడానికి ఇదొక సువర్ణావకాశం. ఒకవేళ ఇక్కడ కూడా విఫలమైతే, టీమిండియాలో అతడి భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారే అవకాశం ఉంది. నాయర్ అన్నట్లు వికెట్ త్యాగం చేయడం అప్పుడప్పుడు జట్టుకు మేలు చేయవచ్చు కానీ, ఒక ఓపెనర్‌గా జట్టుకు అదిరిపోయే ఆరంభం ఇవ్వడమే అతడి అసలు బాధ్యత. మరి వాంఖడే గడ్డపై ఈ యంగ్ సెన్సేషన్ పుంజుకుంటాడా లేక తన పేలవ ప్రదర్శనను కొనసాగిస్తాడా అనేది తెలియాలంటే మరో మూడు రోజులు వేచి చూడాల్సిందే.

## వెస్టిండీస్‌పై భారత్ ఘనవిజయం- నేరుగా సెమీఫైనల్‌లోకి ఎంట్రీ

వరల్డ్ కప్ 2025- వెస్టిండీస్ పై భారత్ విక్టరీ- ఇంటిముఖం పట్టిన వెస్టిండీస్

ఈడెన్ గార్డెన్స్ వేదికగా జరిగిన టీ20 ప్రపంచకప్ సూపర్-8 కీలక పోరులో భారత్ అద్భుత ప్రదర్శన చేసింది. ఉత్కంఠభరితంగా సాగిన మ్యాచ్‌లో వెస్టిండీస్‌ను 5 వికెట్ల తేడాతో చిత్తు చేసి, భారత్ అధికారికంగా సెమీఫైనల్ బెర్త్‌ను ఖరారు చేసుకుంది. 196 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించడంలో సంజూ శాంసన్ ఆడిన ఇన్నింగ్స్ మ్యాచ్‌కే హైలైట్‌గా నిలిచింది. విండీస్‌ను కట్టడి చేసిన బుమ్రా టాస్ గెలిచిన భారత్ బౌలింగ్ ను ఎంచుకుంది. దీంతో బ్యాటింగ్ కు దిగిన వెస్టిండీస్ 20 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 195 పరుగులు చేసింది. విండీస్ బ్యాటర్లు ఆరంభం నుంచే ధాటిగా ఆడారు. ఓపెనర్లు షై హోప్, రోస్టన్ ఛేజ్ ఆరంభంలో మంచిగా రాణించారు. రోస్టన్ ఛేజ్ 40 పరుగులు చేయగా, షై హోప్ 32 పరగులు చేశారు. ఆ తర్వాత వచ్చిన షిమ్రోన్ హెట్‌మయెర్ పరుగుల వేగాన్ని మరింత పెంచాడు. కేవలం 12 బంతుల్లోనే 27 పరగులు చేశాడు.

# ఔషధాల పుదీనా మొక్కను ఇంట్లో ఈజీగా పెంచుకోవచ్చు.. గుబురుగా పెరగాలంటే మాత్రం ఇలా చేయాల్సిందే



పుదీనా మొక్కను ఇంట్లో సులభంగా పెంచుకోవడానికి రెండు మార్గాలున్నాయి.. నీటిలో లేదా నేరుగా మట్టిలో పెంచుకోవచ్చు.. సరైన నేల, తగినంత సూర్యరశ్మి తగలాలి.. అలాగే.. చిగుర్లను కత్తిరించడం వల్ల మొక్క గుబురుగా పెరుగుతుంది. విటమిన్లు, ఖనిజాలతో కూడిన పుదీనా, ఆరోగ్య ప్రయోజనాలతో పాటు తెగుళ్ల నియంత్రణలోనూ సహాయపడుతుంది.

ఔషధాల పుదీనా మొక్కను ఇంట్లో ఈజీగా పెంచుకోవచ్చు.. గుబురుగా పెరగాలంటే మాత్రం ఇలా చేయాల్సిందే

పుదీనాలో ఎన్నో పోషకాలతో పాటు.. ఔషధ గుణాలు పుష్కలంగా దాగున్నాయి. పుదీనాను అన్ని కాలాలలో విస్తృతంగా ఉపయోగిస్తారు. ఇది చట్నీల నుండి సలాడ్లు, పానీయాల వరకు ప్రతిదానికీ తాజాదనాన్ని జోడిస్తుంది.. ఇంకా ఆరోగ్యాన్ని కాపాడటంలో ఎంతో సహాయపడుతుంది. పుదీనాలో విటమిన్ ఎ, జ, దీ కాంప్లెక్స్, కాల్షియం, ఐరన్, పొటాషియం, మాంగనీస్, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. ఇది తక్కువ కేలరీలు.. అధిక ఫైబర్ కలిగి ఉన్న అద్భుతమైన ఔషధం.. ఇది జీర్ణక్రియను సైతం మెరుగుపరుస్తుంది.. ఇంకా నోటి ఆరోగ్యాన్ని పెంచి.. శ్వాసను తాజాగా ఉంచుతుంది. ఇలాంటి పుదీనాను ఇంట్లో పెంచుకుని.. పుదీనా నీటిని, సలాడ్లలో ఉపయోగించవచ్చు.. ఇది వేసవిలో మరింత చల్లదనాన్ని ఇస్తుంది. వేసవి కాలంలో పుదీనా జ్యూస్ తాగడం వల్ల శరీరం చల్లబడుతుంది. అందుకే.. ఈ మొక్కను దాదాపు అందరూ సులువుగా ఇళ్లల్లో పెంచుకోవచ్చు.. వాస్తవానికి పుదీనా, ఇంట్లో సులభంగా పెంచుకోవడానికి అనువైన ఒక బహుముఖ మొక్క. దీని పెంపకం, సంరక్షణ, ఆరోగ్య ప్రయోజనాల గురించి ఈ ఈ కథనంలో వివరంగా తెలుసుకుందాం.. పుదీనా మొక్కను ఇంట్లో పెంచుకోవడం చాలా సులభం.. దుకాణం నుండి తెచ్చిన ముదురు పుదీనా కొమ్మలను ఎంచుకోవడం వల్ల అవి త్వరగా వేర్లు తొడుగుతాయి. నీటిలో పెంచే పద్ధతిలో, కొమ్మలను నీటిలో ఉంచి, ప్రతి మూడు రోజులకు నీటిని మార్చాలి. ఒక వారం నుండి పది రోజులలో వేర్లు ఏర్పడిన తర్వాత, వాటిని మట్టిలోకి మార్చుకోవచ్చు. నేరుగా మట్టిలో నాటడానికి, వేర్లు ఉన్న కొమ్మలను ఎంచుకోవడం ఉత్తమం.. ఇవి సులువుగా పెరుగుతాయి.. పుదీనా మొక్కకు లోతు తక్కువ ఉన్న కంటైనర్లు సరైనవి.. ఎందుకంటే ఇది అడ్డంగా విస్తరిస్తుంది. బాగా ఎండిపోయే మట్టిని ఉపయోగించాలి.. ఇందులో 40% గార్డెన్ సాయిల్, 40% వర్మీకంపోస్ట్, 20% కోకోపీట్, కొద్దిగా నీమ్ పౌడర్ ఉండాలి. ఇది గార్డెన్ లో ఇతర మొక్కల చుట్టూ నాటినప్పుడు దాని సువాసనతో తెగుళ్లను నియంత్రించడంలో కూడా సహాయపడుతుంది. మట్టిలో నాటేటప్పుడు, కనీసం రెండు అంగుళాల నుండి మూడు అంగుళాల లోతులో రెండు కణుపులు మట్టిలోకి వెళ్లేలా చూసుకోవాలి. ఇది వేగవంతమైన వేరు పెరుగుదలకు సహాయపడుతుంది. పుదీనా మొక్క పూర్తి సూర్యరశ్మిలో బాగా పెరుగుతుంది. బాల్కనీలలో పెంచేవారు కనీసం 4 నుండి 5 గంటల ఎండ తగిలే ప్రదేశంలో ఉంచవచ్చు..

మొక్క గుబురుగా పెరగడానికి..

పుదీనా ఒక చాలా సులభంగా పెరగడంతోపాటు.. సంవత్సరమంతా దిగుబడిని ఇస్తుంది. మొక్క గుబురుగా పెరగడానికి, చిగుర్లు వచ్చిన తర్వాత వాటిని కత్తిరించాలి. ఇది కొత్త చిగుర్లు రావడానికి మొక్క నిండుగా పెరగడానికి తోడ్పడుతుంది. అలాగే, ఎండిపోయిన కొమ్మలను ఎప్పటికప్పుడు తీసివేయడం ముఖ్యం. పుదీనా నేలపై అల్లుకుపోయే స్వభావం కలది కాబట్టి, గాలి ప్రసరణ సరిగా లేకపోతే ఫంగస్ వచ్చే అవకాశం ఉంది. అందుకే, మంచి గాలి ప్రసరణ ఉండేలా చూసుకోవాలి. మరిన్ని లైఫ్‌స్టైల్ వార్తల కోసం ఇక్కడ క్లిక్ చేయండి..

# 'కళ్లు తిరగడం, తలనొప్పి'గా ఉంటోందా- మీరూ ఈ తప్పు చేస్తున్నారేమో చెక్ చేసుకోండి!

## డీహైడ్రేషన్ లక్షణాలు

## రోజుకు ఎంత వాటర్ తాగాలి



శరీరానికి తగినంత నీరు అవసరమని డాక్టర్లు పదేపదే చెబుతుంటారు. రోజుకు కనీసం 1.5 నుంచి 2 లీటర్ల నీళ్లు తాగాలంటున్నారు. కానీ, ఈ ఉరుగులు, పరుగుల జీవితంలో చాలామంది ఈ విషయాన్ని అంతగా పట్టించుకోవడం లేదు. దీంతో డీహైడ్రేషన్ కు గురవ్వడం, శరీర అవయవాల పనితీరు మందగించడం తదితర సమస్యలతో ఇబ్బందులుపడుతున్నారు. అయితే డీహైడ్రేషన్ కు గురైనప్పుడు శరీరంలో కొన్ని లక్షణాలు కనిపిస్తాయంటున్నారు నిపుణులు. మరి, అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం!

నిరంతర అలసట :

చాలా మంది రాత్రిళ్లు బాగా నిద్రపోయినప్పటికీ.. ఉదయం అలసటగా ఫీల్ అవుతుంటారు. అందుకు శరీరంలో నీటి శాతం తక్కువగా ఉండడమే కారణం అంటున్నారు నిపుణులు. నీరు తగ్గినప్పుడు రక్త పరిమాణం తగ్గుతుందని చెబుతున్నారు. దీనివల్ల ఆక్సిజన్, పోషకాలను సరఫరా చేయడానికి గుండె మరింత కష్టపడాల్సి వస్తుందని పేర్కొంటున్నారు.

నెమ్మదిగా మొదలయ్యే తలనొప్పి :

శరీరంలో నీటి శాతం తగ్గిపోయినప్పుడు, మెదడు కణజాలం తాత్కాలికంగా కుంచించుకుపోవచ్చంటున్నారు నిపుణులు. దీనివల్ల ఏర్పడే ఒత్తిడి మార్పులు తలనొప్పికి దారితీస్తుందని పేర్కొంటున్నారు. అయితే, నీరు సరిగా తాగడం వల్ల ఇలాంటి తలనొప్పులు తగ్గుతాయని పరిశోధనలు చెబుతున్నాయి. శరీరం డీహైడ్రేషన్ కు గురైనప్పుడు తలనొప్పి, అలసట, ఆకలి లేకపోవడం లేదా చక్కెర తినాలనే కోరిక, కండరాల తిమ్మిరి, మలబద్ధకం లాంటి లక్షణాలు కనిపిస్తాయని అధ్యయనం పేర్కొంది. కండరాలు బలంగా ఉండాలా - నిపుణులు సూచిస్తున్న డైట్ టిప్స్ ఇవే!

పొడిబారిన చర్మం :

చర్మం మన శరీరంలో అతిపెద్ద అవయవం. డీహైడ్రేషన్ గా ఉన్నప్పుడు చర్మం కాంతివిహీనంగా లేదా తక్కువ సాగే గుణంతో కనిపిస్తుందని నిపుణులు చెబుతున్నారు. చర్మంపై చిన్న చిన్న గీతలు కూడా స్పష్టంగా కనిపిస్తాయని పేర్కొంటున్నారు.

ముదురు రంగు మూత్రం :

మూత్రం రంగు మన ఆరోగ్య పరిస్థితిని తెలియజేస్తుంది. లేత గడ్డి రంగులో ఉంటే హైడ్రేషన్ గా ఉన్నట్లు, ముదురు పసుపు రంగులో ఉంటే శరీరానికి మరిన్ని ద్రవాలు అవసరమని నిపుణులు తెలియజేస్తున్నారు.

మలబద్ధకం :

జీర్ణక్రియ సాఫీగా సాగడానికి నీరు చాలా ముఖ్యం. శరీరంలో తగినంత నీరు లేనప్పుడు, వ్యర్థాల నుంచి పేగులు నీటిని పీల్చుకుంటాయని నిపుణులు చెబుతున్నారు. దీనివల్ల మలం గట్టిపడి మలబద్ధకం ఏర్పడుతుందని హెచ్చరిస్తున్నారు. అకస్మాత్తుగా తీపి పదార్థాలు తినాలనిపించడం : తీపి కోరికలు ఎప్పుడూ ఆకలి వల్లనే కలగవు. కాలేయం శక్తి కోసం గ్లూకోజ్‌ను విడుదల చేయాలంటే నీరు అవసరం. హైడ్రేషన్ తగ్గినప్పుడు ఈ ప్రక్రియ మందగిస్తుందంటున్నారు నిపుణులు. దీంతో మెదడు చక్కెర అవసరమని తప్పుగా అర్థం చేసుకుంటుందని చెబుతున్నారు.

కండరాల తిమ్మిర్లు, కళ్లు తిరగడం :

సోడియం, పొటాషియం వంటి ఎలక్ట్రోలైట్స్ సమతుల్యత నీటిపై ఆధారపడి ఉంటుంది. నీరు లేకపోతే కండరాలు సులభంగా తిమ్మిర్లకు గురవుతాయంటున్నారు నిపుణులు. అలాగే, త్వరగా లేచి నిలబడినప్పుడు కళ్లు తిరిగినట్లు అనిపించవచ్చని వివరిస్తున్నారు.

ఎంత నీరు తాగాలి: శరీరానికి ఎంత నీరు అవసరమనేది.. వయస్సు, వాతావరణం, శ్రమను బట్టి మారుతుంటాయని నిపుణులు చెబుతున్నారు. సాధారణంగా పెద్దలు రోజుకు 2 నుంచి 3 లీటర్ల ద్రవాలను తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. స్థిరమైన శక్తి, లేత రంగు మూత్రం, క్రమబద్ధమైన మూత్ర విసర్జన వంటివి మీరు తగినంత హైడ్రేటెడ్‌గా ఉన్నారని చెప్పే స్పష్టమైన సంకేతాలని తెలియజేస్తున్నారు. మామూలుగా మహిళలు రోజుకు సగటున 9 కప్పులు, పురుషులు సగటున 13 కప్పుల నీటిని తాగాలని అధ్యయనం పేర్కొంది. ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

# విమర్శలకు సంజు శాంసన్ మాస్ రివెంజ్- ఆ పోరాటం వెనుక ఎమోషనల్ మూమెంట్

## 50 బంతుల్లో 97 పరుగులతో సంజు శాంసన్ ఒంటరి పోరాటం- విజయం తర్వాత సంజు తన మనసులోని మాటలను పంచుకున్న సంజు శాంసన్





టీ20 వరల్డ్ కప్ లో నిన్న జరిగిన డూ ఆర్ డై మ్యాచ్ లో టీమిండియా అద్భుత విజయం సాధించి సెమీ ఫైనల్ కు దూసుకెళ్లింది. ఈ గెలుపులో స్టార్ బ్యాటర్ సంజు శాంసన్ పోషించిన పాత్ర వెలకట్టలేనిది. గత కొంతకాలంగా సరైన ఫామ్ లేక విమర్శలు ఎదుర్కొంటున్న తరుణంలో, అత్యంత ఒత్తిడి ఉన్న మ్యాచ్ లో ఆడిన ఇన్నింగ్స్ అందరినీ ఆశ్చర్యపరిచింది. వెస్టిండీస్ విసిరిన భారీ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో వికెట్లు పడుతున్నా సంజు ఏమాత్రం బెదరకుండా ఆఖరి వరకు నిలబడి మ్యాచ్ ను ముగించారు. ఈ విజయం తర్వాత సంజు తన మనసులోని మాటలను పంచుకుంటూ, కష్టకాలంలో తాను తీసుకున్న నిర్ణయాలు ఈరోజు ఫలితాన్ని ఇచ్చాయని చెప్పారు. ఆ ఆసక్తికరమైన విశేషాలు ఇప్పుడు వివరంగా చూద్దాం.

సోషల్ మీడియాకు దూరం..

వెస్టిండీస్ పై మ్యాచ్ గెలిచిన తర్వాత సంజు శాంసన్ మాట్లాడుతూ.. గత కొన్ని రోజులుగా తనపై వస్తున్న విమర్శలను ఏమాత్రం పట్టించుకోలేదని చెప్పారు. ఫామ్ లేమితో ఇబ్బంది పడుతున్న సమయంలో సెల్ఫ్ బిలీఫ్ కోల్పోకుండా ఉండటానికి తన ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి, సోషల్ మీడియాకు పూర్తిగా దూరంగా ఉన్నట్లు వెల్లడించారు. "ఎవరో చెప్పే మాటలు వినడం కంటే, నా అంతరాత్మ చెప్పే మాటలు వినాలని నిర్ణయించుకున్నాను" అని సంజు పేర్కొన్నారు. తన టెక్నిక్ లో చిన్న మార్పులు చేసుకుంటూ, తన బేస్ పై వర్క్ చేయడం వల్లే ఈ కీలక మ్యాచ్ లో రాణించగలిగానని వివరించారు. విమర్శలు వస్తున్నప్పుడు బయటి ప్రపంచం కంటే మన మనసు చెప్పే మాటే బలమైనదని సంజు ఈ ఇన్నింగ్స్ తో నిరూపించారు. ఒంటరి పోరాటం.. వికెట్లు పడుతున్నా చెదరని గురి ఈ మ్యాచ్ లో 196 పరుగుల భారీ లక్ష్య ఛేదనలో భారత్ తడబడింది. సూర్యకుమార్ యాదవ్ (18), తిలక్ వర్మ (27) కొంత సహకారం అందించినప్పటికీ, వికెట్లు వరుసగా పడటంతో మ్యాచ్ ఉత్కంఠగా మారింది. అయితే ఓపెనర్ గా వచ్చిన సంజు శాంసన్ మాత్రం ఒకవైపు పట్టుదలతో బ్యాటింగ్ చేస్తూ 12 ఫోర్లు, 4 సిక్సర్లతో 97 పరుగులు చేసి నాటౌట్ గా నిలిచారు. ఈడెన్ గార్డెన్స్ లో మంచు కురిసే సమయంలో బ్యాటింగ్ సులభం అవుతుందని అనుకున్నామని, కానీ వికెట్లు పడటం వల్ల ఛేజింగ్ కష్టమైందని సంజు అంగీకరించారు. తన అనుభవాన్ని రంగరించి జట్టును గెలిపించడం చాలా సంతోషంగా ఉందని చెప్పారు. 10 రోజుల విరామం ఇచ్చిన బలం వెస్టిండీస్ మ్యాచ్ కంటే ముందు తన ఫామ్ పై వస్తున్న విమర్శలను సంజు చాలా లోతుగా ఆలోచించారు. న్యూజిలాండ్ సిరీస్ లో విఫలమైనప్పుడు వరల్డ్ కప్ జట్టులో ఉండాలనే తన కోరిక నెరవేరుతుందో లేదో అని భయపడ్డట్లు ఆయన తెలిపారు. అయితే ఆ తర్వాత దొరికిన 10 రోజుల విరామంలో ఎక్కడా మ్యాచులు ఆడకుండా తన టెక్నిక్ లో ఉన్న లోపాలను సరిదిద్దుకున్నట్లు వెల్లడించారు. "సంజు.. ఇంకేం కావాలి? ఎందుకు ఇది వర్కవుట్ అవ్వడం లేదు?" అని తనలో తాను ప్రశ్నించుకున్నానని, ఆ ఆత్మశోధనే తన బేస్ ను మార్చుకోవడానికి ఉపయోగపడిందని చెప్పారు. మూడు అంతర్జాతీయ సెంచరీలు చేసిన పాత సెటప్ తోనే మళ్ళీ నిలబడతానని తనపై తాను నమ్మకం ఉంచుకున్నారు. ఈరోజు అది నిజమైంది తన కెరీర్ లో ఈ ఇన్నింగ్స్ ఎంతో ప్రత్యేకమైనదని సంజు శాంసన్ ఎమోషనల్ అయ్యారు. దేశంలో కోట్లాది మంది క్రికెటర్లు ఇలాంటి ఒక రోజు కోసం కలలు కంటారని, తాను కూడా చిన్నప్పుడు తిరువనంతపురంలో ఉన్నప్పుడు ఇలాంటి మ్యాచులు గెలవాలని అనుకున్నానని చెప్పారు. "నేను ఆ కలను కనడానికి ధైర్యం చేశాను, ఈరోజు అది నిజమైంది" అని సంజు గర్వంగా చెప్పుకొచ్చారు. నెగిటివ్ ఆలోచనలు వచ్చినప్పుడు వాటిని పాజిటివ్ గా మార్చుకోవడం నేర్చుకున్నానని, ఆ మార్పు వల్లే ఈరోజు భారత్ ను సెమీస్ కు చేర్చే ఇన్నింగ్స్ ఆడగలిగానని సంతోషం వ్యక్తం చేశారు. కేరళ నుంచి వచ్చి దేశాన్ని గెలిపించడం ఒక గొప్ప అనుభూతిని ఇస్తోందని అన్నారు. ఒత్తిడిలో షాట్ సెలక్షన్.. అనుభవం నేర్పిన పాఠం భారీ లక్ష్య ఛేదనలో రిస్క్ తీసుకోకుండా బౌండరీలపై దృష్టి పెట్టానని సంజు శాంసన్ వివరించారు. వికెట్లు పడుతున్న సమయంలో మ్యాచ్ ను ఆఖరి వరకు తీసుకెళ్లడమే తన ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. "సాధారణంగా ఇలా చేయాలని అనుకుంటాం కానీ ప్రతిసారీ అది సాధ్యం కాదు, ఈసారి కుదిరినందుకు కృతజ్ఞతతో ఉన్నాను" అని సంజు చెప్పారు. జట్టులో లెఫ్ట్ హ్యాండ్ బ్యాటర్ల సంఖ్య పెరగడం వల్ల దక్షిణాఫ్రికా మ్యాచ్ తర్వాత తనను ఓపెనర్ గా పంపించారని, ఆ అవకాశాన్ని అందిపుచ్చుకోవడం సంతృప్తిని ఇచ్చిందని వెల్లడించారు. జట్టు అవసరాలకు తగ్గట్టుగా తన బ్యాటింగ్ శైలిని మార్చుకోవడం తన బాధ్యతగా భావించానని సంజు వివరించారు. సెమీస్ పోరుకు సిద్ధం.. వెస్టిండీస్ పై సాధించిన ఈ విజయంతో భారత్ అధికారికంగా సెమీ ఫైనల్ కు చేరుకుంది. గ్రూప్ 1 లో కీలక మ్యాచులు గెలిచి టాప్ లో నిలిచిన భారత్, ఇప్పుడు సెమీస్ లో ఇంగ్లాండ్ ను ఎదుర్కోబోతోంది. ఈ కీలక పోరు మార్చి 5న ముంబైలోని వాంఖడే స్టేడియంలో జరగనుంది. సంజు శాంసన్ ఫామ్ లోకి రావడం టీమ్ ఇండియాకు పెద్ద ప్లస్ పాయింట్ అని చెప్పవచ్చు. ఒత్తిడి ఉండే ఇలాంటి మ్యాచుల్లో సంజు వంటి ఆటగాళు రాణించడం జట్టులో కొత్త ఉత్సాహాన్ని నింపుతోంది. చాలా మంది నుంచి తనకు సూచనలు వచ్చాయని, అందులో కొన్ని మంచి పాయింట్లు ఉన్నా తన సహజమైన శైలిని మాత్రం వదులుకోలేదని సంజు స్పష్టం చేశారు. తనపై తాను ఉంచుకున్న నమ్మకమే ఈ విజయానికి పునాది అని ఆయన నమ్ముతున్నారు. ఈ ఇన్నింగ్స్ ఇచ్చిన ఊపుతో సెమీస్ లో కూడా రాణించి దేశానికి వరల్డ్ కప్ అందించాలనే పట్టుదలతో సంజు ఉన్నారు. తన టెక్నిక్ సెటప్ లో అతిగా మార్పులు చేయకుండా కేవలం మానసికంగా బలంగా ఉండడం వల్ల ఈ విజయం సాధ్యమైందని చెప్పారు. ఏదేమైనా సంజు శాంసన్ లోని ఈ విశ్వాసం రాబోయే కీలక మ్యాచుల్లో టీమ్ ఇండియాకు ఎంతగానో ఉపయోగపడనుంది. ఇక నెక్స్ట్ మ్యాచ్ లో ఎలాంటి ఆటను చూపిస్తాడో చూడాలి.

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethateluguaily@gmail.com